# వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

బుధవారం 3, జనవరి 2024 | 16 పేజీలు




## ప్రజాపాలనను సద్వినియోగం చేసుకోవాలి

### కలెక్టర్ పి. ప్రావీణ్య



2లో...


**ప్రభాతవార్త, వరంగల్ :**
ప్రజాపాలన కార్యక్రమాన్ని అర్హులైన వారందరు సద్వినియోగం చేసు కోవాలని కలెక్టర్ పి. ప్రావీణ్య తెలిపారు. మంగళవారం వరంగల్ నగరం లోని 24వ డివిజన్ ఎల్ల బంజార్ కమ్యూనిటీ హాల్‌లో 25వ డివిజన్ చార్‌బౌలి వాటర్‌ట్యాంక్ వద్ద అభయహస్తం దరఖాస్తుల స్వీకరణ కేంద్రాన్ని కలెక్టర్ తనిఖీ చేశారు.



# గుడ్డుకు గడ్డు కాలం

- కొండెక్కి కూర్చున్న కొడిగుడ్డు ధర
- ఇతర రాష్ట్రాలకు తెలంగాణ నుంచి ఎగుమతి
- భారీగా పెరిగిన డిమాండ్

**ప్రభాతవార్త, వరంగల్ :**
కొడిగుడ్డ ధర కొండిక్కి కూర్చుంది. పది రోజుల క్రితం వరకు ఒక్క గుడ్డు రూ.6 వరకు ఉండగా, ప్రస్తుతం రూ.7 పలుకుతుంది. రాష్ట్ర కరోనా కేసులు పెరుగుతుండడంతో మళ్లీ ప్రజలు ఆరోగ్యంపై శ్రద్ధ తీసుకుంటున్నారు. ఈ క్రమంలో రోగ నిరోదక శక్తి పెంచుకునేందుకు ఎక్కువగా కొడిగుడ్డు వాడు తున్నారు. అలాగే చలి తీవ్రత పెరగడంతో హీట్ కోసం ఆహారంలో ఎక్కువగా కొడిగుడ్డును తీసుకుంటున్నారు. దీంతో ఒక్కసారి కొడిగుడ్డు ధర అమాంతం పెరిగింది. అలాగే కార్తీక మాసంలో కాస్త తక్కువగా ఉన్న గుడ్డు ధరలు, కార్తీక మాసం ముగియడంతోనే పెరిగాయి. అలాగే కొళ్ల దాణా ధరలు రెట్టింపు ధరలు అవడంతో కూడా గుడ్డు ధరలు పెరగడానికి కారణమని చెబుతున్నారు. దేశవ్యాప్తంగా తెలంగాణలోనే కొడిగుడ్ల ఉత్పత్తి ఎక్కువ, మన దగ్గర ఉత్పత్తి అవుతున్న కొడిగుడ్లలో దాదాపు 50 శాతం ఢిల్లీ, ముంబై సిటీలతో పాటు ఉత్తరప్రదేశ్, రాజ స్థాన్‌కు ఎగుమతి అవు తున్నాయి. ధరలు పెరగ డానికి ఇది కూడా ఒక కార ణంగా చెబు తున్నారు.



వివరాలు 16లో..



16 పేజీలో...

## జిల్లా అభివృద్ధికి అధికారులు సమిష్టిగా....
# కృషి చేయాలి

- కలెక్టర్ సిక్తాపట్నాయక్

**ప్రభాతవార్తప్రతినిధి- హనుమకొండ:**
హనుమకొండ జిల్లాను అభివృద్ధిలో అగ్రభాగాన నిలిపేందుకు అధికారులు, సిబ్బంది అంతా సమిష్టిగా కృషి చేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తాపట్నాయక్ అన్నారు. మంగళవారం జిల్లాకు చెందిన పలువురు అధికారులు కలెక్టరేట్లోని కలెక్టర్ ఛాంబర్‌లో కలెక్టర్ సిక్తాపట్నాయక్‌ను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్‌కు పుష్పగుచ్చాలు, పూల మొక్కలు, నోట్‌బుక్స్ అందించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. తనను కలిసి అధికారులు, సిబ్బందికి కలెక్టర్ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ సిక్తాపట్నాయక్ మాట్లాడుతూ జిల్లాను అధివృద్ధిలో అగ్రభాగంలో నిలిపేందుకు అధికారులు కృషి చేయాలన్నారు. ప్రభుత్వం అమలు చేసే సంక్షేమ పథకాలను అర్హులైన లబ్ధిదారులకు అందించేందుకు అధికారులు పారదర్శకంగా పనిచేయాలన్నారు. ప్రభు త్వానికి కాళ్లు, చెవులు, ఉద్యో గులేనని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వ పతకాలను అమలు చేయడంలో అధికారులదే కీలక పాత్ర అని తెలిపారు. ఉద్యోగుల సమస్య లను పరిష్క రించేందుకు తన వంతు సహా య సహ కారాలు అందజే స్తానన్నారు. కలెక్టర్‌ను కలిసిన వారిలో అదనపు కలెక్టర్ రాధిక గుప్తా, మహేంద ర్‌జీ, ట్రైనీ కలెక్టర్ శ్రద్దా శుక్లా, డీఆర్వో

16 పేజీలో...

## ప్రజలు ప్లాస్టిక్ వాడకాన్ని...
# తగ్గించాలి

### జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి



**ములుగు, ప్రభాతవార్త :**
నూతన సంవత్సరంలో ప్రజలు ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించాలని ములుగు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. జిల్లా కలెక్టర్ చాంబర్‌లో ఆంగ్ల సంవత్సరాది నూతన సంవత్సరం 2024 పురస్కరించుకొని మంగళ వారం జిల్లా అధికారులు, ఉద్యోగ సంఘాలు, జిల్లా పాలనాధి కారికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ములుగు జిల్లాలో ప్లాస్టిక్ వినియోగం నిషేధించడంతో పాటు సింగిల్ యూస్ ప్లాస్టిక్ వాడకాన్ని ఇండ్లలో, కార్యాలయాల్లో, మార్కెట్ లో తగ్గించాలని అన్నారు. జిల్లా స్థాయి అధికారులు

## అదుపుతప్పి కారు బోల్తా..
# ఇద్దరు మృతి

- ముగ్గురికి తీవ్ర గాయాలు
- విహారయాత్రకు వెళ్తూ కానరాని లోకాలకు



**మహబూబాబాద్, ప్రభాతవార్త**
మహబూబాబాద్ జిల్లాకేంద్రంలో కారు అదుపుతప్పి బోల్తాపడడంతో అక్కడి కక్కడే ఇద్దరు మృతిచెందిన సంఘటన సోమవారం రాత్రి మహ బూబాబాద్ శివారు ఏటిగడ్డతండా సమీ పంలో చోటుచేసుకుంది. వివరా ల్లోకి వెళితే వరంగల్ జిల్లా శివ నగర్‌కు చెందిన ఐదుగురు స్నేహితులు రవితేజ, వెంగళదాసు సాయిరాం, లక్ష్మణ్, సాయితేజ, సంగినేని సాయి రాంలు వరంగల్ నుండి ఎపి లోని మారేడుమిల్లి

# స్త్రీ విద్యకు బాటలు వేసిన సావిత్రిబాయిపూలే మహిళా లోకానికే ఆదర్శం

**-నేడు సావిత్రిబాయిపూలే జయంతి**

ప్రభాతవార్తప్రతినిధి- హన్మకొండ:

నాటి సమాజంలో పురుషులే చదువుకోవాలన్న నినాదం నుండి పురుషాధిక్యతను ఎదుర్కొని స్త్రీ, విద్య వికాసానికి బాటలు వేసిన మహిళల్లో మనిపూస సావిత్రిబాయిపూలే నేడు సావిత్రి బాయి పూలే జయంతి సందర్భంగా అన్ని వర్గాల వారు సావిత్రిబాయిజయంతి వేడుకలను ఘనంగ జరుపుకునేందుకు సిద్ధం అవుతున్నారు. ముఖ్యంగా చారిత్రాత్మకమైన రాజకీయ చైతన్యం కలిగిన పోరుగల్లు అయిన ఓరుగల్లు ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా జయంతి వేడుకలు జరుపుటకు మేధావులు, విద్యావంతులు, పలు బీసీ సంఘాలు ప్రజా సంఘాలు, నేడు జయంతి వేడుకలను ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఘనంగా జరుపనున్నారు. మహిళా సాధికారతే లక్ష్యంగా మహిళా హక్కులే మానవ హక్కులని ఇంటికి దీపం ఇల్లాలని స్త్రీ విద్య ద్వారానే సామాజిక సమస్యలకు పరిష్కారం దొరుకుతుందని భావించిన సావిత్రిబాయిపూలే భారతదేశంలో మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలై సంఘ సంస్కర్తఅయిన సావిత్రిబాయిపూలే 1831 జనవరి 3న మహారాష్ట్రలోని సతర జిల్లా నయగాన్‌లో లక్ష్మీకందోజీ నివాసే పార్టీకి ఆకరి సంతానంగా జన్మించారు. నాడు బ్రాహ్మణ వాద సిద్ధాంత సాంప్రదాయ అడ్డుగోడలను తొలగించి స్త్రీలలో నవ చైతన్యం నింపడం కోసం అనగారిన



వర్గాల కోసం పోరాడిన సామాజిక విప్లవకారిణి సావిత్రిబాయిపూలే అని చెప్పడంలో అతిశయోక్తి కాదు. నాటి సమాజంలో అంటరానితనం సతీసహగమణం, అన్ని మతాలను, కులాలను అదిగమించి బ్రాహ్మణ వాదం అణగారిన వర్గాలను అణగదొక్కడమే కాకుండా మహిళల పట్ల చిన్నచూపు చూసే సమాజాన్ని మార్పు తీసుకురావాలని వితంతు పునర్వివాహాల కోసం అనాదలకు రక్షణగా ఉండటం కోసం తన భర్త మహాత్మజ్యోతిరావుపూలేతో కలిసి సామాజిక ఉద్యమాన్ని చేపట్టడమే కాకుండా మహిళలకు విద్య నేర్పడం కోసం 1848లో బడేవాడ అనే గ్రామంలో మహిళా పాఠశాలను స్థాపించారు. మహిళా పాఠశాలను మొట్టమొదటి సారిగా స్థాపించి అంచెలంచెలుగా 52 పాఠశాలలను స్థాపించి స్త్రీ విద్య కోసం పూలే దంపతులు నిర్విర్యామం కృషి చేసి సమాజానికి ఆదర్శ దంపతులుగా నిలిచారు. స్త్రీలకు విద్య నేర్పడమే కాకుండా స్త్రీల హక్కుల కోసం 1852లో మహిళా సేవా మండలి ఏర్పాటు చేసి 1855లో వయోజన విద్య కోసం రాత్రిపూట బడులను కూడా నడిపారు. 1883లో పూలే దంపతులు ఏర్పాటు చేసిన సత్యశోదక్ సమాజ్ సంస్కరణల ఉద్యమంలో ఒక మైలు రాయిగా నిలిచిపోయింది. 1890లో భర్త పూలే మరణించిన అనంతరం సతిసహగమణానికి వ్యతిరేకంగా తన భర్త చేతికి తానే నిప్పుపెట్టి సత్యశోదక్ సమాజ్ బాధ్యతలు చేపట్టి ధైర్యంగా సమాజంలో ఉన్న మూఢ నమ్మకాలను ఎదుర్కొన్న ఘనత సావిత్రికే దక్కింది. పూలే 1897లో అత్యంత భయంకరమైన ప్లేగు వ్యాధి విస్తరిస్తున్న క్రమంలో వ్యాధి భారిన పడిన అనేక మంది రోగులకు సేవలు చేస్తూ చివరికి ఆ ప్లేగు వ్యాదితోనే తనువు చాలించి మహిళా లోకానికి మాతృమూర్తిగా మనిపూసగా నిలిచారు. సావిత్రిబాయిపూలే నడిపిన నాటి మహిళా ఉద్యమాలే నేటి మహిళా ఉద్యమాలకు స్ఫూర్తి దయాకం. అంతే కాకుండా బాల్యవివాహాలకు, శిశు హత్యలకు, కులవ్యవస్థ అంతానికి, ఆర్థిక, సామాజిక, రాజకీయ సమానత్వం కోసం మహిళలను చైతన్యవంతం చేసిన ఘనత సావిత్రి బాయి పూలేది. నేటి ప్రభుత్వాలు మహిళా సాధికారత కోసం కృషి చేస్తేనే సావిత్రిబాయిపూలేకు ఘనమైన నివాళి.

## ఎమ్మెల్యే రేవూరిని కలిసిన కాంగ్రెస్ నాయకులు

నడికూడ,(ప్రభాతవార్త):



పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డిని కాంగ్రెస్ పార్టీ నడికూడ గ్రామ నాయకులు దుప్పటి అయిలయ్య,గొల్లపల్లి యాదవ సంఘం అధ్యక్షుడు జీల కుమార స్వామి మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. నడికూడ గ్రామం,గొల్లపల్లి యాదవులు గొర్లపంపిణీ పథకానికి 100 యూనిట్లకు డీడీలు కట్టిన విషయాన్ని ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్ళగా ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు.

## పోచమ్మ గుడి స్థలాన్ని ఆక్రమించిన వారిపై చర్యలు తీసుకోవాలి

**పంచాయతీ కార్యదర్శికి వినతి పత్రం ఇచ్చిన గ్రామస్తులు**


నడికూడ,(ప్రభాతవార్త):



నడికూడ మండలం కంటాత్మకూర్ గ్రామంలోని పోచమ్మ గుడి స్థలాన్ని ఆక్రమించిన వారిపై చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు పంచాయతీ కార్యదర్శి భార్గవికి వినతి పత్రం అందజేశారు.గుడి స్థలం ఆక్రమణకు గురవుతున్నా రెవెన్యూ అధికారులు పట్టించుకోవడం లేదని వారు ఆరోపించారు.వారు తెలుపుతున్న వివరాల ప్రకారం గుడి స్థలం 19.30 గుంటలు ఉండగా ప్రస్తుతం కొందరి చేతుల్లో ఆక్రమణకు గురయినట్లుగా తెలిపారు.ఉన్నతాధికారులు పట్టించుకొని గుడి స్థలాన్ని ఆక్రమించిన వారిపై చర్యలు తీసుకొని స్థలాన్ని కాపాడాలని వినతి పత్రం అందజేసినట్లుగా తెలిపారు

## జెసిని కలిసిన కాంగ్రెస్ నాయకులు

గంగారం, జనవరి 2, ప్రభాతవార్త



మహబూబాబాద్ జాయింట్ కలెక్టర్ డేవిడ్‌ను గంగారం మండలం కాంగ్రెస్‌పార్టీ నాయకులు పలువురు మర్యాదపూర్వంగా కలిసారు. ఈమేరకు మంగళవారం మానుకోటకు తరలివెళ్లిన నాయకులు జెసిని ఆయన ఛాంబర్‌లో కలిసి పుష్పగుచ్చాలు అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. జెసిని కలిసిన వారిలో పార్టీ ఎన్‌రోలర్స్ కన్వీనర్, మండల పార్టీ అధ్యక్షుడు జాడి వెంకటేశ్వర్లు, మండల కోఆప్షన్ సభ్యుడు ఎస్‌కె సయ్యద్ ఉన్నారు.

## ప్రజాపాలన దరఖాస్తుల స్వీకరణ

కేసముద్రం, జనవరి 2, ప్రభాతవార్త

ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా మంగళవారం కేసముద్రం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన గ్రామసభలో దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమాన్ని మానుకోట ఎమ్మెల్యే మురళీనాయక్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఆరు గ్యారంటీ పథకాల అమలు కొరకు ప్రజల వద్దకు అధికారా యంత్రాంగమంతా చేరి దరఖాస్తులు స్వీకరించేందుకు ప్రభుత్వం ప్రజాపాలన కార్యక్రమం చేపట్టిందన్నారు. ఈ అవకాశాన్ని ప్రజలందరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ భట్టు శ్రీనివాస్, తహసిల్దార్ తాళ్లూరి దామోదర్ తదితరులు పాల్గొన్నారు.



## స్వయం ఉపాధి రుణాలు యువత సద్వినియోగం చేసుకోవాలి

**నాస్కాబ్ ఛైర్మన్ కొండూరి రవీందర్‌రావు**

గంభీరావుపేట, (ప్రభాతవార్త):

స్వయం ఉపాధి రుణాలను ప్రతీ ఒక్క యువత సద్వినియోగం చేసుకోవాలని నాస్కాబ్ ఛైర్మన్ కొండూరి రవీందర్‌రావు అన్నారు. మంగళవారం గంభీరావుపేట మండలం సముద్రలింగాపురం గ్రామానికి చెందిన సుధమాల మహేందర్‌కు సహకార బ్యాంక్ రుణం ద్వారా 9లక్షల 24వేల స్విఫ్ట్ కారును లబ్దిదారునికి అందచేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతీ యువత బ్యాంక్ ద్వారా కల్పిస్తున్న స్వయం ఉపాధి రుణాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సహకార బ్యాంక్ ద్వారా ఉన్నత చదువులు చదివే వారికి విద్యా అర్హత రుణాలు, గృహనిర్మాణాలు, పాల ఉత్పత్తి, చిన్న తరహా పరిశ్రమలు, కారు తదితర రుణాలు అందచేస్తున్నట్లు తెలిపారు. బ్యాంక్ అందించే రుణాలను ప్రతీ ఒక్కరు సద్వినియోగం చేసుకొని ఉపాధి అవకాశాలు పొందాలన్నారు. కార్యక్రమంలో బ్యాంక్ మేనేజర్ శ్రీనివాస్‌రెడ్డి, సర్పంచ్ మోతే రాజిరెడ్డి, సింగిల్ ఉపాధ్యక్షులు రామాంజనేయగౌడ్, సెస్ డైరెక్టర్ గౌరినేని నారాయణరావు, సింగిల్ విండో సిబ్బందితో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

## జీవితంపై విరక్తిచెంది వ్యక్తి ఆత్మహత్య

గంభీరావుపేట, (ప్రభాతవార్త):

జీవితంపై విరక్తిచెంది ఒక వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన గంభీరావుపేట మండల కేంద్రంలో చోటుచేసుకుంది. మండల కేంద్రానికి చెందిన ఎండి ఇబ్రహిం (55) వ్యక్తి స్థానిక నమాజ్ చెరువులో ఆత్మహత్యకు పాల్పడ్డాడు. సోమవారం ఇంటి నుండి బజారుకు వెళ్లి వస్తానని వెళ్లిన ఇబ్రహిం రాత్రి వరకు ఇంటికి రాకపోగా, అతనికై వెతుకగా మంగళవారం చెరువులో శవమై తేలినట్లు బందువులు పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో తెలిపారు. గత కొంత కాలంగా పక్షవాతంలో కుండిపోయి జీవితం మీద విరక్తి చెంది ఆత్మహత్య చేసుకున్నట్లుగా ఫిర్యాదులో పేర్కొన్నారు. శవాన్ని పోస్టుమార్టంకై ఏరియా ఆస్పత్రికి తరలించి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్సై మహేష్ తెలిపారు.

## ప్రజాపాలనను ప్రతీ ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలి

గంభీరావుపేట, (ప్రభాతవార్త):

ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రజాపాలనను ప్రతీ ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని నాస్కాబ్ ఛైర్మన్ కొండూరి రవీందర్‌రావు అన్నారు. మంగళవారం గంభీరావుపేట మండలం లింగన్నపేట, కొత్తపల్లి గ్రామాలలో నిర్వహించిన ప్రజాపాలన దరఖాస్తుల స్వీకరణలో ఆయన పాల్గొన్నారు.


## ప్రజాపాలనను సద్వినియోగం చేసుకోవాలి

మొదటి పేజీ తరువాయి :

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా 44 బృందాల ద్వారా అభయ హస్తం ఆరు గ్యారెంటీల దరఖాస్తులను ప్రతీ రోజు ఉదయం 8 గంటల నుంచి 12 గంటల వరకు స్వీకరిస్తున్నామని తెలిపారు. ఇప్పటి వరకు లక్షకు పైగా దరఖాస్తులు స్వీకరించడం జరిగిందన్నారు. జిల్లా వ్యాప్తంగా సూచించిన వివిధ ప్రాంతల్లో కౌంటర్‌లను ఏర్పాటు చేసి దరఖాస్తులను స్వీకరించడం జరుగుతుందన్నారు. ఒక కుటుంబానికి సంబందించి కామన్ దరఖాస్తు అందజేయాలన్నారు. దరఖాస్తు అందజేసే క్రమంలో యజమాని ఆధార్ కార్డు, రేషన్‌కార్డు జిరాక్స్ జత చేయాలన్నారు. రేషన్‌కార్డు లేని వారు ఆధార్ జిరాక్స్ పత్రం జతచేసుకోవచ్చునని సూచించారు. ఏమైనా సందేహాలుంటే వారికోసం హెల్ప్ డెస్కులను కూడా ఏర్పాటు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు తేజస్విని, రామ, బస్వరాజు శిరీష, ఆర్డీవో వాసుచంద్ర, డిప్యూటీ కమిషనర్ కృష్ణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించిన మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి



నర్సంపేట, జనవరి 2, ప్రభావార్త

నూతన సంవత్సర క్యాలెండర్‌ను మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి ఆవిష్కరించారు. 2024 నూతన సంవత్సరాన్ని పురష్కరించుకుని నర్సంపేట నియోజకవర్గ యూత్ కన్వీనర్ శానబోయిన రాజ్‌కుమార్ ఆధ్వర్యంలో మంగళవారం నర్సంపేట బిఆర్ఎస్ కార్యాలయం నందు నూతన సంవత్సర క్యాలెండర్‌ను నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షులు నాగెల్లి వెంకట్ నారాయణ, మున్సిపల్ వైస్ చైర్మన్ మునిగాల వెంకట్ రెడ్డి, పార్టీ ముఖ్య నాయకులు నల్లా మనోహర్ రెడ్డి, గుంటి కిషన్, సర్పంచ్, సర్పంచ్ మోడెం విద్యాసాగర్, పిఏసిఎస్ వైస్ చైర్మన్ సింగతి కార్తీక్, గ్రామ పార్టీ అధ్యక్షులు కందిపెల్లి శంకర్, అంబీయ రమేష్, నాగనబోయిన కట్టయ్య, బొంతల సాయికుమార్, పార్టీ ముఖ్య కార్యకర్తలు పొగాకు బాలక్రిష్ణ, కొల్లురి మోహన్ రావు, మడతలపాటి కుమార్, తోటకూరి నాగరాజు, చాంద్ పాషా, గాదెం శ్రీకాంత్ ఇతర ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన సిపిఐ జాతీయ నాయకులు



ప్రభాతవార్త ప్రతినిధి-హన్మకొండ:

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన సిపిఐ జాతీయ నాయకులు డాక్టర్ కె.నారాయణ, అజీజ్ పాషా, చాడ వెంకట్‌రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పల్లా వెంకట్ రెడ్డి, ఈటి నరసింహ, కలవేని శంకర్, పశ్య పద్మ, బాల మల్లేష్, తక్కలపల్లి శ్రీనివాసరావు, బాల్ నరసింహ తదితరులు పాల్గొన్నారు.

్సను అందజేసినందుకు ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డికి కలెక్టర్ ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా ట్రైనీ కలెక్టర్ శ్రద్దా శుక్లా, రెడ్ క్రాస్ రాష్ట్ర పాలక మండలి సభ్యులు ఈ.వి.శ్రీనివాసరావు, ఉన్నారు.

## కలెక్టర్‌కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన టీఎన్‌జీవోస్



ప్రభాతవార్త- సుబేదారి:

హనుమకొండ జిల్లా టీఎన్‌జీవోస్ యూనియన్ అధ్యక్షులు ఆకుల రాజేందర్ ఆధ్వర్యంలో కలెక్టరేట్‌లో ఉద్యోగ సంఘాల నేతలు జిల్లా కలెక్టర్ సిక్తాపట్నాయక్‌ని కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ ద్వారా సుబేదారి బాలసదనం విద్యార్థులకు అవసరమగు నోట్‌బుక్స్, బ్యాన్స్ స్వీట్స్ అందజేశారు. ఈ సంరద్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నూతన సంవత్సరంలో ఉద్యోగులందరు కలిసి జిల్లా అభివృద్ధి కోసం, సంక్షేమ పథకాల అమల్లో కలిసి పనిచేసి అభివృద్ధిలో జిల్లాను అగ్రగామిగా నిలపాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి బైరి సోమయ్య, అసోసియేట్ అధ్యక్షులు పుల్లూరు వేణుగోపాల్, కోశాధికారి పనికెల రాజేషన, కేంద్ర సంఘం నాయకులు శ్యామ్‌సుందర్, కత్తి రమేష్, రామునాయక్, లక్ష్మిప్రసాద్, రాజ్యలక్ష్మి, కళ్యాణి, యమున, సింధురాణి, రాజమణి, శ్రీలత, రజిత, సలీం, సురేష్, శ్రీనివాస్, రాజీవ్, భరత్, ప్రణయ్, పృద్వి, ప్రణీత్, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## గుండెపోటుతో రిపోర్టర్ మృతి



రఘునాథపల్లి, జనవరి2 ప్రభాతవార్త :

గుండెపోటుతో ఓ రిపోర్టర్ మృతిచెందిన సంఘటన మండలంలోని వెల్ది గ్రామంలో మంగళవారం చోటుచేసుకుంది. స్థానికులు, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల మేరకు.. గ్రామానికిచెందిన రాసమల్ల యాకస్వామి(33) జనగామ (ఎంజె)టీవీలో రిపోర్టర్‌గా విధులు నిర్వహిస్తు జీవనం కొనసాగిస్తున్నాడని, ఈ క్రమంలో సోమవారం వృత్తిలో భాగంగా పనులు ముగించుకుని స్వగ్రామానికి వచ్చి నిద్రకు ఉపక్రమించగా రాత్రి ఛాతిలో నొప్పి వస్తుందని కుటుంబ సభ్యులకు తెలుపడంతో చుట్టుపక్కల వారి సహాయంతో జనగామలోని ఓ ప్రైవేటు ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్న క్రమంలో మృతిచెందినట్లు తెలిపారు. మృతుడు యాకస్వామి అందరితో కలివిడిగా ఉండేవాడని, తెలిపారు. ఆయన మృతిపట్ల రాజకీయనాయకులు, స్వచ్ఛందసంస్థలు, యువజనాయకులు ఆయన మృతదేహాన్ని సందర్శించి తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు. అదేవిధ:గా రఘునాథపల్లి ప్రెస్‌క్లబ్ మండల కమిటీ మృతదేహాన్ని సందర్శించి పూలమాలవేసి నివాళులర్పించి ఆర్థికసాయం అందచేశారు. మృతుడు యాకస్వామికి భార్య ఇద్దరు కుమారులు, ఒక కుమార్తె ఉన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ కొయ్యడ మల్లేశ్, బీఆర్ఎస్ నాయకులు మారజోడు రాంబాబు, ఎంపీటీసీ పేర్ని ఉషారవి, అల్లిబిల్లికృష్ణ,నాయకులు కోళ్లరవిగౌడ్, మేకల నరేందర్, గాదె మహేందర్‌రెడ్డి, భాస్కర్‌రెడినడ, ప్రెస్ క్లబ్ అధ్యక్షులు మేకల రవీందర్, బందరవీందర్, సుంకరి శ్రీనివాస్, మహేశ్, సతీష్, అనిల్, స్వామి, రాజు, శ్రీనివాస్, రవి పాల్గొన్నారు.

**- మృతుడి కుటుంబానికి ఆర్థికసాయం అందించిన మాజీ ఎమ్మెల్యేరాజయ్య..**

మండలంలోని వెల్ది గ్రామానికిచెందిన న్యూస్ ఛానల్‌లో పనిచేస్తున్న రాసమల్ల యాకస్వామి మంగళవారం ఆకస్మికంగా మృతిచెందిన విషయం తెలుసుకున్న స్టేషన్‌ఘన్‌పూర్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ టి.రాజయ్య వెల్ది గ్రామంలోని యాకస్వామి భౌతికకాయాన్ని సందర్శించి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి తన ప్రగాఢ సానుభూతి వ్యక్తంచేసి ఆర్థికసాయం అందచేశారు. కార్యక్రమంలో కొయ్యడ మల్లేశ్, నూనెముంతల యాకస్వామి, బండికుమార్, కొమురయ్య, బాలరాజు, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో అన్నదానం

కేసముద్రం రూరల్,జనవరి2, ప్రభాతవార్త

మండలంలోని ఉప్పరపల్లి గ్రామంలో మంగళవారం లయన్‌క్లబ్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. హంగర్ రిలీఫ్ రెండవ రోజు ప్రొగ్రాంలో భాగంగా పేదప్రజలకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో క్లబ్ ప్రసిడెంట్ బెజ్జంప్రేమ్‌కుమార్, సెక్రటరీ లయన్ శ్రీహరి, ట్రెజరర్ లయన్ నర్సయ్య, చార్టెడ్ ప్రసిడెంట్ లయన్ డాక్టర్ కె.చంద్రశేఖర్, ఫాస్ట్ జెడ్ సి లయన్ యర్నం శ్రీరాములు, లయన్ చింత కరుణాకర్, లయన్ మడిపెద్ది వెంకటేష్‌లు పాల్గొని అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.

# నేరాలు-దారుణాలు

## కొట్టుకున్న కేసులో పలువురిపై కేసు నమోదు

చెన్నారావుపేట, జనవరి 2, ప్రభాతవార్త

మండలంలోని లింగగిరి గ్రామంలో కొట్టుకున్న కేసులో పలువురిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ శ్రీనివాస్ తెలిపారు. 31 రాత్రి ఇదే గ్రామానికి చెందిన పులి రమేష్ అతని కుటుంబ సభ్యులు ఒక వర్గంగా అలాగే గట్టు విష్ణు, బండారి నవీన్‌తో పాటు మరికొంత మంది ఇంకో వర్గంగా ఏర్పాటు అయ్యారన్నారు. వీరంతా ఒకరిపై ఒకరు గొడవలోకి దిగాలన్నారు. పాత కక్ష్యలను భూ తగాదాలను దృష్టిలో ఉంచుకొని దాడి చేస్తున్న పలువురికి గాయాలయ్యాయన్నారు. పరస్పరం ఫిర్యాదు చేసుకోగా మొత్తం ఇరు వర్గాలకు చెందిన 7గురిపై కేసు నమోదు చేయడం జరిగిందన్నారు.

## క్రమశిక్షణతో చదివితే అనుకున్న గమ్యం

**-కష్టపడి ఇష్టంతో చదివితే ఉత్తమ ఫలితాలు**



దుగ్గొండి, డిసెంబర్ 2, ప్రభాతవార్త

విద్యార్థులు క్రమశిక్షణతో చదివితే అనుకున్న గమ్యం నెరవేరుతుందని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు. మండలంలోని మల్లంపల్లి, హైస్కూల్‌లో పదో తరగతి విద్యార్థులకు రోటరి క్లబ్ వరంగల్ ఆధ్వర్యంలో ఆల్‌ఇన్‌వన్‌ను పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి ఇష్టంతో చదివితే ఉత్తమ ఫలితాలు వస్తాయన్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుకుంటే ఉచిత విద్య, మధ్యాహ్నభోజనం, రవాణాసౌకర్యం, పాఠ్యపుస్తకాలు, ఉపకార వేతనం ప్రభుత్వం అందిస్తుందన్నారు. ప్రభుత్వ పాఠశాలను కాపాడుకొని విద్యార్థుల సంఖ్యను పెంచాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు భద్రమ్మ, సర్పంచ్, చుక్క రమేష్, రోటరి క్లబ్ అధ్యక్షుడు మామిడాల రమేష్, ఎల్లంకి రాజయ్య, కురువల్ల రాజగోపాల్, అనంతుల కుమారస్వామి, పిఆర్‌టియు మండల శాఖ అధ్యక్షుడు సుధాకర్‌రెడ్డి, తక్కళ్లపెల్లి రవీందర్‌రావు, తోకల శ్రీనివాస్‌రెడ్డి, ఉపాధ్యాయులు రావుల దేవేందర్, మహేంద్రనాథ్, పీఈటీ స్వప్న, రఘునందన్, వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## రైళ్ల హాల్టింగ్ కోసం విజ్ఞప్తి

కేసముద్రం, జనవరి 2, ప్రభాతవార్త

కేసముద్రం రైల్వే స్టేషన్‌లో ఇంటర్‌సిటీ, మణుగూరు, కరీంనగర్, తిరుపతి రైళ్ల హాల్టింగ్ కొరకు స్థానికులు రైల్వే ఉన్నతాధికారులకు విజ్ఞప్తి చేసారు. ఈమేరకు మంగళవారం సికింద్రాబాద్‌లోని రైల్ నిలయంలో ప్రిన్సిపల్ చీఫ్ కమర్షియల్ మేనేజర్ కెఆర్‌కె రెడ్డి, డిప్యూటీ పిసిసిఎం భాస్కర్‌రెడ్డిని కలిసి వినతిపత్రం అందజేసారు. సీజన్ టికెట్టు తీసుకునేవారు ఎక్కువగా ఉండాలని కోరిన నేపథ్యంలో ఇందుకు మండలంలో విధులు నిర్వహిస్తూ రైళ్లలో షటిల్ సర్వీస్ చేస్తున్న ఉద్యోగులు సహకరించాలని రైల్వే అధికారులను కలిసిన స్థానికులు కోరారు.


**ప్రకటన**

తేది: 02/01/2024 ఇందుమూలముగా శౌర్యం చిట్ ఫండ్స్ ఖాతా దారులకు తెలియపరచునది ఏమనగా మా చిట్ ఫండ్ సంస్థ 2012వ సంవత్సరం నుండి 2017 వ సంవత్సరం వరకు వరంగల్, హన్మకొండ జిల్లాలలో కార్యకలాపాలను నిర్వహించినాము. ఈ దిగువ తెలిపిన P.S.NOలలో 1. 619/2013, 2. 31/2014, 3. 824 2015 వరంగల్ బ్రాంచి.. 1. 183/2014, 2 .127/2014, 3 . 245/2014, 4. 132/2014, 5. 790/20146. 602/2014 హనుమకొండ బ్రాంచిలలో చిట్ పేమెంట్స్ కు సంబంధించి ఏమైనా అభ్యంతరములు ఉన్న చో ఈ 15 రోజులలోగా జిల్లా రిజిస్ట్రార్ (D.R.office Hnk) గారికి తెలుపగలరు.

ఇట్లు..

K. బిక్షపతి,ఫొర్మెన్ సెల్ : 8106444019

# ప్రజా సంక్షేమం కోసమే ఆరు గ్యారంటీల అమలు

**-ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు**
**-పథకాల అమలు కోసం ప్రతి కుటుంబం దరఖాస్తులు చేసుకోవాలి**
**-ఆసుపత్రిలో వైద్య సౌకర్యాలు మెరుగు పరుస్తాం..**
**-స్వచ్ఛంధ సంస్థ సేవలు ప్రశంసనీయం**

**చిట్యాల, జనవరి 2, ప్రభాతవార్త**

కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తుందని, ప్రజల ఇష్టం మేరకే ఆరు గ్యారంటీల పథకాలను రూపొందించిన అమలు పరుచడం జరుగుతుందని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. మండలంలోని వెంకటేశ్వర్లపల్లి, చల్లగరిగ, నవాబుపేట గ్రామాలను సందర్శించి 6గ్యారంటీల దరఖాస్తులను ఆయన స్వయంగా స్వీకరించారు. వెంకటేశ్వర్లపల్లి గ్రామంలో వరద ముంపుకు గురైన బాధిత కుటుంబాలకు జెసిఐ స్వచ్ఛంధ సేవా సంస్థ అందించిన నిత్యావసర సరుకులను ఎమ్మెల్యే చేతుల మీదుగా పంపిణీ చేశారు. స్వచ్ఛంధ సేవా సంస్థ సేవలను ఆయన కొనియాడారు. అనంతరం చల్లగరిగ గ్రామంలో సర్పంచ్ కర్రె



మంజుల-అశోక్ రెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేసిన దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడారు. మహలక్ష్మీ పథకం కింద మహిళలకు ఇప్పటికే ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించడం జరిగిందని పేర్కొన్నారు. అర్హులైన మహిళలకు రూ.25వందల నగదు పంపిణీ, రూ.500లకే గ్యాస్ సిలీండర్ పంపిణీ చేయడం జరుగుతుందని చెప్పారు. రైతుభరోసా ద్వారా రూ.12వేల పెట్టుబడి సహయాన్ని రూ.15వేలకి పెంచి పంపిణీ చేస్తామని స్పష్టం చేశారు. గృహజ్యోతి పథకం కింద రూ.200యూనిట్ల విద్యుత్‌ను ఉచితంగా సరఫరా చేయడం జరుగుతుందని, పక్కా గృహాలు లేని నిరుపేదలకు రూ.5లక్షల వ్యయంతో ఇందిరమ్మ గృమలు మంజూరు చేస్తామని తెలిపారు. చేయూత పథకం ద్వారా ఫెన్షన్ సహయాన్ని పెంచి పంపిణీ చేస్తామని పేర్కొన్నారు. రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకంలో రూ.ఐదు లక్షలకు పెంచడం జరిగిందని తెలిపారు. అలాగే యువ వికాసం పథకంలో రూ.5లక్షలతో విద్యార్థులకు విద్యా వికాస కార్డులు అందించడం జరుగుతుందని తెలిపారు. సంక్షేమ పథకాల అమలు కోసం ప్రతి కుటుంబం దరఖాస్తులు చేసుకోవాలని పిలుపునిచ్చారు. మండలకేంద్రంలోని సివిల్ ఆసుపత్రిలో సౌకర్యాలు మెరుగుపరిచి, నాణ్యమైన వైద్యాన్ని అందించేందుకు చర్యలు చేపట్టడం జరుగుతుందని పేర్కొన్నారు. సమావేశంలో అడిషనల్ కలెక్టర్ వెంకటేశ్వర్లు, జడ్పీ సిఈఓ విజయలక్ష్మీ, ఎంపిపి దావు వినోద-వీరారెడ్డి, తాసీల్దార్ సుమన్, ఎంపిడిఓ రామయ్య, ఎంపిఓ రామకృష్ణ, ఏఎస్ఓ సాయి కిరణ్, పంచాయతీ కార్యర్శులు సుచరిత రెడ్డి, రవికుమార్, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షులు కామిడి రత్నాకర్ రెడ్డి, ముకిరాల మధు వంశీకృష్ణ, ఎంపిటీసీ అనిల్ కుమార్, కాంగ్రెస్ జిల్లా మహిళా అధ్యక్షురాలు గుమ్మడి శ్రీదేవి-సత్యనారాయణ, మండల అధ్యక్షుడు గూట్ల తిరుపతి, ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అయోధ్య అక్షితల వితరణ పండుగలా నిర్వహించాలి

**-దేవాలయాల్లో, ఇండ్లలో దీపాలను వెలిగించాలి**
**-విహెచ్‌పిఎస్ ఉమ్మడి జిల్లా ప్రధాన కార్యదర్శి నందాల చందర్ బాబు**

**గణపురం, జనవరి 2, ప్రభాతవార్త**

శ్రీరామ జన్మభూమి పూజిత అక్షితల వితరణ కార్యక్రమాన్ని ప్రతి గ్రామంలో పండుగలా నిర్వహించాలని, జనవరి 1నుండి 15వ తేదీ వరకు మండలంలోని ప్రతా గ్రామంలోని ప్రతి కుటుంబానికి శ్రీరామ పూజిత అక్షితలను వితరణ చేయడం జరుగుతుందని విశ్వహిందూ పరిషత్ ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రదానకార్యదర్శి నందాల చందర్‌బాబు తెలియజేశారు. మంగళ వారం మండలకేంద్రంలో నిర్వహించిన సమావేశంలో నందాల చందర్‌బాబు మాట్లాడారు. 22జనవరి 2004సోమవారం అయోధ్య శ్రీరామ జన్మభూమిలో నిర్మిస్తున్న నూతన మందిరంలో క్రింది అంతస్థులోని(గ్రౌండ్ ఫ్లోర్) గర్భగుడిలో శ్రీబాల రాముని నూతన విగ్రహ ప్రాణప్రతిష్ట జరుగుతుందని ఈసందర్భంగా అయోధ్యలో అపూర్వమైన ఆనందకరమైన వాతావారణం నలెకొనివుందని ఆయన తెలిపారు. ప్రాణప్రతిష్ట శుభముహుర్త సమయానికి ముందే (ఉ.11:00ల నుండి మ. 1:00మధ్య) మనకు దగ్గరలో ఉన్న ఏదైనా దేవాలయంలో చుట్టుపక్కల ఉన్న హిందూ బంధువులతో కలిసి భజన కీర్తనలు నిర్వహించాలని విజ్ఞప్తి చేశారు. టెలివిజన్ లేదా డిజిటల్ స్క్రీన్ ఏర్పాటు చేసుకొని శ్రీ బాలరాముని నూతన విగ్రహ ప్రాణప్రతిష్ట ప్రత్యక్ష ప్రసారాన్ని సామూహికంగా వీక్షిద్దామని శంఖరాదము, గంటనాదాములతో హారతి ఇచ్చి ప్రసాద వితరణ చేయనున్నారు. కార్యక్రమం ఆలయంలోనే జరపాలని, సకల దేవతలను ప్రసన్నం చేసుకోవడానికి ఆలయంలో ఉన్న దేవీ దేవతల భజన, కీర్తన, పూజ, హారతి చేయాలని 'శ్రీరామ జయ రామ జయ జయ రామ' అనే విజయ మహామంత్రమును అందరూ కలిసి సామూహికంగా 108సార్లు జరిపించాలని ఆయన తెలిపారు. వీటితో పాటు హనుమాన్ చాలీసా, సుందరకాండ, రామరక్షాస్తోత్రం పారాయణం చేయవచ్చని మొత్తం వాతావరణాన్ని సాత్వికంగా రామయంగా మార్చాలని ప్రాణ ప్రతిష్టా కార్యక్రమం దూరదర్శన్ అనేక టీవి ఛానళ్ల ద్వారా ప్రత్యక్ష ప్రసారం చేయబడుతుందని ప్రాణప్రతిష్ట సందర్భంగా సాయంత్రం సూర్యస్తమయం



తర్వాత దేవతలను ప్రసన్నం చేసుకోవడానికి ఇంటి ముందు కనీసం 5దీపాలు వెలిగించాలని ఇంటిని విద్యుత్తు దీపాలతో అలంకరించాలని విశ్వవ్యాప్తంగా కోట్లాది ఇండ్లలో దీపోత్సవ పండుగ జరగాలని 2024 జనవరి 22 తర్వాత అనుకైలమైన సమయంలో కుటుంబసమేతంగా 'భగవాన్ శ్రీబాలరాముని' నూతన మందిరాన్ని దర్శించుకొనేందుకు అయోధ్యకు రావలసిందిగా ఆహ్వానించారు. ఈకార్యక్రమంలో బండారి శంకర్(సమ్యోజక్) భటిక స్వామి, మదాసు మొగిలి గౌడ్, తాళ్లపల్లి గోవర్ధన్ గౌడ్, వొల్లాల సుదర్శన్ గౌడ్, మోటపోతుల రాజన్న గౌడ్, మాదాసు అర్జున్ గౌడ్, బూర రాజగోపాల్ గౌడ్, సోమ దామోదర్, మూల శ్రీను గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాపాలన కార్యక్రమాన్ని కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి

**-ఎస్సీసెల్ మండల అధ్యక్షుడు లేతకారి రాజబాబు**

**కాళేశ్వరం, జనవరి 2, ప్రభాతవార్త**

తెలంగాణ రాష్ట్ర ఐటి, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు ఆదేశాల మేరకు కాళేశ్వరం గ్రామ పంచాయతీలో ప్రజాపాలన కార్యక్రమంలో కాంగ్రెస్‌పార్టీ ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు లేతకారి రాజబాబు పాల్గొన్నారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ..ప్రజాపాలన కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే చేస్తామన్న ఆరు గ్యారంటీలతో పాటు మేనిఫేస్టోలో పెట్టిన ప్రతి అంశాన్ని అమలు చేసే బాధ్యత కాంగ్రెస్



పార్టీ తీసుకుంటుందని అన్నారు. ఇందులో భాగంగానే రెండు గ్యారంటీలు ప్రభుత్వం ఏర్పాటు అయిన తొలి వారంలోనే రెండు పథకాలు మహిళలకు ఉచిత బస్ ప్రయాణం, రూ.10లక్షల ఆరోగ్యశ్రీ పథకం అమలు చేయడం జరిగిందన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన ఆరు గ్యారంటీలకు ప్రతి కుటుంబ లబ్దిదారులను ఎంపికచేసే ప్రక్రియలో భాగంగానే ప్రజాపాలన దరఖాస్తులు తీసుకోవడం జరుగుతుందని, కాళేశ్వరం గ్రామ పంచాయతీలోని కుటుంబ సభ్యులు వావారి వివరాలు దరఖాస్తులో పొందుపరిచిన ప్రతి అంశాన్ని దరఖాస్తుదారులు పూర్తి చేసి అధికారులకు ఇవ్వాలన్నారు. రేషన్‌కార్డులు లేనివారు నూతన రేషన్ కార్డులకు దరఖాస్తు చేసుకునే వెసులుబాటు ఉందన్నారు. ఈకార్యక్రమంలో గ్రామశాఖ ఉపాధ్యక్షులు ఎస్‌కె తాజోద్దిన్, కాళేశ్వరం కాంగ్రెస్ పార్టీ సీనీయర్ నాయకులు ఎస్‌కే హైదర్ తదితరులు పాల్గొన్నారు.




## నాల్గవరోజు కొనసాగిన ప్రజాపాలన

**-దరఖాస్తులను స్వీకరించిన అధికారులు, ప్రజాప్రతినిధులు**



**మల్హార్‌రావు, జనవరి 2, ప్రభాతవార్త**

మండలంలో నాల్గవరోజు ప్రజాపాలన కార్యక్రమం సజావుగా సాగింది. మల్లారం, రుద్రారం గ్రామాలలో గ్రామసభలు నిర్వహించిన అధికారులు ఐదు గ్యారంటీలకు దరఖాస్తు చేసుకునే విధివిధానాలను వివరించారు. అదేవిధంగా మండలంలోని అన్ని గ్రామాలలో దరఖాస్తుల స్వీకరణ జరిగింది. మండల వ్యాప్తంగా మంగళవారం నాటికి 2313దరఖాస్తులు స్వీకరించగా అత్యధికంగా మండలకేంద్రమైన తాడిచర్లలో 742దరఖాస్తులు, అత్యల్పంగా దుబ్బపేట గ్రామపంచాయతీలో 4దరఖాస్తులను స్వీకరించారు. కార్యక్రమంలో ఎంపిపి చింతలపల్లి మలహార్ రావు, జడ్పీటీసీ ఐత కోమల-రాజిరెడ్డి, ప్రత్యేకాధికారి అవినాష్, యంపిడిఓ నరసింహమూర్తి, తాసీల్దార్ శ్రీనివాస్, వ్యవసాయాధికారి అత్తే సుధాకర్, వైస్ ఎంపిపి బడితల స్వరూప-రాజయ్య, వల్లెంకుంట ఎంపిటీసీ ఏనుగు నాగరాణి-లక్ష్మీ నారాయణ, కొండంపేట సర్పంచ్ కుమారస్వామి, ఆయా గ్రామ పంచాయతీ కార్యర్శులు, ఏఎన్ఎంలు, అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆశావర్కర్లు పాల్గొన్నారు.

## 'ప్రజాపాలన'లోని హామీలన్నీ అమలు చేయాలి

**-చిట్యాల జడ్పీటీసీ గొర్రె సాగర్**




**చిట్యాల, జనవరి 2, ప్రభాతవార్త**

కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న 'ప్రజాపాలన'లోని ఆరు గ్యారంటీలను ఖచ్చితంగా అమలు చేయాలని జడ్పీటీసీ గొర్రె సాగర్ అన్నారు. మండలంలోని నైన్‌పాక, జూకల్ గ్రామాలలో జరుగుతున్న దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమాన్ని ఆయన సందర్శించారు. ప్రజల నుంచి వచ్చిన దరఖాస్తులను స్వీకరించారు. అర్హులైన లబ్దిదారులందరూ విధిగా దరఖాస్తులు సమర్పించాలని తెలిపారు. సమావేశంలో సర్పంచ్‌లు పుట్టపాక మహేందర్, తొట్ల లక్ష్మి-ఐలయ్య, వార్డు సభ్యులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## మంత్రి శ్రీధర్‌బాబును సన్మానించిన ఇనుకొండ వెంకట్ రెడ్డి

**మహముత్తారం, జనవరి 2, ప్రభాతవార్త**



నూతన సంవత్సరాన్ని పురస్కరి ంచుకొని రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబును రాష్ట్ర ఎలక్షన్ క్యాంపెనింగ్ జాయింట్ కన్వీనర్ ఇనుకొండ వెంకట్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలుసుకొని నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసినట్లు ప్రకటించారు. ఈసందర్భంగా మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబుకు శాలువాతో ఘన సన్మానం చేసినట్లు తెలిపారు.

# బెస్ట్ రీజియన్ చైర్మన్‌గా డాక్టర్ పృథ్విరాజ్

ఎడ్యుకేషన్ కేయూ, జనవరి 2 ప్రభాతవార్త :

బెస్ట్ రీజియన్ చైర్మన్‌గా డాక్టర్ పృథ్విరాజ్ వల్లాల 2023సంవత్సరంలో తన వాసవి క్లబ్ రీజనల్ లోని క్లబ్‌ల ద్వారా అందించిన విలువైన, విశిష్ట సేవలకు గాను వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ డాక్టర్ పృథ్విరాజ్ వల్లాలకు బెస్ట్ రీజియన్ చైర్మన్ అవార్డు-2023ను డిసెంబరు 30వ తేదీన వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ సంస్థ అధ్యక్షురాలు పాలకుర్తి గాయత్రి అవార్డు కాన్ఫరెన్స్‌లో ప్రకటించింది. ఈ అవార్డును ఈనెల 1వ తేదీన సాయంత్రం వరంగల్‌లోని పిన్నవారి వీధిలోని వాసవిక్లబ్ భవన్‌లో నిర్వహించిన సమావేశంలో 2023వాసవిక్లబ్ జిల్లా గవర్నర్ రవ్వా గీత చేతుల మీదుగా కేయూ పీఆర్వో డాక్టర్ పృథ్వి రాజ్ తీసుకున్నారు. తన రీజినల్ ఉన్న క్లబ్‌ల ద్వారా సంవత్సర పొడుగున వృద్దులకు పెన్షన్లు, వీది వ్యాపారులకు గొడుగులు, మహిళలకు కుట్టుమిషన్‌లు, పేద విద్యార్థులకు ట్యూషన్ ఫీజు చెల్లింపు, శాంతిరానయలీ, స్పోర్ట్స్ మీట్, విద్యార్థులకు నైపుణ్య శిక్షణ కార్యక్రమాలు, కోవిడ్‌లో భాగస్వామిలను కోల్పోయిన దంపతులకు పునర్వివాహ వేదికలు, హెల్త్ క్యాంపులు, ఇద్దరు నిరుపేదలకు శిథిలావస్థలో ఉన్న ఇళ్ల పునర్నిర్మాణం, చెట్లునాటడం, పుస్తకాలు, యూనిఫారంల పంపిణీ, చిరు వ్యాపారులకు వడ్డీలేని రుణం, ర్యాంకులు సాధించిన విద్యార్థులకు ప్రోత్సాహకాలు ఇలా క్లబ్‌లను సేవలు చేసేందుకు ప్రోత్సహించినందుకు బెస్ట్ రీజియన్ చైర్మన్ అవార్డును ప్రకటించినట్లు నిర్వాహకులు తెలిపారు. డా.పృథ్విరాజ్ వల్లాలను నగర మాజీ మేయర్ గుడా ప్రకాష్‌రావు, 2024గవర్నర్ గంపా సాంబమూర్తి, మల్యాల వీరమల్లయ్య, ప్రొ.వెంకటనారాయ, తాళ్లపల్లి వాసుదేవులు, పల్లెర్ల వీరన్న, పుల్లురు కిశోర్, జి.సత్యనారాయణరావు, పబ్బతి నాగభూషణంతోపాటు విశ్వవిద్యాలయ బోధనా బోధనేతర సిబ్బంది పరిశోధకులు, విద్యార్థులు అభినందించారు.



# కేయూలో కారుణ్య నియామకాలు

ఎడ్యుకేషన్ కేయూ, జనవరి 2 ప్రభాతవార్త :

సంకల్ప బలమే గొప్పదని కేయూ వీసీ ఆచార్య టి.రమేష్ అన్నారు. విశ్వవిద్యాలయ సెనెట్‌హాల్ విశ్వవిద్యాలయ ఉద్యోగులతో నూతన సంవత్సరం సందర్భంగా 2024 నూతన సంవత్సర శుభా కంక్షలు తెలిపారు. ఈసందర్భంగా ఉద్యోగులను మనసువిప్పి మాట్లాడారు. 2023లో విశ్వ విద్యాలయం గొప్ప విజయాలు సాధించిందని, వీటిలో న్యాక్ ఎప్లస్ గ్రేడింగ్, స్నాతకోత్సవ నిర్వహణ, బయో టెక్నాలజీ విభాగంలో అంతర్జాతీయ సదస్సు, పీహెచ్‌డీ ప్రవేశాలు, గ్రీన్ మెట్రిక్స్ ర్యాంకింగ్, 82వ ఇండియన్ హిస్టరీ కాంగ్రెస్ ఇలా ఎన్నో నూతన మైలురాళ్లను దాట ించన్నారు. 2024లో స్నాతకోత్సవం నిర్వహి స్తామని, మార్చిలో 21, 22, 23తేదీలలో ఆంత్రోపాలజీలో అంతర్జాతీయ సదస్సు, ఇతర అకాడమిక్ కార్యక్రమాలు చేపడుతామని వెల్లడిం చారు. ఉద్యోగుల సమస్యలను సానుకూలంగా దశలవారిగా పరిష్కరిస్తామని తెలిపారు. యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో కామటిగా పనిచేస్తు 2020లో మరణించిన బస్కుల పోచయ్య కుమారుడు బస్కుల సునీల్‌కు కామాటిగా, 2022లో విశ్వవిద్యాలయ పరీక్షల విభాగంలో క్లర్క్ కం టైపిస్ట్‌గా పనిచేస్తూ మరణించిన నారగోని వెంకన్న కుమారుడు నారగోని శివాజీకి క్లర్క్ కం టైపిస్ట్‌గా కారుణ్య నియామక పత్రాలు రిజిస్ట్రార్ ఆచార్య టి.శ్రీనివాసరావు సహాయ రిజిస్ట్రార్ పెండ్లి అశోక్‌బాబుతో కలిసి వీసీ ఆచార్య తాటికొండ రమేష్ అందచేశారు. బోధన, బోధనేతర ఉద్యోగులు, పార్ట్‌టైం, ఒప్పంద అధ్యాపకులు, వీసీ ఆచార్య టి.రమేష్‌కు, రిజిస్ట్రార్ ఆచార్య టి.శ్రీనివాసరావుకు పుష్పగుచ్చాలు అందించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమానికి ప్రజాసంబంధాల అధికారి డాక్టర్ పృథ్విరాజ్ వల్లాల సంయోజకులుగా వ్యవహరించారు.



# అంతరాలు లేని సమాజం కోసం నిరంతరం కృషి చేసిన ఏబీ భర్దన్

– సిపిఐ జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి

ప్రభాతవార్తప్రతినిధి– హనుమకొండ:

దేశంలో అంతరాలు లేని సమాజం కోసం ఏబి బర్ధన్ నిరంతరం కృషి చేశారని సిపిఐ హనుమకొండ జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి అన్నారు. హనుమకొండ బాలసముద్రంలోని సిపిఐ జిల్లా కార్యాలయంలో ఏబి బర్ధన్ ఏనిమిదో వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి మాట్లాడుతూ భారత స్వాతంత్రోద్యమంలో సమసమాజ స్థాపన కోసం కులమతత్వానికి వ్యతిరేకంగా శాంతి కోసం భారతదేశవ్యాప్తంగా కృషి చేసిన మహానుభావులలో ఏబి భర్తన్ ఒకరాణి సిపిఐ జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి తెలిపారు. విద్యార్థుల సమస్యలపై ఉపాధి అవకాశాల కోసం, ప్రభుత్వ రంగ సంస్థల పాలన కోసం, విద్య, వైద్యం కూడు, గూడు అందరికీ అందాలని కార్మికుల హక్కుల సాధన కోసం రాజు లేని పోరాటం చేసిన ఘనత ఏబీ బర్ధన్‌దేనని అన్నారు. భారత కమ్యూనిస్టు పార్టీకి జాతీయ ప్రధాన కార్యదర్శిగా అనేక సంవత్సరాలుగా కృషి చేసిన ప్రజలు ఎదుర్కొంటున్న దైనందిన సమస్యలను రైతులు, వ్యవసాయ కూలీల కోసం కార్మికుల సమస్యలపై నిరంతరం ఉద్యమించిన మహానేత ఏబీ భర్తన్ అని ఆయన లేని లోటు తీర్చలేమని, వారి ఆశయ సాధన కోసం కమ్యూనిస్టు కార్యకర్తలు, ప్రజలను చైతన్య పరుస్తూ కర్రె బిక్షపతి తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి తోట బిక్షపతి, మద్దెల ఎల్లేష్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు అదరి శ్రీనివాస్, మాలోతు శంకర్‌నాయక్, ఉట్కూరి ప్రణీత్‌గౌడ్, రమేష్, దేవా, వేల్పుల చరణ్, రాజేందర్, హరీకృష్ణ, పూర్ణచందర్ తదితరులు పాల్గొన్నారు.



# నర్సంపేట డిపో ఆర్టీసీ డ్రైవర్లపై ఇద్దరు స్కూటరిస్టుల దాడి

ప్రభాతవార్త–బాలసముద్రం:

నర్సంపేట డిపో ఆర్టీసీ డ్రైవర్‌పై ఇద్దరు స్కూటరిస్టుల దాడి చేశారు.ఆదివారం రాత్రి 9 గంటలకు హనుమకొండ నుండి నర్సంపేటకు వచ్చుచున్న ఏపీ 36 జెడ్ 0192 బస్సు నర్సంపేట డిపో,ఆర్టీసీ డ్రైవర్,స్టాఫ్ నెంబర్ 650329 డ్రైవర్ మొహనుద్దీన్‌పై ఇద్దరు స్కూటరిస్టులు బాగా తాగి అతివేగంగా వాహనాన్ని నడుపుకుంటూ బస్సుకి ఎదురుగా నర్సంపేట రోడ్డు వెంకటరమణ సమీపంలో వచ్చి డ్రైవర్‌కి ఎదురుగా రావడంతో డ్రైవర్ హారన్ కొట్టడం జరిగింది.అయినా పక్కకుజరగకుండ కొంత దూరం వరకు ధర్మారం వరకు ఆ బస్సు



డ్రైవర్‌ని వెంబడించి ఎదురుగా స్కూటీనీ ఆపి పచిచ బూతులు తిడుతూ ఆ డ్రైవర్ పై దాడికి ప్రయత్నిచడం జరిగింది.ఇంతలో బస్సులోని ప్రయాణికులు అందరూ వారించడంతో వారు పారిపోవడం జరిగింది.డ్రైవర్ వెంటనే గీసుకొండ పోలీస్ స్టేషన్లో కంప్లైంట్ ఇచ్చారు.ఇటువంటి తాగుబోతుల వలననే ప్రమాదాలు అధికమవుతున్నాయని డ్రైవర్ పోలీస్ స్టేషన్లో తెలియజేస్తూ వెంటనే తాగి అతివేగంగా వాహనాన్ని నడుపుతున్న ఆ స్కూటరిస్టుల పై చట్టపరంగా తగిన చర్య తీసుకోవాలని ఆర్టీసీ డ్రైవర్ పోలీస్‌లను కోరారు.




## ఇండియన్ సోషియాలజికల్ సొసైటీలో పత్ర సమర్పణ

ఎడ్యుకేషన్ కేయూ, జనవరి 2 ప్రభాతవార్త :

2023 డిసెంబరు 28, 29,30తేదీల్లో తమిళనాడు, వెల్లూపరులోని వెల్లూరు ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీలో నిర్వహించిన ఇండియన్ సోషియాలజికల్ సొసైటీ వారి 48వ ఆల్ ఇండియా సోషియాలజికల్ కాన్ఫరెన్స్‌లో కేయూ సోషియాలజీ విభాగ సహ ఆచార్యులు డాక్టర్ కుంట అయిలయ్య 'ది క్రైసిస్ ఆఫ్ ది 21 సెంచరీ అండ్ ది వే ఫార్వర్డ్' అనే అంశంపై పత్రాన్ని సమర్పించారు. అదేవిధంగా టెక్నికల్ సెషన్‌కు అధ్యక్షత వహించారు. డాక్టర్ కుంట అయిలయ్యను పలువురు బోధనా బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు, డాక్టర్ అభినందించారు.

## కేయూ డిగ్రీ సెమిస్టర్‌పరీక్షలో 17మంది డిబార్

ఎడ్యుకేషన్ కేయూ, జనవరి 2 ప్రభాతవార్త :

కేయూ పరిధిలో జరుగుతున్న డిగ్రీ సెమిస్టర్ పరీక్షలలో 17మంది డిబార్ అయినట్లు పరీక్షల నియంత్రణ అధికారి ఆచార్య పి.మల్లారెడ్డి తెలిపారు. ఈ పరీక్షలలో ఆదిలాబాద్‌లో ఐదుగురు, ఖమ్మంలో నలుగురు, వరంగల్ జిల్లాలో 8మంది డిబార్ అయినట్లు అదనపు పరీక్షల నియంత్రణ అధికారిణి డాక్టర్ ఎం.తిరుమలదేవి తెలిపారు.

## కమీషనర్‌కు శుభాకాంక్షలు తెలిపిన అధికారులు



ప్రభాతవార్త–బాలసముద్రం:

నూతన ఆంగ్ల సంవత్సరం 2024ను పురష్కరించుకొని బల్దియా ఇంజనీరింగ్, పట్టణ ప్రణాళిక వరంగల్ ఆర్‌టిఓ మంగళవారం బల్దియా కమీషనర్ షేక్ రిజ్వాన్ భాషాను ప్రధాన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి పూలమొక్కను అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా కమీషనర్‌కు శుభాకాంక్షలు తెలియజేసిన వారిలో వరంగల్ డిటిఓ కుమారీ ఆఫ్రిన్ సిద్దిఖీ, బల్దియా ఎస్‌ఈలు కృష్ణరావు, ప్రవీణ్ చంద్ర, ఎల్‌ఓ శ్రీనివాస్, ఈఈలు రాజయ్య, శ్రీనివాస్, డీఈలు, ఏఈలు, ఎంవిఐ కొల రవీందర్, ఏఓ నరేందర్‌లు ఉన్నారు.

## సీపీకి శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే

ప్రభాతవార్త–బాలసముద్రం:

వరంగల్ పోలీస్ కమీషనర్ కార్యాలయంలో వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి వరంగల్ పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్‌ఝాని మర్యాదపూర్వకంగా కలిసి, నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ ఈసీ మెంబర్ ఈవి.శ్రీనివాసరావు పాల్గొన్నారు.



# గండ్లకు పట్టిన గ్రహణం రామప్ప సోమి కాలువ గండ్లు పూడ్చరా..?

**పనులు గిట్టుబాటు కాదంటున్న కాంట్రాక్టర్**

**కాలువ గండ్లు పూడ్చకుంటే రబీ సాగు కష్టమే**

**కాలువ గండ్లు పూడ్చాలని రైతుల వేడుకోలు**

**గండ్లు పూడ్చడం పై ఐబి అధికారుల ఫోకస్**

**గండ్లను పరిశీలించిన డీఈ రవీందర్ రెడ్డి, ఏఈ**



**వెంకటాపూర్, జనవరి 2, ప్రభాతవార్త :**
ములుగు జిల్లా వెంకటాపూర్ మండలంలోని రామప్ప చెరువు ఆయకట్టు పరిధిలోని సోమి కాలువ గండ్లు పూడ్చక పోవడంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. టెండరు నిబంధనల ప్రకారం పనులు పూర్తి చేయాల్సిన కాంట్రాక్టరు పనులు చేయలేనని మొండికేస్తుండటంతో రైతులు నష్టపోవాల్సిన పరిస్థితి నెలకొంది. అయితే గండి పూడ్చాడానికి కావాల్సిన మట్టి స్థానికంగా దొరుకడం లేదని, వేరే ప్రాంతం నుండి తీసుకురావాల్సి వస్తుందని, దీనితో తనకు గిట్టబాటు కాదని కాంట్రాక్టరు అధికారులతో పేర్కొంటున్నారు. గండ్లు పూడ్చనని టెండరు దక్కించుకున్న కాంట్రాక్టర్ చేతులెతి వేయడంతో రైతులు రబీ పంటను నష్టపోవాల్సి వస్తుంది. కాలువ గండ్లను పూడ్చకుంటే తాము రబీ పంటను సాగుచేసుకోలేమని, నష్టపోవాల్సి వస్తుందని ఆయకట్టు రైతులు పేర్కొంటున్నారు. పనులు వెంటనే పూర్తి చేయాలని ఐబి అధికారులు ఆదేశించినప్పటికీ ఎస్టిమేషన్ ప్రకారం పనులు చేస్తే తనకు గిట్టుబాటు కాదని కాంట్రాక్టర్ నీటిపారుదల శాఖ అధికారులతో పేర్కొంటున్నట్లు తెలిసింది. కాలువ గండ్లను పూడ్చకుంటే రబీ సీజన్‌లో రైతులు సాగు నీరందక పంటలు నష్టపోవాల్సిన పరిస్థితి నెలకొననుంది. కాలువ గండ్లను ఎలాగైన పూడ్చి వేసి రైతులకు సాగు నీటిని అందించాలని ఐబి అధికారులు పట్టుదలతో ఉన్నారు. రీ టెండరుకు పిలుద్దామంటే సమయం లేనందున కాంట్రాక్టరు అనుమతితో రామంజపూర్ గ్రామానికి చెందిన మరెవరితోనైనా పనులు చేయించాలనే సంకల్పంతో అధికారులు ఉన్నారు. వివరాలలోకి వెళితే.., జూలై 26న కురిసిన అతి భారీ వర్షాలకు మారేడు గొండ చెరువతో పాటు రామప్ప కాలువలకు నాలుగు చోట్ల అతిపెద్ద గండ్లు పడ్డాయి. రామప్ప చెరువు ఆయకట్టు పరిధిలో కొత్త కాలువకు రెండు చోట్ల, సోమి చానల్‌కు రెండు చోట్ల భారీ గండ్లు పడ్డాయి. నీటి పారుదల శాఖ అధికారులు గండ్లు పూడ్చేందుకు యుద్ధ ప్రాతిపదికన కొత్తకాలువ రెండు చోట్ల పడ్డ గండ్లకు ఒక దానికి రూ. 1 లక్షా 77 వేలు, మరొకదానికి రూ. 1 లక్షా 95 వేలు, సోమి కాలువకు పడ్డ రెండు గండ్లలో ఒక దానికి రూ. 2 లక్షల 97 వేలు, మరొక దానికి రూ. 1 లక్షా 18 వేలు ఎస్టిమేషన్ వేసి, టెండర్లకు పిలిచారు. ఆన్ లైన్ లో నాలుగు పనులకు టెండర్ దక్కించుకున్న కాంట్రాక్టర్ కొత్త కాలువ కు పడిన రెండు గండ్లను పూడ్చి వేశారు. సోమి కాలువ కు పడిన రెండు గండ్లు పూడ్చి వేసేందుకు నిరాకరిస్తున్నట్లు తెలిసింది. టెండరు దక్కించుకున్న కాంట్రాక్టర్ సకాలంలో పనులు పూర్తి చేసి రైతులకు సౌకర్యం కల్పించాల్సి ఉండగా, తీరా జనవరి మాసం వచ్చే నాటికి కూడా పనులు చేయకుండా చేతులెత్తి వేయడంతో అధికారులు, రైతులు ఆందోళన చెందుతున్నారు. కాంట్రాక్టర్ చెప్పిన కారణాన్ని కూడా పరిగణలోకి తీసుకున్న డిఈ రవీందర్ రెడ్డి, ఏఈలు నారాయణ స్వామి, రాకేష్‌లు కాలువ గండ్లను మరోసారి పరిశీలించి ఎస్టిమేషన్ ప్రకారం పనులు చేయాలని చెప్పినట్లు సమాచారం. అయినప్పటికీ సదరు కాంట్రాక్టరు ఇంత వరకు పనులు ప్రారంభించకపోవదడంతో ఆయకట్టు రైతులు ఆవేదన చెందుతున్నారు. గతంలో లక్నవరం చెరువు ఆయకట్టు పరిధిలో ఎన్నో పనులను సకాలంలో పూర్తి చేసిన కాంట్రాక్టర్ ఈ పనులు చేయడంలో ఎందుకు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారో అర్థం కావడం లేదని ఆయన గురించిన రైతులు అంటున్నారు. ఇప్పటికైనా కాంట్రాక్టర్ టెండర్ నిబంధనల ప్రకారం పనులు పూర్తి చేసి రైతులకు న్యాయం చేయాలని పలువురు కోరుతున్నారు.

### రబీ సాగుకు రైతులకు సాగునీటిని అందిస్తాం...

ఐబి డీఈ రవీందర్ రెడ్డి

సోమి కాలువ ఆయకట్టు రైతులకు రబీ పంటకు సాగునీటిని అందిస్తామని, ఆందోళన చెందవద్దని డీఈ రవీందర్ రెడ్డి అన్నారు. కాలువ గండ్లు పూడ్చక పోవడంపై ప్రభాతవార్త ఆయనను సంప్రదించగా ఆయన స్పందించారు. కాంట్రాక్టర్ తోనే పనులు చేయించేందుకు చర్యలు తీసుకుంటున్నామని ఆయన పేర్కొన్నారు. కాలువల్లో పేరుకుపోయిన షిల్ట్‌ను ఎన్ఆర్ఈజీఎస్‌లో తొలగించాల్సి వస్తుందని, లేకుంటే రైతులు స్వయంగా నైనా తొలగించుకోవాల్సి వస్తుందని ఆయన తెలిపారు.

# ములుగు వార్త

## ఎల్లారెడ్డి పల్లెలో రామ మందిర అక్షింతల శోభ యాత్ర



**వెంకటాపూర్, జనవరి 2, ప్రభాతవార్త :**
ఈ నెల 22న అయోధ్య లో జరిగే బాల రాముడి విగ్రహ ప్రతిష్టాపన సందర్భంగా శ్రీ రామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్టు సంచాలన సమితి తరుపున అయోధ్య నుండి వెంకటాపూర్ మండల కేంద్రంలోని రామాలయానికి అక్షింతలు వచ్చాయి. విషయం తెలుసుకున్న ఎల్లారెడ్డి పల్లె హనుమాన్ భక్తులు, గ్రామస్థులతో కలిసి మంగళవారం వెంకటాపూర్ గ్రామంలోని రామాలయానికి చేరుకోగా, వేద పండితులు ముడుంబా రఘునాథ చార్యులు, ఆలయ చైర్మన్ భాస్కర్, చింతిరెడ్డి రమణారెడ్డి, పల్నాటి రమేష్ ఆధ్వర్యంలో అక్షింతలు అందజేశారు. ఈ సందర్భంగా ఎల్లారెడ్డి పల్లె గ్రామస్థులు డప్పు చప్పుల్ల నడుమ అక్షింతలను గ్రామానికి చేర్చి గ్రామంలో శోభ యాత్ర నిర్వహించారు. అనంతరం గ్రామంలోని హనుమాన్ దేవాలయానికి అక్షింతలు చేర్చి వేద పండితులు కొలనుపాక శివుడు ఆధ్వర్యంలో గ్రామస్థులు, హనుమాన్ భక్తులు ప్రత్యేక పూజలు జరిపించారు. ఈ కార్యక్రమంలో హనుమాన్ భక్తులు, గ్రామ పెద్దలు బేతి సతీష్, బైకాని చిన్న రాజయ్య, పులి కోటయ్య, చింతిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, బండి శ్రీను, మెంతుల వంశీ, మెంతుల బన్నీ, మెంతుల సంతోష్, సోమిడి రవి, పులాల రత్నం, బొల్లవేన నరేష్, బండి రంజిత్, పులి నర్సయ్య, కొలనుపాక సంపత్, కొలను పాక శివుడు, లెంకల తిరుపతి, మర్రి లడ్డు, వలబోజు సత్యం, కొలను పాక రాహుల్. కొలనుపాక భద్రయ్య పాల్గొన్నారు.

## ప్రతిభావంతులకు డిఎన్ఆర్ ట్రస్టు అండగా ఉంటుంది

### డిఎన్ఆర్ ట్రస్టు వ్యవస్థాపకులు ప్రతాప్ రెడ్డి

**ములుగు, జనవరి 2, ప్రభాతవార్త :**
ప్రతిభావంతులకు డిఎన్ఆర్ ట్రస్టు అండగా ఉంటుందని డిఎన్ఆర్ ట్రస్టు వ్యవస్థాపకులు ప్రతాప్ రెడ్డి అన్నారు. జడ్పీహెచ్ఎస్ అబ్బాపూర్ పాఠశాల ఆవరణలో హెచ్ఎం భాస్కర్ అధ్యక్షతన అబ్బాపూర్ గ్రామంలోని నిరుపేద కుటుంబానికి చెందిన కలువల యువరాజు ఐఐటి భువనేశ్వర్ లో సివిల్ ఇంజనీరింగ్ చదువుతున్న విద్యార్థికి డిఎన్ఆర్ ట్రస్టు అధినేత దొడ్డ ప్రతాప్ రెడ్డి లాప్ టాప్ ను అందజేశారు. అలాగే అబ్బాపూర్ ఉన్నత పాఠశాలకు చెందిన గణిత ఉపాధ్యాయుడు, జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత కందాల రామయ్య చేస్తున్న విద్యా సంబంధిత పరిశోధనలు, రచనా కార్యక్రమాలకు ఉపయుక్తంగా ఉండేందుకు లాప్ టాప్ అందజేశారు. ఈ కార్యక్రమంలో డిఎన్ఆర్ ట్రస్టు సలహాదారు సైకం శ్రీనివాస్ రెడ్డి, గ్రామస్థులు గండి కుమార్, కలువల భద్రయ్య, ఆకుతోట చంద్రమౌళి, ఉపాధ్యాయులు హనుమాన్, సురేందర్, పాపిరెడ్డి, రవీందర్, శ్రీధర్, పరిమిళ, శ్రీదేవి, జ్యోతి పాల్గొన్నారు.




## అడిషనల్ కలెక్టర్‌కు శుభాకాంక్షలు తెలిపిన టీఎన్జీవోస్



**ములుగు, జనవరి 2, ప్రభాతవార్త :**
నూతన సంవత్సరం పురస్కరించుకొని టీఎన్జీవోస్ జిల్లా కార్యదర్శి పోలు రాజు ఆధ్వర్యంలో టీఎన్జీవోస్ ఉద్యోగులు జిల్లా అడిషనల్ కలెక్టర్ శ్రీజ, వేణు గోపాల్‌లకు జిల్లా కలెక్టరేట్‌లో మంగళవారం శుభాకాంక్షలు తెలిపారు. అలాగే ఇరిగేషన్ చీఫ్ ఇంజనీర్ విజయ భాస్కర్ రావు, ఎస్పీ గౌస్ ఆలంలను కూడ టీఎన్జవోస్ ఉద్యోగులు కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రసిడెంట్ కుమార స్వామి, ములుగు యూనిట్ అధ్యక్షులు యుగెందర్ రెడ్డి, కార్యదర్శి ప్రదీప్, రాంగోపాల్, జాయింట్ సెక్రటరీ శ్రీధర్ రావు, మహిళ విభాగం అధ్యక్షురాలు ఎం. చైతన్య, కార్యదర్శి మేఘన, జాయింట్ సెక్రటరీ జి. రమాదేవి, సరిత, జేసింత, శ్రీవాణి, వర్ష, ప్రత్యూష, లక్ష్మి, అనూష, స్రవంతి, కవిత, సౌమ్య రెడ్డి, ఇందిరా, కవిత, రాంగోపాల్, స్వామి, కుమార స్వామి, యూనియన్ ఉద్యోగులు పాల్గొన్నారు.

## లక్ష్మీదేవిపేటలో ప్రజాపాలన ప్రోగ్రాం

### 6 గ్యారంటీలను వినియోగించుకోవాలి

### వెంకటాపూర్ మండల ఎంపీడీఓ శ్రీనివాస్



**వెంకటాపూర్, జనవరి 2, ప్రభాతవార్త :**
ములుగు జిల్లా వెంకటాపూర్ మండలంలోని లక్ష్మీదేవిపేట గ్రామంలో మంగళవారం ప్రజాపాలన ప్రోగ్రాం జరిగింది. ఈ కార్యక్రమానికి హాజరైన ఎంపీడీఓ శ్రీనివాస్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజల కోసం ప్రవేశపట్టిన ఆరు గ్యారంటీలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. నిబంధనల మేరకు అర్హులైన వారికి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు అమలు చేస్తామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గట్టు కుమార స్వామి, గుగులోతు రాందేవ్, ఎండీ. సర్వర్ అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

## 8న వెంకటాపూర్ మండల సర్వసభ్య సమావేశం

**వెంకటాపూర్, జనవరి 2, ప్రభాతవార్త :**
ఈ నెల 8న వెంకటాపూర్ మండల సర్వ సభ్య సమావేశం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు. ఎంపీపీ బుర్ర రజిత సమ్మయ్య గౌడ్ అధ్యక్షతన ఉదయం 11 గంటలకు సమావేశం ప్రారంభమవుతుందని ఆయన పేర్కొన్నారు. మండలంలోని సర్పంచులు, ఎంపీటీసీలు, పీఏసీఎస్ చైర్మన్‌లు, వివిధ శాఖల అధికారులు సకాలంలో హాజరుకావాలని ఆయన కోరారు.

## గిరిజనుల పోడు భూమికి అడ్డు రావద్దు



**కన్నాయిగూడెం ప్రభాతవార్త:**
మండలంలోని ముప్పనపల్లి గ్రామపంచాయితీ బోరుగూడెం గ్రామానికి చెందిన గుండ్ల పాపారావు అనే వ్యక్తి భూమిని ఫారెస్ట్ అధికారులు అడ్డుకుంటున్నారని తుడుం దెబ్బ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఐటీడీఏ ఏపీవో వసంతరావుకి ఫిర్యాదు చేశారు. ఆర్ఓఎఫ్ఆర్ పట్టా కలిగి ఉన్న తనను ఇబ్బందులకు గురి చేస్తూ ఆ భూమిలో వేసుకున్న బోరును ధ్వంసం చేశారని ఫిర్యాదులో పేర్కొన్నారు. తక్షణమే సంబంధిత బీట్ ఫారెస్ట్ అధికారులపై చర్యలు చేపట్టాలని ఐటీడీఏ పీవోను కోరారు. ఈ కార్యక్రమంలో ఆదివాసి హక్కుల పోరాట సమితి తుడుం దెబ్బ రాష్ట్ర నాయకులు జిల్లా నాయకులు పాల్గొన్నారు.

# ప్రజా పాలనకు విశేష స్పందన



**దరఖాస్తులు స్వీకరించిన అధికారులు**
**6 గ్యారెంటీల అమలుకై ప్రజా పాలన**
**సర్పంచ్ ఈసం రామ్మూర్తి**

**ఏటూర్‌నాగారం, జనవరి 02, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజా పాలన కార్యక్రమానికి ఏటూర్‌నాగారం మండల కేంద్రంలో విశేష స్పందన వచ్చింది. మండల కేంద్రంలోని జెడ్పిహెచ్ఎస్ పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన ప్రజా పాలన కార్యక్రమాన్ని స్పెషల్ అధికారి సృజన్ కుమార్, సర్పంచ్ ఈసం రామ్మూర్తి ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రజా పాలనపై క ళాకారులు ప్రజలకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. 28 ప్రత్యేక కౌంటర్లలో ప్రజలు మంగళవారం దరఖాస్తులను అధికారులకు అందజేయడం జరిగింది. 6 గ్యారెంటీల అమలుపై ప్రజా పాలన కార్యక్రమం ప్రభుత్వం ఏర్పాటు చేసిందని సర్పంచ్ రామ్మూర్తి అన్నారు. ప్రజల సమస్యల పరిష్కారం కోసమే ప్రభుత్వం ప్రజా పాలన కార్యక్రమాన్ని ప్రారంభించిందని పలువురు వ్యాఖ్యానించారు. డిసెంబర్ 28 నుండి జనవరి 06 వరకు ప్రజా పాలన ప్రక్రియ కొనసాగుతుండగా, అందులో భాగంగా మండల కేంద్రంలో మంగళ, బుధ, గురు వారాల్లో దరఖాస్తులు స్వీకరించనున్నారు మొదటి రోజు మంగళవారం 2824 దరఖాస్తులు స్వీకరించినట్లు అ ధికారులు తెలిపారు. అలాగే జనరల్ సమస్యలపై కూడా 556 దరఖాస్తులు స్వీకరించినట్లు అధికారులు తెలిపారు. మహా లక్ష్మీ, రైతు బరోసా, గృహ జ్యోతి, చేయూత, యువ వికాసం, ఇందిరమ్మ ఇళ్లు, అభయహస్తం గ్యారెంటీలకు కాంగ్రెస్ ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. పాత లబ్దిదారులందరికీ రైతు బరోసా, పింఛన్లు యదా విధిగా కొనసాగుతుందని, కొత్తగా పొందే వారు దరఖాస్తులు అందజే యాలని ప్రభుత్వం స్పష్టం చేసినా పలువురు అన్ని పథకాలకు దరఖాస్తులు అందించడం విశేషం. ప్రజా పాలన కార్యక్రమాన్ని జెడ్పి కో ఆప్షన్ సభ్యురాలు వలియాబి సలీం సందర్శించారు. ప్రజా పాలన కార్యమానికి అధికారులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఐదు హెల్ప్ డెస్క్ కౌంటర్లను ఏర్పాటు చేసి వైద్య సిబ్బందిని కూడా అందుబాటులో ఉండే విధంగా చర్యలు చేపట్టారు. పోలీసు బందో బస్తు మధ్య ప్ర జా పాలన కార్యక్రమం కొనసాగుతుంది.

# ఏటూరునాగారం వార్త

మంగపేట, తాడువాయి, వాజేడు, వెంకటాపురం, కన్నాయిగూడెం

## వాడి వేడిగా బైరి నరేష్.. అయ్యప్పల వివాదం



**ఏటూర్‌నాగారం, జనవరి 02, ప్రభాతవార్త:** మండల కేంద్రంలో సోమవారం అయ్యప్ప భక్తుడిని ఢీ కొట్టిన ఘటన లో బైరి నరేష్ .. అయ్యప్పల మధ్య జరిగిన వివాదం వాడీ వేడిగా కొనసాగుతుంది. మండల కేంద్రంలో సోమవారం నిర్వహించిన మూఢ నమ్మకాల నిర్మూలన సంఘం ఏర్పాటు చేసిన సమావేశానికి భైరి నరేష్ పాల్గొనగా, విషయం తెలిసిన అయ్యప్ప మాలధారణ స్వాములు అక్కడకు చేరుకొని సామరస్యంగా ఇక్కడ ఎలాంటి సమావేశం నిర్వ హించవద్దని, గతంలో మీరు అయ్యప్ప స్వామిపై, హిందూ దేవుళ్లపై అనుచిత వ్యాఖ్యలు చేశారని, ఇక్కడ నుండి వెంటనే వెళ్లి పోవాలని చెప్పడంతో కొంత వాగ్వివాదం చోటు చేసుకుంది. దీంతో నరేష్ అక్కడి దురుసుగా తన బులోరా వాహనంలో ఎక్కి కూర్చొనగా, వాహన డ్రైవర్ అతి వేగంగా వాహనాన్ని నడుపుతూ అక్కడున్న అయ్యప్ప స్వాముల మీదికి భైరి నరేష్ వాహనం దూసుకొచ్చి అయ్యప్ప మాలధారణ స్వామి పోగు నర్సింహారావు స్వామి కాలుపై వాహనం వెళ్లింది .దీంతో అయ్యప్ప భక్తుని కాళు ఫ్యాక్చర్ అయింది ప్రాథమిక చికిత్సం అనంతరం మెరుగైన చికిత్సకై వరంగల్‌కు తరలించగా, డాక్టర్లు ఆపరేషన్ అవసరమని దాదాపు రూ. 1లక్ష ఖర్చు అవుతుందని కుటుంబ సభ్యులు తె లిపారు. గాయ పడిన స్వామి కుటుంబ ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రమే. తోటి మాలాధారణ స్వాములు కొంత ఆర్థిక సాయం అందజేశారు. అయ్యప్పలపైకి దూసుకు వచ్చిన భైరి నరేష్ వాహనం అతి వేగంగా ప్రయాణిస్తూ జీడి వాగు సమీపంలోని కొమరం భీం నగర్ దాటిన తరువాత మైలు రాయిని బలంగా ఢీ కొట్టి వాహనం చెట్ల పొదల్లోకి దూసుకెళ్లింది. సంఘటనా స్థలాన్ని పరిశీలిస్తే వాహనం ఎంత వేగంగా వచ్చిందో ఇట్టే అర్థమవుతుంది. సంఘటనా ప్రదేశాన్ని పరిశీలించిన పోలీసులు వాహనాన్ని పోలీస్ స్టేషన్‌కు తరలించి బాధితుడి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. అయ్యప్ప మాలాధారణ స్వామిపైకి వాహనాన్ని అతి వేగంగా నడిపి ఢీ కొట్టిన ఘటన పై భైరి నరేష్ మరియు డ్రైవర్‌పై కేసు నమోదు చేసి చట్ట రిత్య చర్యలు చేపట్టాలని అయ్యప్ప స్వాములు డిమాండ్ చేశారు.

# నేడు మండల సర్వసభ్య సమావేశం



**-ఈసారైనా ప్రజా సమస్యలు చర్చకు వచ్చేనా..!**
**-గత సమావేశాలకు గైర్హాజరైన ప్రజాప్రతినిధులు**

**మల్హర్‌రావు, జనవరి 2, ప్రభాతవార్త** మండలకేంద్రమైన తాడిచర్ల ప్రజాపరిషత్ కార్యాలయంలో నేడు బుధవారం మండల సర్వసభ్య సమావేశం జరగనుంది. గతంలో నిర్వ హించిన సమావేశాలకు మండల ప్రజాప్రతి నిధులైన జడ్పీటీసీ, ఎంపీటీసీలు, గ్రామ సర్పంచ్‌లు అధిక సంఖ్యలో హాజరుకాకపో వడంతో సమావేశాలు మొక్కుబడిగా నిర్వహి ంచడం జరుగుతుంది. నూతన ప్రభుత్వం కొలువుదీరిన ప్రస్తుత తరుణంలో నిర్వహిస్తున్న సర్వసభ్య సమావేశం ప్రాధాన్యత సంతరిం చుకుంది. ప్రస్తుతం అధికార పార్టీకి చెందిన జడ్పీటీసీ, ఎంపిటీసీలు పదవుల్లో ఉండడంతో ఈసారి నిర్వహించే సమావేశానికైనా ప్రజాప్రతి నిధులు అధిక సంఖ్యలో హజరై ప్రజా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లాలని మండల ప్రజలు కోరుకుంటున్నారు. బుధవారం నిర్వహించే సర్వసభ్య సమావేశానికి స్థానిక ఎమ్మెల్యే ఐటీ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు హాజరౌతున్నారని స్థానికంగా ప్రచారం సాగుతుంది.

# ప్రజాపాలనలో దరఖాస్తుల వెల్లువ..



**మహముత్తారం, జనవరి 2, ప్రభాతవార్త** తెలంగాణ రాష్ట్ర ఐటి, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు ఆదేశాల మేరకు మంగళవారం మండలంలోని కొర్లకుంట, కొత్తముత్తారం, పోలంలపల్లి గ్రామ పంచాయతీలలో ప్రజాపాలన కార్యక్రమంలో మహముత్తారం జడ్పీటీసీ, జడ్పీ ఫ్లోర్ లీడర్ లింగమల్ల శారధ-దుర్గయ్య పాల్గొని మాట్లా డారు. కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన ఆరు గ్యారంటీల హామీలను నెరవేర్చే భాగంగా ప్రజాపాలన కార్యక్రమంలో దరఖాస్తులను స్వీకరించడం జరుగుతుందని అన్నారు. కావున గ్రామాల్లో దరఖాస్తులు పొందుపరిచిన ప్రతి అంశాన్ని చూసి దరఖాస్తును పూర్తి చేసి అధికారులకు సమర్పించాలని కోరారు. అదేవిధంగా అధికారులు తిరిగి ఇచ్చే దరఖాస్తును భద్రంగా ఉంచుకోవాలన్నారు. ప్రతి ఒక్కరూ ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈకార్యక్రమంలో పిఏసిఎస్ మాజీ ఛైర్మన్ ముక్కెర రాజమల్లు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## సహ చట్టం మండల అధ్యక్షునిగా కుమార్ యాదవ్

**-ఉత్తర్వులు జారీ చేసిన జిల్లా అధ్యక్షుడు**



**మల్హర్‌రావు, జనవరి 2, ప్రభాతవార్త** సమాచార హక్కు చట్టం రక్షణ వేదిక(ఆర్టీఐ) మండల అధ్యక్షునిగా తాడిచర్ల గ్రామానికి చెందిన చింతల కుమార్ యాదవ్‌ను నియామకం చేసినట్లుగా సమాచార హక్కు చట్టం జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు చర్లపల్లి వెంకటేశ్వర్లు గౌడ్ మంగళవారం ఉత్తర్వులు జారీ చేసి నియామకపు పత్రాన్ని అందజేశారు. తన ఎన్నికకు సహకరించిన జిల్లా అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, కార్యవర్గ సభ్యులకు ప్రత్యేక కృతజ్ఞతలు కుమార్ యాదవ్ తెలిపారు. అవినీతి నిర్మూలన, పాలన పారదర్శకత పెంచడానికి ఈ చట్టం దోహదపడుతుందని జిల్లా అధ్యక్షులు తెలిపారు. ఈకార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు మండల యుగంధర్ గౌడ్, కార్యవర్గ సభ్యుడు పోచయ్య, రాజు, వేణు చారి, బండి సుధాకర్, శనిగల లక్ష్మణ్, చొప్పరి రాజయ్య పాల్గొన్నారు.

## నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన యంపిడిఓల సంఘం



**భూపాలపల్లి, జనవరి 2, ప్రభాతవార్త** ఆంగ్ల నూతన సంవత్సరం సందర్భంగా మంగళవారం జిల్లా పరిషత్ సిఈఓ యల్ విజయలక్ష్మీ ఆధ్వర్యంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారుల సంఘం తరపున జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రాను మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. అనంతరం అదనపు కలెక్టర్ కె.వెంకటేశ్వర్లు, జిల్లా పరిషత్ సిఈఓ విజయలక్ష్మీ, డిఆర్‌డిఓ పురుషోత్తంలను మర్యాద పూర్వకంగా కలుసుకొని పుష్పగుచ్ఛం అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈకార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారుల సంఘం అధ్యక్షుడు పెద్ది ఆంజనేయులు, ప్రధాన కార్యదర్శి కె.అనిల్ కుమార్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు మాలోతు శంకర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## మృతులకు నివాళులర్పించిన వైస్ ఎంపిపి అశోక్

**గణపురం, జనవరి 2, ప్రభాతవార్త** మండలంలోని బుద్దారం గ్రామంలో తుర్రె సదానందం, మిడి రాజమ్మ 105సంవత్సరాల వృద్ధురాలు అనారోగ్యంతో మరణించగ నియోజకవర్గ శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు ఆదేశాల మేరకు వైస్ ఎంపిపి విడిదినేని అశోక్ మృతులకు నివాళులర్పించి, వారి కుటుంబ సభ్యులను ఓదార్చి పరామర్శించారు. వీరివెంట గుండు నారాయణ, మారబోయిన ఐలయ్య, కొవ్వూరు కనకయ్య, రౌతు భద్రయ్య, ఊరడి మురళి, పెరుమళ్ల మొగిలి, నరసయ్య, లింగయ్య, జూపాక సంపత్, రాజు, నరేష్, తదితరులు అంత్య క్రియల్లో పాల్గొన్నారు.



# ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు అందజేస్తాం-ఎమ్మెల్యే దొంతి

**నర్సంపేట, జనవరి 2, ప్రభాతవార్త**

ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు అందజేస్తామని ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు. మంగళవారం నర్సంపేట మండలం లక్నెపల్లి గ్రామంలో ప్రజాపాలన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరై ప్రజాపాలన కార్యక్రమాన్ని ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజల సంక్షేమం, అభివృద్ధి దిశగా ప్రభుత్వం చేపట్టిన 6 గ్యారంటీలను అర్హులైన ప్రతి ఒక్కరికి అందించి విజయవంతం చేసే విధంగా అందరూ సమిష్టిగా కృషి చేయాలని సూచించారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన కార్యక్రమంలో గ్రామీణ స్థాయి నుండి అభివృద్ధి జరిగే విధంగా క్షేత్ర, మండల, జిల్లా స్థాయి అధికారులు




ప్రణాళికబద్ధంగా పని చేయాలని, ప్రజల జీవన ప్రమాణాలు పెంచే విధంగా ప్రభుత్వ పథకాలను అమలు చేయాలని ఆదేశించారు. డిసెంబర్ 9వ తేదీన రాష్ట్రవ్యాప్తంగా బాలికలు, మహిళలకు ఉచిత రవాణా సౌకర్యాన్ని లాంఛనంగా ప్రారంభించడంతో పాటు 5 లక్షల రూపాయలు ఉన్న రాజీవ్ ఆరోగ్య శ్రీ పథకం పరిమితిని 10 లక్షల రూపాయలకు పెంచడం జరిగిందని తెలిపారు. ఈ క్రమంలో డిసెంబర్ 28 నుంచి జనవరి 6, 2024 వరకు మహాలక్ష్మి, రైతు భరోసా, గృహలక్ష్మి, ఇందిరమ్మ ఇండ్లు, చేయూత పథకాలకు సంబంధించి గ్రామ పంచాయతీలు, మున్సి పాలిటీలలో దరఖాస్తులు స్వీక రించడం జరుగు తుందని అన్నారు. నర్సంపేట నియోజక వర్గ ప్రజల స్థితిగతులకు అనుగుణంగా సర్వతో ముఖాభివృద్ధి కొరకు కృషి చేస్తానని, ప్రజల సంక్షేమం, అభివృద్ధి కోసం పనిచేస్తానని అన్నారు.

# జిల్లాలోని ప్రజాపాలన కార్యక్రమాలను తనిఖీచేసిన కలెక్టర్

**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రజాపాలన ఆరుగ్యారంటీ కార్యక్రమం జనగామ జిల్లాలో మంగళవారం నాటికి నాల్గవ రోజు కొనసా గుతుండగా పథకాల దరఖాస్తు స్వీకరణ కార్యక్ర మాలను జిల్లా కలెక్టర్ సిహెచ్. శివ లింగయ్య, అదనపు కలెక్టర్ పర్మర్ పింకేశ్ కుమార్‌తో కలిసి జిల్లాలోని లింగాలఘణపురం మండలం వడిచర్ల, పాలకుర్తి, తొర్రూరు, దర్ధెపల్లి, కొడకండ్ల, లక్ష్మక్కపల్లి, పాకాల, జఫర్‌గడ్, తిడుగు గ్రామాలు, మండలకేంద్రాల్లో సుడిగాలి పర్యటన నిర్వహించి తనిఖీలు చేపట్టారు. ఈసందర్భంగా ఆయన కేంద్రాలలో దర ఖాస్తుల స్వీకరిస్తున్న ప్రక్రియను స్వయంగి పరిశీలించారు. వివిధ పథకాల దరకాస్తులకోసం ఆధార్, రేషన్‌కార్డు జిరాక్సు తీసుకోవాల్సి న అవసరం ఉన్నందున ఇదే అదనుగా బావించి కొంత మంది జిరాక్స్ సెంటర్ యజమానులు ప్రజల దగ్గర అధిక ధరలు వసూలు చేస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందని, అలాంటి వారిపై చర్యలు తీసుకోవాలని స్థానిక తహసీల్దార్‌కు సూచించారు. జిరాక్స్ సెంటర్, ఫోటోషాప్ యజ మానులు సామాన్య ప్రజలనుంచి అధిక ధరలు వసూలు చేయ కూడదని తెలిపారు. దరఖాస్తు దారులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా స్వీక రించాలని, ప్రతీ కేంద్రంలో హెల్ప్ డెస్క్‌లు ఏర్పాటు చేసినట్లు ప్రజలు



ఎలాంటి సందేహాలు దరఖాస్తుల పూరింపు తదితర సందేహాలు తెలుసు కోవచ్చు నన్నారు. ప్రతీ కేంద్రంలో ప్రజలందరికి కావాల్సి నన్ని దరఖాస్తు ఫారాలు సిద్ధంగా అందు బాటులో ఉన్నాయన్నారు. కేంద్రానికి వచ్చిన ప్రతీ ఒక్కరి వద్ద నుంచి చివరి దరఖాస్తు తీసుకునే వరకు సిబ్బంది అందుబాటులో ఉంటారని ఆయన తెలిపారు. మూడు నియోజకవర్గాలు పాలకుర్తి, స్టేషన్‌ఘన్‌పూర్, జనగామ, జనగామ పట్టణంలో షెడ్యూల్ ప్రకారం ప్రజా పాలన గ్రామసభలు నిర్వహణ జరుగు తుందని ప్రజల సౌకర్యార్థం దరఖాస్తు కేందా ్రలలో అన్ని సౌకర్యాలు టెంట్లు, కుర్చీలు, తాగునీరు కల్పించామని, ఆడవారికి, మగవారికి వేర్వేరుగా క్యూలైన్లు ఏర్పాటు చేశామని తెలిపారు. ఆయన వెంట డీపీవో రంగాచారి, బీసీ వెల్ఫేర్ అధికారి రవీందర్, డీఆర్‌డీవో మొగులప్ప, మిషన్‌భగీరథ ఈఈశ్రీనివాస్, డీడబ్ల్యువో జయంతి, లేబర్ ఆఫీసర్ కుమారస్వామి, స్థానిక ఎంపీడీవోలు, ఎమ్మార్వోలు ప్రజాపాలన ప్రత్యేక అధికారులు పాల్గొన్నారు.

# భూకబ్జాదారులు భూమిని తిరిగి స్వచ్ఛందంగా ప్రభుత్వానికి అప్పగించాలి

**-గత పదేళ్లలో బిఆర్ఎస్ అరాచక పాలనను చూశాం**

**-ఎమ్మెల్యే మురళీనాయక్**

**మహబూబాబాద్,జనవరి2,ప్రభాతవార్త**

మహబూబాబాద్ జిల్లాలో ప్రభుత్వ భూమిని కబ్జాచేసిన భూకబ్జాదారులు తిరిగి ప్రభుత్వానికి స్వచ్ఛం దంగా అప్పగించాలని మహబూబాబాద్ ఎమ్మెల్యే భూక్య మురళినాయక్ అన్నారు. మంగళ వారం మున్సిపాలిటి పరిధిలోని 22వ వార్డులో ప్రజా పాలన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వార్డు కౌన్సిలర్‌లు ఎమ్మెల్యేను శాలువాతో సత్కరించారు. అనంతరం వార్డు కౌన్సిలర్ అజయ్‌సారధి అద్యక్షతన జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ నా




గెలుపులో భాగస్వామ్యం అయిన సిపిఐ నాయకులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ప్రజల అభివృద్దే ద్యేయంగా కాంగ్రెస్ పార్టీ ఎల్లవేళలా అందుబాటులో ఉంటుందన్నారు. అదే విధంగా మీరు మేము కలసి మహబూబాబాద్ మున్సిపాలిటిని అభివృద్ధిపథంలో నడిపిద్దామని అన్నారు. గత పదేళ్లలో బిఆర్ఎస్ పాలకుల అరాచక దోపిడి రాజ్యాలను చూశామని అన్నారు. భూకబ్జాదారులు తాము కబ్జాచేసిన ప్రభుత్వ భూమిని తిరిగి అప్పగిస్తే గౌరవప్రధంగా ఉంటుందని లేనిపక్షంలో కేసులు పెట్టి ప్రభుత్వ భూమిని తిరిగి తీసుకోవాల్సి వస్తుందన్నారు. ప్రజాపాలన ఈనెల 6వరకు కొనసాగుతుందని ప్రజలు ఆందోళన చెందవద్దని సూచించారు. కాంగ్రెస్ గ్యారెంటిలను వందరోజుల్లో అమలు చేస్తామని అన్నారు. ఈ కార్య క్రమంలో వార్డు కౌన్సిలర్ నీరజధర్మన్న, ఆర్డీవో అలివేలు, మున్సిపల్ కమిషనర్ ప్రసన్నరాణి, నోడల్ ఆఫీసర్ సూర్య నారాయణ, డిఈ ఉపేందర్, సిఐ సతీష్, సిపిఐ, కాంగ్రెస్ నాయ కులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# దరఖాస్తుల స్వీకరణ పరిశీలించిన అదనపు కలెక్టర్

**భీమదేవరపల్లి ప్రభాతవార్త:**

మేజర్ గ్రామపంచాయితీ ముల్కనూర్‌లో దరఖాస్తుల స్వీకరణ హనుమకొండ జిల్లా అదనపు కలెక్టర్ రాధిక గుప్తా పరిశీలించారు. మంగళవారం ఎంఆర్‌ఓ వెంకట భాస్కర్ గ్రామసభ నిర్వహించి అనంతరం లబ్ధిదారుల నుండి దరఖాస్తుల స్వీకరణ అదనపు కలెక్టర్ రాధిక గుప్తా మాట్లాడుతూ..తెలంగాణ ప్రభుత్వం పంపిణీ చేసిన దరఖాస్తులు స్వీకరించాలని కొత్త రేషన్‌కార్డు కావలసినవారు తెల్ల కాగితంపై దరఖాస్తు చేసుకోవాలని అభయహస్తం దరఖాస్తులను విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని సూచించారు. ఈ కార్యక్రమంలో హరుమకొండ పిడి శ్రీనివాస్ కుమార్ అడిషనల్ పిడి శ్రీనివాస్ ఎంపిఓ నాగరాజు గ్రామ సర్పంచ మాడుగుల కొమురయ్య ఈవో పూర్ణ చందర్ తదితరులు వైద్య విద్య ప్రజలు కార్యకర్తలు పాల్గొన్నారు.



# ప్రజా పాలన నిరంతర ప్రక్రియ ఆగం కావద్దు

**ఐనవోలు,జనవరి02,ప్రభాతవార్త**



ప్రజా పాలన నిరంతర ప్రక్రియ ప్రజలు ఆగం కావద్దని వర్ధన్నపేట ఎమ్మెల్యే కెఆర్ నాగరాజు అన్నారు. మంగళవారం మండలంలోని నందనం గ్రామంలో ప్రజా పాలనగ్రామసభ నిర్వహించారు. ఈ కార యక్రామనికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే కెఆర్ నాగరాజు హాజరై దరఖాస్తుల స్వీకరణను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడారు. కాంగ్రెస్ ప్రజల ప్రభుత్వమని ప్రకటించిన ఆరు గ్యారంటీలు అర్హులైన అందరికీ ఇస్తామన్నారు. ప్రజా పాలన దరఖాస్తుల ప్రక్రియ నిరంతరమని ప్రజలు ఆగమాగం కావద్దని కోరారు. అనంతరం ప్రభుత్వ పాఠశాలలో విద్యార్ధినిలకు పుస్తకాలను పంపిణీ చేశారు. కార యక్రమంలో జడ్పీ వైస్ చైర్మన్ గజ్జెల శ్రీరాములు, జిల్లా అదనపు కలెక్టర్ మహేందర్‌జీ, తహశీల్దార్ విక్రమ్‌కుమార్, ఎంపీవో రఘుపతిరెడ్డి, సెర్ ్ర ఎపిఎం చీకటి రాజ్‌కుమార్, సర్పంచ్‌లు యాకర మంజుల, బోయినపల్లి శ్రీనివాస్‌రావు, ఎంపీటీసీలుజెట్టబోయిన లక్ష్మి, మాజీ ఎంపి సిరిసిల్ల రాజయ్య, వార్డు సభ్యులు జెట్టబోయిన రాజు, కార్య దర్శి వెంకన్న, మండల పార్టీ అధ్యక్షుడు సమ్మెట మహేందర్‌గౌడ్, పాల్గొన్నారు.

# ఇందిరమ్మ పాలనతో ఆరు గ్యారంటీలు అమలు: ఎమ్మెల్యే దొంతి

**దుగ్గొండి, డిసెంబర్ 2, ప్రభాతవార్త**



ఇందిరమ్మ పాలనతో ఆరు గ్యారంటీలు అమలు చేస్తామని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు. మండలంలోని తొగర్రాయి, మండల కేంద్రం గ్రామంలో మంగళవారం ప్రజాపాలన అభయహస్తం ఆరు గ్యారెంటీల దరఖాస్తు కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ బడుగు బలహీణ వర్గాల కోసం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి ప్రతి నిరుపేదకు అండగా నిలుస్తున్నారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆరు గ్యారంటీ పథకాలను ప్రజలకు అందేవిధంగా చేస్తామ న్నారు. పాలకులు ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్ధానాలను నెరవేర్చడంలో పూర్తిగా విఫలం అయ్యారన్నారు. గ్రామాల్లో కార్యకర్తలు పథ కాలను ప్రజల్లోకి తీసుకెళ్లి అవగాహన పరచాలన్నారు. పార్టీ కోసం పని చేసిన ప్రతి కార్యకర్తను కంటికి రెప్పలా కాపాడుకుంటామన్నారు. గ్రామ గ్రామాన కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేసేవిధంగా నిరంతరం ప్రతి కార్య కర్త సూనికుడిలా పాటుపడాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఓడేటి తిరుపతిరెడ్డి, ఎంపిపి కాట్ల కోమల భద్రయ్య, ఏవో దయాకర్, సూపరిండెంట్ రవికుమార్, ఉపసర్పంచ్ తుమ్మలపల్లి మహేందర్, పంచాయతీ కార్యదర్శి వాణి తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ హామీలను పక్కాగా అమలు చేస్తాం

**- ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు**

**భూపాలపల్లి రూరల్, జనవరి 2 ప్రభాతవార్త:** కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీల న్నింటిని పక్కాగా అమలు చేస్తామని భూపాల పల్లి ఎమ్మెల్యే గండ్ర సత్య నారా యణ రావు అన్నారు. మంగళ వారం భూపాలపల్లి మునిసి పాలిటీ పరిధిలోని సెగ్గంపల్లి, అలాగే మండలం లోని కొంపెల్లి, గొర్లవీడు గ్రామాల్లో జరిగిన అభయహస్తం ఆరు గ్యారంటీల దరఖాస్తుల స్వీకరణలో ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజలకు ఇబ్బందులు లేకుండా దరఖాస్తుల స్వీకరణ చేయడం జరుగుతుందన్నారు. ఇచ్చిన అన్ని హామీలు అనతికాలంలో అమలయ్యేలా ప్రభుత్వం ఆలోచన చేస్తుందని పేర్కొన్నారు. అర్హులైన ప్రతీ ఒక్కరికి ప్రభుత్వ పథకాలు ఇప్పిస్తామని హామి ఇచ్చారు. తాను ప్రతీ బుధవారం క్యాంపు కార్యాలయంలో అందుబాటులో ఉంటానని, ప్రజలు ఏలాంటి సమస్య వచ్చినా నేరుగా తన దృష్టికి తీసుకరావాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు దాట్ల శ్రీనివాస్, కురిమిళ్ల శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.



# అర్హులైన వారందరికీ సంక్షేమ పథకాలు అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుంది

**-పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి**

*ప్రభాతవార్త-సుబేదారి:*



అర్హులైన వారందరికీ సంక్షేమ పథకాలు అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. మంగళవారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన కార్యక్రమం వరంగల్ మహా నగర పాలక సంస్థ పరిధిలోని 47వ డివిజన్ డీజిల్ కాలనీలో ప్రజాపాలన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి, హన్మకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్, వరంగల్ మున్సిపల్ కమిషనర్ రిజ్వాన్ భాషాలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎన్నికలకు ముందు రాష్ట్ర ప్రజలకు మహాలక్ష్మి, రైతు భరోసా, చేయూత, ఇందిరమ్మ ఇండ్లు, గృహలక్ష్మి, రాజీవ్ ఆరోగ్య శ్రీ పథకాన్ని రూ.5 లక్షల నుండి 10 లక్షలకు పెంపు గురించిన ఆరు గ్యారంటీలను అధికారంలోకి వచ్చిన తరువాత అమలు చేస్తామని హామీ ఇచ్చామని పేర్కొన్నారు. ప్రజా ఆశీర్వాదంతో అధికారంలోకి వచ్చిన ప్రభుత్వం ఇచ్చిన హామీలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో తప్పకుండా అమలు చేస్తామన్నారు. అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు అందజేస్తామన్నారు. ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలోని ప్రతి డివిజన్లో ప్రభుత్వ పథకాలను అందించేందుకు ప్రజల నుండి దరఖాస్తులను స్వీక రించేందుకు కౌంటర్లను ఏర్పాటు చేసి నట్లు తెలిపారు. ప్రతి డివిజన్‌లోని ప్రజలకు దరఖాస్తు పత్రాలు అందు తాయని, ఎవరు కూడ ఆందోళన చెందనవసరం లేద న్నారు. ఈ కార్యక్రమంలో కాజీపేట తహసీల్దార్ భావుసింఫ్, కార్పొరేటర్లు జక్కుల రవీందర్ యాదవ్, సయ్యద్ విజయశ్రీ రజాలి, మాజీ కార్పొరేటర్ గుంటి కుమార్, మహమ్మద్ అంకుష్, డివిజన్ అధ్యక్షుడు షేక్ అజ్జర్, సీనియర్ నాయకులు



ఇప్ప శ్రీకాంత్, నికుంజన్, క్రాంతి భరత్, తోటిరెడ్డి రవీందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

**-ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి**

*ప్రభాతవార్త-సుబేదారి:*




రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన కార్యక్రమం వరంగల్ మహా నగర పాలక సంస్థ పరిధిలోని 49వ డివిజన్ సుబేదారి వాటర్ ట్యాంక్ వద్ద ప్రజాపాలన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అర్హులకు ప్రభుత్వ పథకాలు చేకూర్చేందుకు ప్రజాపాలన కార్యక్రమం అమలు చేస్తున్నామని, ఈ కార్యక్రమాలు కూడా పార్టీలకు అతీతంగా అమలు చేస్తున్నామని, రాష్ట్ర వ్యాప్తంగా ప్రజల నుండి విశేష స్పందన వస్తుందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం మాట ఇస్తే అది ఖచ్చితంగా చేస్తది. ఎన్నికలకు ముందు కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడగానే 6 గ్యారంటీ స్కీంలను అమలు చేస్తాదని మాట ఇచ్చింది. ప్రభుత్వం ఏర్పడ్డాక తొలి సంతకం ఆరు గ్యారంటీ స్కీంలపై తొలి సంతకం చేశారు. ప్రభుత్వం ఏర్పడ్డ రెండు రోజులకే మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం సౌకర్యం కల్పించింది. రెండవది రాజీవ్ ఆరోగ్య శ్రీ 5 లక్షల నుండి 10 లక్షలకు పెంచడం జరిగిందని మిగతావి 100 రోజుల్లో పూర్తి చేస్తామని, కావున ప్రజలు ఈ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు నాగపురి దయాకర్, కట్ల రఘుపాల్ రెడ్డి, ప్రభుత్వ అధికారులుపాల్గొన్నారు.

## వైభవంగా 25వ అయ్యప్ప స్వామి మహా పడిపూజ

**మాజీ కార్పొరేటర్ యెలుగం శ్రీనివాస్**

*ప్రభాతవార్త ప్రతినిధి, వరంగల్*



నూతన సంవత్సరంలో అందరికీ శుభాలు కలగాలని కోరుకుంటూ వరంగల్ తూర్పు నియోజకవర్గం 23 డివిజన్ కొత్తవాడలోని శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి ఆలయంలో ఆదివారం 23వ డివిజన్ మాజీ కార్పొరేటర్ యెలుగం శ్రీనివాస్ ఆధ్వర్యంలో గురుస్వామిగా 25వ అయ్యప్ప మహా పడిపూజలో దీపాలంకరణతో లక్ష్మి గణపతి పూజా మహోత్సవం సకుటుంబ సమేతంగా ఆలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా యెలుగం శ్రీనివాస్ మాట్లాడుతూ లక్ష్మి గణపతి అయ్యప్పస్వామి కృపా కటాక్షంతో 25వ మాలధారణతో మహాపడి పూజ శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయంలో నిర్వహించడం ఎంతో ఆనందంగా ఉందని, ప్రాత: కాలం నుండే ఆలయంలో హరిహర పుత్రునికి అర్చనలు, అభిషేకాలు, పడిపూజా శరణు ఘోషలతో కొత్తవాడ పులకరించిందన్నారు. అనంతరం గురుస్వాములకు, ప్రముఖులకు శాలువాతో ఘనంగా సత్కరించారు. తీర్థప్రసాదాలతో పాటు మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పూజిత యెలుగం శ్రీనివాస్, కంభంపాటి కుమారస్వామి, వెంకట మల్లు, డివిజన్ కార్పొరేటర్ ఆదెపు స్వప్న సదానందం, దామెర్ల పర్లేష్, శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి, దేవాలయం, భక్త బృందం, ఓం అయ్యప్ప భక్తమండలి, రాములు, రాజేందర్, రాజమల్లు, వెయ్యికి పైగా భక్తులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుల కోసం

# విద్యార్థుల వినతి

**ప్రజాపాలనా కార్యక్రమంలో తహశీల్దార్‌కు వినతి పత్రం అందజేసిన విద్యార్థులు**

*నడికూడ, ప్రభాతవార్త:*

పాఠశాలకు ఉపాధ్యాయులను కేటాయించాలని పరకాల నియోజక వర్గం నడకూడ మండలం చర్లపల్లి ప్రాథమిక పాఠశాల విద్యార్థులు ప్రజాపాలనా కార్యక్రమంలో తహశీల్దార్‌కు వినతి పత్రం అందజేశారు. పాఠశాలలో 84 మంది విద్యార్థులకు సరిపడా ఉపాధ్యాయులు లేరని ఇద్దరు రెగ్యూలర్ ఉపాధ్యాయులు మాత్రమే ఉండగా ఒక టీచర్ వర్క్ అడ్జెస్ట్‌మెంట్‌పై వెళ్ళిందని తరగతికి ఒక ఉపాధ్యాయున్ని కేటాయించాలని కోరారు. అదేవిధంగా పాఠశాల గదులను శుభ్రం చేయడానికి, పాఠశాల ఆవరణ, వాష్‌రూం శుభ్రం చేయడానికి ఒక స్కావెంజర్ ఇవ్వాలని విద్యార్థులు తమ వినతిలో పేర్కొన్నారు. అదే విధంగా పాఠశాల విద్యుత్ బిల్లులు పేమెంట్స్ పెండింగ్‌లో ఉన్నట్లుగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు అచ్చ సుదర్శన్ తెలిపారు. విద్యుత్ శాఖ అధికారులు డిస్‌కనెక్ట్ చేస్తామని చెప్తున్నారని వెంటనే విద్యుత్ బకాయిలు ప్రభుత్వం పే చేయాలని కోరారు.



# వరంగల్ వార్త

## కలెక్టర్‌ను కలిసిన ఎమ్మెల్యే నాయిని

*ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ:*



హనుమకొండ జిల్లా కలెక్టరేట్‌లోని కలెక్టర్ ఛాంబర్‌లో కలెక్టర్ సిక్తాపట్నాయక్‌ను వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్‌రెడ్డి మంగళవారం కలిశారు. ఈ సందర్భంగా కలెక్టర్‌కు నూతన సంవత్సర శుభాకాంక్షలు ఎమ్మెల్యే తెలియజేశారు. నిరుపేద విద్యార్థుల కోసం నోట్ బుక్స్‌ను ఎమ్మెల్యే అందజేశారు

## క్యాలెండర్‌ను ఆవిష్కరించిన కలెక్టర్

*ప్రభాతవార్త ప్రతినిధి- హనుమకొండ:*



ప్రజాపక్షం 2024 సంవత్సర నూతన క్యాలెండర్‌ను హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తాపట్నాయక్ మంగళవారం సాయంత్రం కలెక్టర్ కార్యాలయంలో ఆవిష్క రించారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ డీపీఆర్‌వో జీ.లక్ష్మణ కుమార్, ప్రజాపక్షం జిల్లా ప్రతినిధి తోట సుధాకర్, పత్రిక విలే ఖరులు ఎండి.ఉస్మాన్‌పాషా, తాండురి గోపి, ముదిగిరి ఓదేలు, దండు మోహన్, పి.కిషోర్‌కుమార్, సందెల కిషోర్, నర్సయ్య పాల్గొన్నారు.

## కమిషనర్‌కు శుభాకాంక్షలు

# తెలిపిన అధికారులు

**పూలమొక్కలు అందజేత**

*ప్రభాతవార్త ప్రతినిధి, వరంగల్*



నూతన ఆంగ్ల సంవత్సరం 2024ను పురస్కరించుకుని బల్దియా ఇంజనీరింగ్, పట్టణ ప్రణాళిక, వరంగల్ ఆర్‌టిఓ అధికారులు మంగళవారం బల్దియా కమి షనర్ షేక్ రిజ్వాన్ బాషాను మున్సిపల్ కార్పొరేషన్ ప్రధాన కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి పూల మొక్కలు అందజేసి శుభాకాంక్షలు తెలపగా తిరిగి వారికి కూడా నూతన ఆంగ్ల సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కమిషనర్‌కు శుభాకాంక్షలు తెలిపిన వారిలో వరంగల్ డిటిఓ కుమారి ఆఫ్రిన్ సిద్దిఖీ, బల్దియా ఎస్ఈలు కృష్ణారావు, ప్రవీణ్ చంద్ర, ఎల్‌ఓ శ్రీనివాస్, ఈఈలు రాజయ్య, శ్రీనివాస్, డిఈ, ఏఈలు, ఎంవిఐ కొల రవీందర్, ఏఓ నరేందర్ ఉన్నారు.


## కలెక్టర్లకు శుభాకాంక్షలు తెలిపిన తెలంగాణ తహసీల్దార్ అసోసియేషన్

*ప్రభాతవార్త ప్రతినిధి, వరంగల్*



వరంగల్ జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్యను తెలంగాణ తహసీల్దార్ అసోసియేషన్ నాయకులు మర్యాద పూర్వకంగా కలిసి పుష్ప గుచ్ఛం అందించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్ర మంలో రాష్ట్ర అసోసియేట్ ప్రెసిడెంట్లు మహమ్మద్ ఇక్బాల్ అహ్మద్, బండి నాగేశ్వరరావు, రాజేష్ గౌడ్, శ్రీనివాస్, ఫణి కుమార్ పాల్గొన్నారు.

జనగామ వార్త



# టీపీటీఎఫ్ డైరీ, క్యాలెండర్ ఆవిష్కరించిన కలెక్టర్

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*

కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్యను ప్రొగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు డి.శ్రీనివాస్, జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బి.లక్ష్మయ్య, ఎన్ఎన్.రాజు, జిల్లా కమిటీ సభ్యులు మంగళవారం మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం టీపీటీఎఫ్ సంవత్సర డైరీ, క్యాలెండర్‌లను జిల్లా విద్యాధికారి రాము, జిల్లాపరిషత్ సీఈవో అనిల్‌కుమార్ ఆధ్వర్యంలో జనగామ జిల్లా కలెక్టర్ శివలింగయ్య ద్వారా ఆవిష్కరించారు. అనంతరం టీపీటీఎఫ్ జిల్లా కార్యాలయం ఉమాపతి భవన్‌లో జిల్లా అధ్యక్షుడు బి.లక్ష్మయ్య అధ్యతన కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈసమావేశానికి అతిథులుగా ఏపీటీఎఫ్ పూర్వ రాష్ట్ర అధ్యక్షులు ఎ.నరసింహారెడ్డి, టీపీటీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు డి.శ్రీనివాస్ హాజరయ్యారు. ఈసందర్భంగా నరసింహారెడ్డి మాట్లాడుతూ తెలంగాణలో ఏర్పడిన కొత్త ప్రభుత్వం ఉద్యోగ ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని ఆకాంక్షించారు. రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీనివాస్ మాట్లాడుతూ గత ప్రభుత్వం పాఠశాలలో ఖాళీలను నింపకుండా ప్రమోషన్లు కల్పించకుండా



నాణ్యమైన ప్రమాణాలతో కూడిన విద్యను అందించకుండా ప్రభుత్వ స్కూళ్లలో చదివే పేద విద్యార్థులకు అన్యాయం చేసిందన్నారు. పాఠశాల విద్యలో అమలు చేస్తున్న ఎఫ్ఎల్ఎన్ కార్యక్రమం సరైనదే అయినప్పటికీ ప్రతీ తరగతికి ఒక ఉపాధ్యాయుడు ఒక గది కేటాయించినప్పుడు మాత్రమే సత్ఫలితాలను ఇస్తుందన్నారు. ఖాళీలను నింపకుండా ఎఫ్ఎల్ఎన్ ఉన్నతి కార్యక్రమాలు అమలు చేయడం వల్ల ఉపాధ్యాయుల మీద తీవ్ర ఒత్తిడి పెరిగిందని, ప్రాథమిక స్థాయిలో వెంటనే తరగతికి ఒక ఉపాధ్యాయుడు ఒక గదిని కేటాయించాలని, ఖాళీలు భర్తీచేయాలని, ప్రమోషన్లు, బదిలీలు నిర్వహించి విద్యాప్రమాణాలు పెంచాలని డిమాండ్‌చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బి.లక్ష్మయ్య, ఎన్ఎన్.రాజు, జిల్లా కమిటీ సభ్యులు కె.సునంద, వై.వజ్రయ్య, యండి.అంకుశావళి, శ్రీహరి, శ్రీరాములు, బానోతు వెంకన్న, సీనియర్ నాయకులు డి.నర్సింహారెడ్డి, కె.సంపత్, నాయకులు లక్ష్మణ్, కె.రాజయ్య, శివకుమార్, రాజేందర్, నరసింహానాయక్, వాసునాయక్, రమేష్, రవిశంకర్, మధు పాల్గొన్నారు.

## ఘనంగా కొమ్మూరి జన్మదిన వేడుకలు

*జనగామ టౌన్, జనవరి2 ప్రభాతవార్త :*



జనగామ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు జనగామ జిల్లా కాంగ్రెస్ పార్టీ రథసారధి కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి పుట్టిన రోజు వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా జనగామ జిల్లా కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు, నియోజకవర్గ కాంగ్రెస్‌పార్టీ ఇన్‌చార్జి కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి పాల్గొని కేక్ కట్‌చేశారు. అనంతరం జనగామ రైల్వేస్టేషన్ వద్ద కాంగ్రెస్‌పార్టీ నాయకులు చెంచారపు కరుణాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మహాఅన్నదాన కార్యక్రమంలో కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి పాల్గొని అన్నదానం కార్యక్రమాన్ని ప్రారంభించారు. అలాగే ధర్మకంచలోని కమిటీహాల్ వద్ద కాంగ్రెస్‌పార్టీ నాయకుల ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. జనగామ ప్రభుత్వ ఆస్పత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. అదేవిధంగా రాజరాజేశ్వరి వృద్ధాశ్రమంలో వృద్ధులకు సోషల్ మీడియా ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. మాజీ మున్సిపల్ చైర్మన్ వేమళ్ల సత్యనారాయణరెడ్డి, గోదల వంశీధర్‌రెడ్డి, పీసీసీ సభ్యులు చెంచారపు శ్రీనివాసరెడ్డి, పట్టణ అధ్యక్షుడు చెంచారపు బుచ్చిరెడ్డి, కౌన్సిలర్లు రామచంద్రం, వంగాల మల్లారెడ్డి కళ్యాణి, జిల్లా ఎస్సీసెల్ అధ్యక్షులు నల్ల శ్రీరాములు, భరత్‌రెడ్డి, మహేందర్‌రెడ్డి, రంగరాజు ప్రవీణ్, మహిళ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు బడికె ఇందిర, బనుక శివరాజ్‌యాదవ్, ఉడుత రవి, మేడ శ్రీనివాస్, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు బల్క శివరాజ్ ప్రకాష్, శ్రీను, అరవింద్, పాల్గొన్నారు.

## కొమ్మూరికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన గోదల వంశీధర్‌రెడ్డి

*జనగామ రూరల్,జనవరి2 ప్రభాతవార్త :*



జనగామ జిల్లా కాంగ్రెస్‌పార్టీ డీసీసీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి జన్మదినం సందర్భంగా జనగామ జిల్లా కాంగ్రెస్‌నాయకులు గోదల వంశీధర్‌రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. మంగళవారం కొమ్మూరి ప్రతాప్‌రెడ్డిని పార్టీ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాకప్పి జన్మదిన శుభాకాంక్షలు తెలియచేశారు.

## ఘనంగా శ్రీరామజన్మభూమి అక్షింతల శోభాయాత్ర

*కొడకండ్ల, జనవరి2 ప్రభాతవార్త :*

మండలకేంద్రంలోని శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయంలో మంగళవారం సిద్ధాంతి పాలకుర్తి గౌతమ్‌శర్మ, దక్షిణమూర్తిలా ఆధ్వర్యంలో జన్మభూమి అయోధ్యనుంచి వచ్చిన అక్షింతలను రామాలయం నుంచి ప్రత్యేక రథం ద్వారా వాడల ప్రతీ ఇంటికి చేరేలా శోభాయాత్రను నిర్వహించారు. స్థానిక సర్పంచ్ పసునూరి మధు మాట్లాడుతూ గ్రామంలోని ప్రజలు అత్యంత భక్తిశ్రద్ధలతో అక్షింతలు స్వీకరించి భక్తిశ్రద్ధలతో స్వామివారి కృపకు పాత్రులు కావాలన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక అయ్యప్ప మాల ధరించిన స్వాములు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. రామవరం భజన మండలిభక్తులు, స్థానిక భక్తమండలి సింగారపు చంద్రయ్య, అమరేందర్‌రెడ్డి భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## అర్హులందరూ ప్రజాపాలన దరఖాస్తు చేసుకోవాలి

### -ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి

*తరిగొప్పుల, జనవరి2 ప్రభాతవార్త :*



ఎన్నికల వరకే రాజకీయాలు చేయాలని తరువాత ప్రజా అభివృద్ధి కొరకే పాటుపడాలని ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి అన్నారు. మండలంలోని నర్సాపూర్ గ్రామంలో ప్రజాపాలన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అర్హులైన ప్రతీ ఒక్కరు ప్రభుత్వం నుంచి లబ్ధి పొందాలని ప్రజలు దరఖాస్తు చేసుకున్న ఫారంలో ఏవైనా తప్పులు ఉన్నా వాటిని అధికారులే సరిదిద్దాలని, ప్రతీ ఒక్కరు సంక్షేమపథకాలను సద్వినియోగ పర్చుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామసర్పంచ్ బెల్లంరాజు, ఎంపీపీ జొన్నగోని హరిత, ఎంపీటీసీ తుపాకుల మంగ, ఇన్‌చార్జి ఎంపీడీవో దేవేందర్‌రెడ్డి, స్పెషల్ ఆఫీసర్‌నర్సయ్య, ఎంపీవో మిస్బా ఆలం, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పింగిలి జగన్మోహన్‌రెడ్డి, వంగరామరాజు, ఎడెల్లి శ్రీనివాస్‌రెడ్డి, చిలువేరు లింగం, కుర్ర మల్లయ్య, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

## టీపీటీఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరణ

*పాలకుర్తి, జనవరి2 ప్రభాతవార్త :*



పాలకుర్తి మండల కేంద్రంలో 2024 సంవత్సర నూతన టీపీటీఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంఎన్ఓ నర్సయ్య హాజరై ఆవిష్కరించారు. అనంతరం జిల్లా ఉపాధ్యక్షుడు ఈ.అశోక్ మాట్లాడుతూ ఉపాధ్యాయులకు సంబంధించిన దీర్ఘకాలికంగా పెండింగ్‌లో ఉన్నటువంటి సమస్యల పరిష్కారానికై ఉపాధ్యాయ సంఘాలతో సమావేశం ఏర్పాటు చేయాలని, జీవో 317అమలు కారణంగా స్థానికత కోల్పోయిన ఉపాధ్యాయులు ఉద్యోగులను వారి సొంత జిల్లా జోన్లకు పంపించాలని, పెండింగ్‌లో ఉన్నటువంటి బకాయిలు చెల్లించాలని, రూ.398వేతనంతో స్పెషల్ టీచర్‌గా పనిచేసిన సర్వీస్కు నేషనల్ ఇంక్రిమెంట్లు ఇవ్వాలని, పండిట్ పీఈటీ అప్‌డేట్ సమ్యను పరిష్కరించాలని, పెండింగ్‌లో ఉన్న మూడు డీఏలు విడుదల చేయాలన్నారు. కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి వెంకటనర్సయ్య, అధ్యక్షులు వెంకటేశ్వర్లు, శేషు, ఇందిర, శాహేసుల్తానా, శ్రీనివాస్, ఎంఆర్సీ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రతీ ఇంటికి శ్రీరాము అక్షింతలు అందజేత

*దేవరుప్పుల, జనవరి2 ప్రభాతవార్త :*



దేవరుప్పుల మండలంలోని అన్ని గ్రామాలకు, తండాలకు అక్షింతలు చేరవేస్తున్నామని, దేవరుప్పుల మండలకేంద్రంలోని బస్టాప్ ఆవరణలో ఉన్న శ్రీ ఆంజనేయస్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం భక్తితో ప్రతీ ఒక్కరు అక్షింతలు స్వీకరించాలని తీర్థక్షేత్ర ట్రస్టు జిల్లా సంయోజక సభ్యుడు మంచాల రవీందర్ తెలిపారు. అనంతరం ప్రధాన చౌరస్తాలో ట్రస్టు సభ్యులు శ్రీరామాంజనేయ స్వామి భక్తులు అక్షింతలతో శోభాయాత్ర నిర్వహించారు. కార్యక్రమంలో సభ్యులు తొటకూరి పాండు, కృష్ణ, తంబాల వెంకటేశ్వర్లు శర్మ, దుబ్బ రాజశేఖర్‌గౌడ్, లేగ రామ్మోహన్‌రెడ్డి, పెదగాని సోమయ్య, గుండు సుధాకర్, ఏల అనిల్‌కుమార్, పులిగిల్ల ఎల్లయ్య, మడికొండ కర్ణాకర్, లక్ష్మణ్, రామలింగేశ్వర్ పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఆర్థికసాయం

*దేవరుప్పుల, జనవరి2 ప్రభాతవార్త :*

దేవరుప్పుల మండలం ధర్మాపురం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నాయకుడు బొబ్బల కొండయ్య తల్లి మూడురోజుల క్రితం మరణించగా మంగళవారం దేవరుప్పుల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పెద్ది కృష్ణమూర్తిగౌడ్ వారి ఇంటికి వెళ్లి కొండయ్యను, రవిని పరామర్శించి ఆర్థికసాయం అందచేశారు. ఈ కార్యక్రమంలో మండల ఎస్టీసెల్ అధ్యక్షుడు భూక్య సజ్జన్‌నాయక్, ధర్మాపురం గ్రామపార్టీ అధ్యక్షుడు సంఘీకుమార్, సీనియర్ నాయకులు సోమనర్సయ్య, మాసంపల్లి మహేందర్‌రెడ్డి, రాజుల రమేష్, మండల యూత్ అధ్యక్షుడు ఉప్పుల అనిల్, యూత్‌నాయకులు ఉప్పుల ప్రకాష్, కొంగరి ఉమేష్, ధర్మాపురం గ్రామ నాయకులు రుద్రోజు చారి, నర్ర సోమయ్య, ఏదుల ఉప్పలయ్య, ఎడెల్లి యాకయ్య, కన్నెబోయిన అంజయ్య, పులిగిల్ల శోభన్, సోషల్‌మీడియా పట్టణ అధ్యక్షుడు రెడ్డిరాజుల ఎల్లప్ప పాల్గొన్నారు.



# ఇంటింటికి అయోధ్య రామయ్య అక్షింతలు

నల్లబెల్లి, జనవరి 2, ప్రభాతవార్త
అయోధ్య రామయ్య పరమపవిత్ర అక్షింతలు ఇంటింటికి పంపిణీ కార్యక్రమం భాగంగా నల్లబెల్లి మండలంలోని దస్తగిరి పల్లె గ్రామంలో ఘనంగా ప్రారంభించారు. శ్రీరామజన్మభూమి తీర్థ క్షేత్రట్రస్ట్ మండల బాధ్యులు, మార్త మార్కొం డేయ అన్నారు. శ్రీరామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్ ద్వారా అయోధ్య నుండి వచ్చిన అక్షింతలకు చిత్రపటాలకు కరపత్రాలకు గ్రామంలోని హనుమాన్ దేవాలయంలో గ్రామస్తులు ఆధ్వ ర్యంలో పూజలు నిర్వహించి అనంతరం ఇంటింటికి అక్షింతల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మార్త మార్కండేయ మాట్లాడుతూ భారతదేశంలో ఉన్న హిందువులు గత 500 సంవత్సరాల క్రితం నుండి కలలుగంటున్న వంటి అయోధ్యలో శ్రీరాముల వారి గుడి ఈ నెల 22వ తేదిన ప్రారంభమవ్వడం శుభపరిణామం అని భారతదేశ ప్రజలు కలలుగా ఉన్నటువంటి శ్రీరాముల వారి గుడి దేశంలో ఉన్నటువంటి ప్రజలందరు భక్తిశ్రద్దలతో పూజలతో ఒక పండుగ వాతావరణంగా ప్రతి భారతీయుడు ఆరోజున ఆ మహా ఘట్టాన్ని వీక్షించాలన్నారు. జనవరి 1 నుండి 15 వరకు మండలంలో ప్రతి ఇంటికి అక్షింతలు అందించడం జరుగుతుందని తెలిపారు. జనవరి 22న అయోధ్యలో బాలరాముల వారి విగ్రహ ప్రాణ ప్రతిష్ట ఆరోజు ప్రతి ఇంట్లో దీపావళి పండగలు జరుపుకోవాలని సాయంత్రం సూర్యుడు అస్తమించిన తర్వాత



తమ ఇంటి ముందు ఐదు దీపాలు వెలిగించాలని కోరారు. కార్యక్రమం అనంతరం గ్రామస్తుల సాయంతో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దస్తగిరిపల్లె గ్రామానికి చెందిన హనుమాన్ గురుస్వామి, పుట్టపాక రవి, పెండ్యాల రాజు, దేవేందర్, రాజు, శ్రీను, ఎల్లబోయిన శ్రీను గ్రామస్తులు, ట్రస్ట్ సభ్యులు పాల్గొన్నారు.

# నర్సంపేట మున్సిపల్ చైర్మన్‌పై అవిశ్వాసం

### కలెక్టర్‌కు నోటీసులు ఇచ్చిన కౌన్సిలర్లు

నర్సంపేట, జనవరి 2, ప్రభాతవార్త
నర్సంపేట మున్సిపల్ చైర్మన్ గుంటి రజిని కిషన్‌పై అవిశ్వాసం పెట్టేందుకు బిఆర్ఎస్ పార్టీకి చెందిన మెజార్టీ కౌన్సిలర్లు మంగళవారం జిల్లాకలెక్టర్ కార్యాలయంలో నోటీసులు అందజేశారు. గత కొంత కాలం నుంచి మున్సిపల్ చైర్మన్‌పై అవిశ్వాసం పెట్టేందుకు కౌన్సిలర్లు పలుమార్లు రహస్య సమావేశాలు నిర్వహించారు. అసెంబ్లీ ఎన్నికల్లో నర్సంపేట పట్టణంలో బిఆర్ఎస్ పార్టీకి భారీ తక్కువ ఓట్లు వచ్చాయనే నెపంతో ఇందుకు కారణం చైర్మన్ అంటూ తోటి కౌన్సిలర్లు, చైర్మన్‌ను బాధ్యురాలిని చేశారు.



ఎమ్మెల్యే అభ్యర్థి పెద్ది సుదర్శన్‌రెడ్డి ఓటమికి నైతిక బాధ్యత వహిస్తూ చైర్మన్ తన పదవికి రాజీనామా చేయాలని ఒత్తిడి తెచ్చారు. మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి అవిశ్వాసం పెట్టొద్దని సద్ది చెప్పారు. అయినప్పటికి మెజార్టీ కౌన్సిలర్లు పెద్ది సుదర్శన్‌రెడ్డి ఖాతరు చేయకుండా ఎట్టకేలకు అవిశ్వాసం పెట్టేందుకు రంగం సిద్ధం చేసుకున్నారు. మున్సిపాలిటీలో 24మంది కౌన్సిలర్లు ఉండగా ఇందులో 18 మంది బిఆర్ఎస్ పార్టీకి చెందిన వారు కాగా ఆరుగురు కాంగ్రెస్ కౌన్సిలర్లు ఉన్నారు. అవిశ్వాసం నోటీసు ఇచ్చిన వారిలో 12మంది కౌన్సిలర్లు ఉన్నారు. ఇదిలా ఉండగా చైర్మన్ తన బలాన్ని నిరూపించుకునే అంశంపై అధికారులు, తేదిని నిర్ణయించాల్సి ఉంది. ఎట్టకేలకు ఇంతకాలం తమ మనసులో ఉన్న అవిశ్వాసం అంశాన్ని ఎట్టకేలకు కౌన్సిలర్లు బహిర్గతం చేశారు.

# గీతాంజలి పాఠశాలలో జిల్లా స్థాయి నవోదయ టాలెంట్ టెస్ట్



నర్సంపేట, జనవరి 2, ప్రభాతవార్త
గీతాంజలి డీజీ స్కూల్‌లో ఈ నెల 7న ఉమ్మడి వరంగల్ జిల్లా స్థాయి నవోదయ టాలెంట్ టెస్ట్‌ను నిర్వహించనున్నట్లు గీతాంజలి విద్యాసంస్థల చైర్మన్ సుబ్బారావు తెలిపారు. మంగళవారం పాఠశాలలో ఇందుకు సంబంధించిన కరపత్రాన్ని విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 7న ఉదయం 10గంటల నుంచి 12 గంటల వరకు పరీక్ష నిర్వహిస్తామని ప్రస్తుతం ఐదో తరగతి చదువుతూ జవహర్ నవోదయ విద్యాలం 6వ ప్రవేశపరీక్ష కోసం సిద్ధమవుతున్న విద్యార్థులలో ఉండే భయాన్ని తొలగించి ఈ పరీక్ష పట్ల అవగాహన కల్పించాలనే లక్ష్యంతో ఈ టెస్టులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ పరీక్ష నవోదయలో సీటు సాధించేందుకు ఎంతో దోహదపడుతుందన్నారు. ఇందుకోసం పరీక్షల్లో పాల్గొని ప్రతిభ కనబర్చిన విద్యార్థుల్లో మొదటి ర్యాంకు పొందిన వారికి రూపాయలు 10వేలు ప్రైజ్ మనీ, రెండో ర్యాంకు సాధించిన వారికి రూపాయలు 2వేలు, మూడు ర్యాంకు పొందిన వారికి రూపాయలు 1000 ప్రైజ్ మనీ ఇవ్వనున్నట్లు తెలిపారు. ఆసక్తి గల విద్యార్థులు ఈ నెల 5లోపు తమ పేరు నమోదు చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో హైస్కూల్ ప్రిన్సిపాల్ కే.ప్రవీణ్‌కుమార్, ప్రైమరి స్కూల్ ప్రధానోపాధ్యాయురాలు జీ.సౌజన్యరావు, ఉపాధ్యాయురాలు పాల్గొన్నారు.

## అమీనాబాద్ గుడికి చేరుకున్న రాముని అక్షితలు



చెన్నారావుపేట, జనవరి 2, ప్రభాతవార్త
అయోధ్యలోని రాముడి అక్షితలు మండలంలోని అమీనాబాద్ గ్రామానికి మంగళవారం చేరుకున్నాయి. రామ మందిరంలో ఈ నెల 22న విగ్రహ ప్రతిష్టాపన చేయనున్నారు. ఈ మేరకు అట్టి దేవుడి అక్షితలను ఊరూరా భక్తులకు అందిస్తున్నారు. ఇందులో భాగంగానే వచ్చినటువంటి శ్రీరాముడి అక్షితలను గ్రామ సర్పంచ్ సిద్దెన రమేష్ ఆధ్వర్యంలో గుడికి గ్రామస్తుల సమక్షంలో గుడికి తరలించారు. పూజారుల ఆధ్వర్యంలో అట్టి అక్షితలను గ్రామస్తులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు, భక్తులు, స్థానికులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ కార్యకర్త మృతి పట్ల నాయకుల విచారం

చెన్నారావుపేట, జనవరి 2, ప్రభాతవార్త
మండలంలోని ఎల్లాయి గూడెం గ్రామంలో కాంగ్రెస్ కార్యకర్త మృతిపట్ల ఆ పార్టీ నాయకులు విచారం వ్యక్తం చేశారు. గ్రామానికి చెందిన కాంగ్రెస్ కార్యకర్త బాషబోయిన ఉపేందర్



అనారోగ్యంతో మృతిచెందారు. ఈ మేరకు విషయం తెలుసుకున్న కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు గోపాల్‌నాయక్ గ్రామానికి చేరుకొని ఉపేందర్ మృతదేహంపై పూలమాల వేసి సంతాపం ప్రకటించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన వెంట కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు జినుకల కనుకమల్లు, ఎంపిటిసి రమాబాయి, మహబూబొసింగ్, శ్రావణ్‌కుమార్, ఈశ్వర్, బిక్షపతి, లక్క విజయ్, చక్రపాణి, ఐలు మల్లు, తదితరులు ఉన్నారు.




## అక్రమ నిర్మాణం చేపడుతున్న వారిపై కేసు నమోదు చేయాలి



నెక్కొండ, జనవరి 2, ప్రభాతవార్త
అక్రమ నిర్మాణం చేపడుతున్న వారిపై కేసు నమోదు చేయాలని తెలంగాణ మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర కన్వీనర్ ఈదునూరి యాకయ్య అన్నారు. అంబేద్కర్ యువజన సంఘం జిల్లా కార్యదర్శి ఈదునూరి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో స్థానిక తాసీల్దార్ రాజ్‌కుమార్‌కి దళిత సంఘాల రాష్ట్ర జిల్లా మండల కమిటీల తరపున మెమోరాంలో ఇవ్వడం జరిగింది. ఎసక్స్ హాస్టల్ యొక్క ప్రహరీ గోడను చల్ల గోదాముల యజమాని చల్ల శ్రీనివాస్ రెడ్డి పొక్లెన్ ప్రహరీ గోడను కూల్చి లోన ఉన్న చెట్లను నరికి స్థలాన్ని ఆక్రమించడంలో భాగంగా కందకం తీసి తనకు అనుకూలంగా నిర్మాణం చేపడుతున్నాడు. ఇట్టి ఎస్సీ హాస్టలకు సంబంధించిన వసతి గృహం యొక్క స్థలాన్ని ఆక్రమించుకోవడమే కాకుండా అక్రమ నిర్మాణం చేపడుతున్న చల్లా గోదాముల యజమానిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం క్రింద కేసు నమోదు చేసి ప్రభుత్వం దళితుల ఆస్తులు ధ్వంసం చేసిన వారిపై చట్టరిత్యా చర్యలు తీసుకొని అట్టి వసతి గృహం స్థలాన్ని రక్షించాలని కోరారు. ఇట్టి విషయంపై ప్రజా సంఘాల ఆధ్వర్యంలో హాస్టల్ యొక్క స్థలాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ మాదిగ హక్కుల దండోరా జిల్లా ఉపాధ్యక్షులు జంజల యాకయ్య, అంబేద్కర్ యువజన సంఘం సీనియర్ నాయకులు కందిక వెంకటయ్య, ఈదునూరి రామ్‌చందర్, తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి మ్యాథమెటిక్స్ టాలెంట్ టెస్ట్ పోటీలకు సూరిపల్లి హైస్కూల్ విద్యార్థి



నెక్కొండ, జనవరి 2, ప్రభాతవార్త
తెలంగాణ గణితఫోరం ఆధ్వర్యంలో నర్సంపేట బాయ్స్ హైస్కూల్‌లో డిసెంబర్ 29వ తేదిన జరిగిన వరంగల్ జిల్లా స్థాయి పదో తరగతి విద్యార్థులకు నిర్వహించిన గణిత టాలెంట్ టెస్ట్‌లో సూరిపల్లిలో ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న చల్లా యశ్వంత్ తృతీయ స్థానం సాధించి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల గెజిటెడ్ హెడ్మాస్టర్ బత్తుల పరమేశ్వర్ తెలిపారు. రాష్ట్ర స్థాయి మ్యాథమెటిక్స్ టాలెంట్ టెస్ట్ పోటీలకు ఎంపికైన యశ్వంత్‌ను గణిత శాస్త్ర ఉపాధ్యాయుడు రవీందర్‌ని నెక్కొండ మండల విద్యాశాఖ అధికారి వనమాల-రత్నమాల పాఠశాల గెజిటెడ్ హెడ్మాస్టర్ బత్తుల పరమేశ్వర్ గ్రామ సర్పంచ్ సింగారపు గీత భాస్కర్, గ్రామ ఎంపిటిసి మాదాటి శారద శ్రీనివాస్, పాఠశాల ఎస్ఎంసి చైర్మన్ పరకాల వెంకటమల్లు, పాఠశాల ఉపాధ్యాయ బృందం అభినందించారు. యశ్వంత్‌కు ప్రత్యేకమైన శిక్షణ ఇచ్చిన శ్రీనివాస్, ఫిజికల్ సైన్స్ ఉపాధ్యాయుని పాఠశాల గెజిటెడ్ హెడ్మాస్టర్ బత్తుల పరమేశ్వర్ ప్రత్యేకంగా శాలువాతో సన్మానించి అభినందించారు.

జయశంకర్ వార్త
భూపాలపల్లి, కాటారం, ఏటూర్‌నాగారం, ములుగు

# భూపాలపల్లిని అన్ని విధాల అభివృద్ధి చేయడమే లక్ష్యం

భూపాలపల్లి, డిసెంబర్02, ప్రభాతవార్త

భూపాలపల్లి నియోజక వర్గంను అన్ని విధాలుగా అభివృద్ధి చేయటమే ప్రధాన లక్ష్యమని, పేదలందరికి సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తామని ఎంఎల్ఎ గండ్ర సత్యనారాయణరావు అన్నారు. భూపాలపల్లి మున్సిపాలిటి పరిధిలోని సెగ్గెంపల్లి, చిట్యాల మండలంలోని చల్లగరిగ గ్రామాల్లో మంగళవారం నిర్వహించిన ప్రజాపాలన కార్యక్రమంలో పాల్గొన్న ఎంఎల్ఎ గండ్ర సత్యనారాయణరావు లబ్దిదారులకు ఆరు గ్యారంటీల పథకాల దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎన్నికల ముందు హామీ ఇచ్చిన మేరకు కాంగ్రెస్ ప్రభుత్వం వాటిని నెరవేర్చటం కోసం ముందుకు సాగుతుందన్నారు. ఆరు గ్యారంటీల పథకంలో భాగంగా ఇప్పటికే మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, ఆరోగ్యశ్రీని 10 లక్షల రూపాయలకు పెంచటం జరిగిందన్నారు. అదే విధంగా మిగతా



పథకాలను అమలు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రజాపాలన ద్వారా ప్రజల నుండి దరకాస్తులను స్వీకరిస్తుందన్నారు. రానున్న రోజులలో వికలాంగులకు 6 వేలు, మహిళలకు 2500, రైతుబందు 15వేలు అందించటం జరుగుతుందన్నారు. ధరణిని రద్దు చేసి భూమాత అందుబాటులోకి తీసుకురావటం జరుగుతుందని, ప్రభుత్వ ఆసుపత్రులలో నెలకొన్న సమస్యలను పరిష్కరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ వెంకటేశ్వర్లు, జడ్పీ సీఈఓ విజయలక్ష్మి, చైర్ పర్సన్ సెగ్గెం వెంకటరాణిసిద్ధు, కౌన్సిలర్లు చల్ల రేణుక, ముంజాల రవీందర్, దాట్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## పార్లమెంట్‌లో మహిళా బిల్లును ప్రవేశ పెట్టాలి

**- బీసీ బహుజన సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు విజయకుమార్**

భూపాలపల్లి రూరల్, జనవరి 2 ప్రభాతవార్త:



పార్లమెంట్‌లో మహిళా బిల్లును ప్రవేశ పెట్టాలని బీసీ బహుజన సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ప్రతాపగిరి విజయకుమార్ అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలో జరిగిన సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడారు. దేశ జనాభాలలోని సగభాగం ఉన్న మహిళలకు విద్యా, ఉద్యోగం, ఉపాధి, ఆర్థిక రాజకీయ రంగాల్లో అభివృద్ధి సాధించడం లేదన్నారు. మహిళకు ప్రత్యేక మహిళా బిల్లు, రిజర్వేషన్ కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సింగారం రవి, చందా ప్రసాద్, దొడ్డిపాటి శేఖర్, బరకం రాంమోహన్, పైడిపాల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్బాటాలు తప్ప...ఆస్తులు సృష్టించలేదు

**ప్రభుత్వం పావల పైసల**

**సాయం చేయలేదు**

**ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు**

మొగుళ్ళపల్లి,జనవరి2,ప్రభాతవార్త :



గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఆర్బాటాలు చేసిందే తప్ప...ఆస్తులు సృష్టించలేదని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు.మంగళవారం మండలంలోని ఆకినపల్లి గ్రామంలో నిర్వహించిన ప్రజాపాలన గ్రామసభలో పాల్గొన్నారు.అనంతరం కళ్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడతూ..రైతులు ఆరుగాలం కష్టించి పండించిన పంటకు అడ్డంకులు లేకుండా ఆఖరి గింజ వరకు ప్రభుత్వం పంటను కొనుగోలు చేస్తుందన్నారు.ప్రకృతి సృష్టించిన ప్రళయానికి పంటలు దెబ్బతింటే, ప్రభుత్వం పావల పైసల సాహయం రైతులకు చేయలేదన్నారు. ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు.గత బిఆర్ఎస్ ప్రభుత్వం 6లక్షల80 వేల కోట్లు అప్పులు చేసి రాష్ట్రాన్ని సర్వనాశనం చేసిందన్నారు.నియోజక వర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి అగ్రగామిగా నిలపడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు,మండల స్పెషల్ ఆఫీసర్ సునిత,తహసిల్దార్ సునిత,ఎంపిడివొ కృష్ణవేణి,ఆర్.ఐ సురేందర్ రెడ్డి,స్దానిక సర్పంచ్ వనమాల,ఎంపిటిసి రాజేశ్వరి,కెసిఆర్ ట్రస్ట్ అధ్యక్షుడు కటంగూరి రాం నరసింహా రెడ్డి,మాజీ పిఏసిఎస్ చైర్మన్ పోలినేని లింగరావు,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బండి సుదర్శన్ గౌడ్,మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ సర్పంచ్ మంద రవిదర్ గౌడ్,తక్కళ్ళపల్లి రాజు,ఎర్రబెల్లి పున్నం చందర్ రావు,మహ్మద్ రఫి,మేడిశెట్టి మొగిళి,క్యాతరాజ్ రమేశ్,వివిద గ్రామాల నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

## పర్యావరణ బాటసారికి ఘనస్వాగతం పలికిన ప్రజలు

పాలకుర్తి, జనవరి2 ప్రభాతవార్త :



అతి చిన్న వయసులో దేశంలో పర్యావరణ పరిరక్షణకై ప్రజలు ప్రజాసంఘాలు స్వచ్ఛంద సంస్థల బాధ్యతలను గుర్తించడం కోసం 21ఏళ్ల చిరుప్రాయంలోనే భారతదేశం ఎల్లలు దాటుతూ ఇప్పటికే దేశవ్యాప్తగా 18రాష్ట్రాలగుండా పాలకుర్తికి సైకిల్‌మీద ప్రయాణం చేసిన హర్యాన రాష్ట్రానికి చెందిన అజయ్‌కుమార్ యాత్రి అనే యువకుడు పర్యావరణ పరిరక్షణ కాపాడాలని గతసంవత్సరం డిసెంబరు 10న బయలుదేరిన బాటసారికి పాలకుర్తి చౌరస్తాలో ప్రజలు ఘనంగా స్వాగతం పలికారు. బహుజన కులాల ఐక్యవేదిక ఇతర ప్రజాసంఘాల ఆధ్వర్యంలో స్థానిక ప్రజాప్రతినిధులు మంచుప్పుల సర్పంచ్, ముత్తారం ఎంపీటీసీ, పాలకుర్తి ఉపసర్పంచ్ బొమ్మగాని కొమురయ్య, బొమ్మగాని మానస,భాస్కర్, తరాల చంద్రబాబు, సీనియర్ వార్డుసభ్యులు గాదెపాక ఎల్లయ్య, శివరాత్రి కొమురయ్య, దుంపలసంపత్, నందాల ఉమాకర్ తదితరులు అజయ్‌కుమార్‌ను పూలమాలతో ఘనంగా సన్మానించి శాలువాలతో సత్కరించారు.

## ఆటోను ఢీకొట్టిన కారు.. పలువురికి స్వల్పగాయాలు

చిల్పూర్, జనవరి2 ప్రభాతవార్త :



ఆటోను కారు ఢీకొట్టిన సంఘటనలో పలువురు స్వల్పంగా గాయపడిన సంఘటన చిన్నపెండ్యాల రహదారిపై మంగళవారం జరిగింది. సంఘటన వివరాలు ఎస్ఐ వినోద్‌కుమార్ తెలిపిన ప్రకారం.. చిల్పూర్ మండలం చిన్నపెండ్యాల రహదారిపై ఘన్‌పూర్ నుంచి వరంగల్ వైపు వెళ్లుతున్న ఆటోను షిఫ్ట్ డిజైర్ కారు వెనుక భాగాన ఢీకొందన్నారు. ఈ సంఘటనలో ఆటోలో ప్రయాణిస్తున్న ముగ్గురు ప్రయాణికులకు స్వల్పగాయాలు అయ్యాయని కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## కొమ్మూరి జన్మదిన వేడుకలు


తరిగొప్పుల, జనవరి2 ప్రభాతవార్త :

కాంగ్రెస్‌పార్టీ జిల్లా అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డిజన్మదిన వేడుకలను మండలకేంద్రంలో కాంగ్రెస్‌పార్టీ మండల అధ్యక్షుడు చిలువేరు సంపత్ ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా కేక్ కట్‌చేసి పండ్లు పంపిణీ చేశారు. అనంతరం సంపత్ మాట్లాడుతూ ప్రజలకు ఎల్లప్పుడు సేవ చేయాలని పరితపిస్తూ నియోజకవర్గ అభివృద్ధికోసం పాటుపడుతూ ఈ ప్రాంతం సస్యశ్యామలం కావడానికి ప్రతాప్‌రెడ్డి చేసిన కృషి ప్రజలు మరిచిపోరని ఆయన కొనియాడారు. కార్యక్రమంలో మండల కోఆర్డినేటర్ వగలబోయిన యాదగిరి, దామెర లూకా, యూత్ అధ్యక్షుడు శ్రావణ్‌రెడ్డి, బ్యాంగి శివకుమార్, గోరంతల వీరన్న, పలుచని రమేష్, ఎద్ల నవీన్, ఏరుపూరి అంజయ్య, పందుగ కనకయ్య, పోషిరెడ్డి, దామెర తామస్, సృజన్, విజయ్, దాస్, మహేందర్, వెంకటేశ్, కనకయ్య పాల్గొన్నారు.



## ఘనంగా పొదెం పుట్టిన రోజు వేడుకలు

పినపాక, జనవరి 02, ప్రభాతవార్త



కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, మాజీ శాసన సభ్యులు పొదెం వీరయ్య పుట్టిన రోజు వేడుకలను మండల కాంగ్రెస్ నాయకులు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఇ.బయ్యారం క్రాస్‌రోడ్డులోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండలాధ్యక్షులు గొడిశాల రామనాథం ఆధ్వర్యంలో కార్యకర్తలు, నాయకులతో కలిసి పుట్టిన రోజు వేడుకలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పొదెం వీరయ్య కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కేక్ కట్ చేసి కార్యకర్తలు సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎండి.బషీరుద్దీన్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఉడుముల రవీందర్ రెడ్డి, వారా శంకర్, యాలం బుచ్చిబాబు, కొండేరు సంపత్, కొండేరు పుల్లయ్య, వీర ముష్టి నర్సింహారావు, గంగిరెడ్డి సంజీవరెడ్డి, వెన్నెల ఈశ్వరయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఆశాభవన్ అనాథాశ్రమంలో సబ్‌రిజిస్టర్ తస్లీమా జన్మదిన వేడుకలు

మహబూబాబాద్,జనవరి2,(ప్రభాతవార్త)
మహబూబాబాద్ సబ్ రిజిస్టర్ మహ్మద్ తస్లీమా జన్మదిన వేడుకలను మంగళవారం ఆశాభవన్ అనాథ ఆశ్రమంలో పిల్లలతో జరుపుకున్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు పద్మం ప్రవీణ్‌కుమార్ ఆధ్వర్యంలో జరిగిన వేడుకల్లో సబ్‌రిజిస్టర్ తస్లీమా అనాథ ఆశ్రమంలో పిల్లల మధ్య కేక్ కట్‌చేశారు. అనంతరం పిల్లలకు అవసరమయ్యే నిత్యవసర సరుకులతో పాటు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అనాథ పిల్లల మధ్య జన్మదిన వేడుకలను జరుపుకోవడం సంతోషంగా ఉందన్నారు. అనాథ పిల్లలకు



అనాథ అనే లోటు లేకుండా వారి మధ్య జరుపుకున్నానని అన్నారు. నా జన్మదిన వేడుకలను అనాథ పిల్లల మధ్యలో జరిపిన పద్మం ప్రవీణ్‌కుమార్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నానన్నారు. అదేవిధంగా పద్మం ప్రవీణ్ మాట్లాడుతూ నా సొదరితో సమానమైన మహబూబాబాద్ సబ్‌రిజిస్టర్ మహ్మద్ తస్లీమాకు జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ ఆమె ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్ల ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని భగవంతున్ని, అల్లాను, జీసస్‌ను వేడుకున్నట్లు తెలిపారు. వారి మంచి మనసుతో వారి తండ్రి పేరుతో స్వచ్ఛంద సంస్థను ఏర్పాటు చేసి ఎన్నో సేవా కార్యక్రమాలు చేసిన మహోన్నత వ్యక్తి అని కొనియాడారు. ఎవరికి ఏ ఆపద వచ్చినా నేనున్నానని భరోసా ఇస్తూ అండదండగా నిలుస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆశ్రమ నిర్వహకులు, పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

-----



మహబూబాబాద్ వార్త
మహబూబాబాద్, తొర్రూరు

## కలెక్టర్‌ను కలిసిన మాజీ గ్రంథాలయ చైర్మన్



మహబూబాబాద్, (ప్రభాతవార్త)
మహబూబాబాద్ జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ గుడిపూడి నవీన్‌రావు నూతన సంవత్సరం సందర్భంగా మంగళవారం జిల్లా కలెక్టర్ శశాంకను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సత్కరించారు. అనంతరం నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

# అక్రమ వెంచర్లపై చర్యలు చేపట్టాలి

గార్ల, జనవరి2 (ప్రభాతవార్త):
ఏజన్సీ ప్రాంతమైన గ్రామపంచాయితీలో గ్రామకంఠం భూములను అక్రమంగా ఆక్రమించి వెంచర్లుగా చేసి అమ్మకదార్లపై చర్యలు చేపట్టాలని సిపిఐ రాష్ట్రసమితి సభ్యులు కట్టెబోయిన శ్రీనివాస్ డిమాండ్ చేశారు. అక్రమవెంచర్లపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ మంగళవారం మండల పార్టీ ఆధ్వర్యంలో స్థానిక తహశీల్దార్ కార్యాలయం ఎదుట దర్నాకార్యక్రమం చేపట్టారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతు ఏజన్సీ ప్రాంతంలో వెంచర్లు చేసి అమ్మకాలు చేపట్టడం నిబంధనలకు విరుద్ధమన్నారు. ఏజన్సీ ప్రాంతంలో అక్రమవెంచర్లను వెంటనే రద్దుచేసే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. తక్షణమే ఆక్రమణకు గురైన గ్రామకంఠం భూములను ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలని, లేని యెడలా పార్టీ ఆధ్వర్యంలో ఎర్రజెండాలు పెట్టి పేదప్రజలకు పంచుతామని ఆయన హెచ్చరించారు. అనంతరం తహశీల్దార్



కార్యాలయంలో వినతి పత్రం అందించారు. ఈకార్యక్రమంలో సిపిఐపార్టీ మండల కార్యదర్శి జంపాల వెంకన్న, పోతుల నర్సింహారావు, నాయకులు పల్లాకోటి, దూపాటి జనార్దన్, మాగం లోకేష్, చిటాకుల రాములు, మాగంల రంగయ్య, గుగులోత్ నక్రు, యశ్వంత్, తదితరులున్నారు.

## పదవి విరమణ ఉద్యోగానికే గాని ఉద్యమానికి కాదు



మహబూబాబాద్,జనవరి2,(ప్రభాతవార్త)
పదవి విరమణ ఉద్యోగానికిఉంటుంది గాని ఉద్యమానికి కాదు అని సిపియం కేంద్రకమిటీ సభ్యుడు జి.నాగయ్య అన్నారు. మంగళవారం సాధుల శ్రీనివాస్ అధ్యక్షత జరిగిన రైల్వే ఉద్యోగి, కార్మిక నాయకుడు గుండా వెంకటేశ్వర్లు పదవి విరమణ సభకు హాజరైె ఆయన మాట్లాడుతూ వెంకటేశ్వర్లు చిన్ననాటి నుండి కమ్యూనిస్టు, మార్క్సిస్టు పార్టీ పట్ల ఆకర్షితులై ప్రజా ఉద్యమ కార్యక్రమాల్లో పాల్గొన్నారని పార్టీ అభివృద్ధి కోసం పాటుపడ్డారన్నారు. ఇటు ఉద్యోగాన్ని, అటు ఉద్యమాన్ని రెండు కళ్లల కాపాడుకుంటూ ముందుకు సాగారని తెలిపారు. భవిష్యత్తులో తన పూర్తికాలం సిపియం పార్టీకి కేటాయించాలని కోరారు. అనంతరం గుండా వెంకటేశ్వర్లు-ఉపేంద్ర దంపతులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సిపియం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జి.రాములు, నాయకులు సూర్నపు సోమయ్య, ఆకుల రాజు, సమ్మెట రాజమౌళి, సామ మల్లారెడ్డి, దాశయ్య, జగదీష్, గునిగంటి రాజన్న, కోటయ్య, ప్రమీల, మహేష్, భాగ్యమ్మ, వెంకన్న, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# అన్నివర్గాలకు సమన్యాయం కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సాధ్యం

గార్ల, జనవరి2 (ప్రభాతవార్త):
బడుగు, బలహీన వర్గాలతో పాటు అన్ని వర్గాల ప్రజలకు సమన్యాయంగా అభివృద్ది జరిగేది కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సాధ్యమని జడ్పిటిసి జాటోత్ ఝాన్సి లక్ష్మీ, మేజర్‌పంచాయితీ సర్పంచ్ అజ్మీర బన్సీలాల్, సొసైటి చైర్మన్ వడ్లమూడి దుర్గాప్రసాద్ అన్నారు. తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన గ్యారంటీ పథకాలు ప్రజాపాలనలో భాగంగా స్థానిక పంచాయితీ కార్యాలయ ఆవరణంలో ఏర్పాటు చేసిన గ్రామసభలో నాలుగు గ్యారంటీ పథకాలకు అర్హులైన లబ్దిదారుల నుండి ధరఖాస్తుల ప్రారంభించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతు అన్నివర్గాల



ప్రజలు సమన్యాయంగా లబ్దిపొందాలనే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తుందని, లబ్దిదారులు ప్రతి ఒక్కరు ధరఖాస్తులు చేసుకొని లబ్దిపొందాలని కోరారు. ప్రజలకు ఇచ్చిన ఆరుగ్యారంటీ పథకాలలో నాలుగు గ్యారంటీ పథకాలను అమలుకు ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని, ప్రజలకు ఇచ్చిన ప్రతిఒక్క హామీని ఖచ్చితంగా అమలు చేసి అభివృద్ధికి పాటుపడుతుందన్నారు. ధరఖాస్తుల పట్ల ప్రజల సందేహాలను తీర్చాలని, లబ్దిదారులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, అర్హులైన ప్రతి ఒక్కరు పథకాలు సద్వినియోగం చేసుకొనేలా అధికారులు కృషి చేయాలన్నారు. ఈకార్యక్రమంలో ఉపసర్పంచ్ కందునూరి ఉమామహేశ్వరావు, ఎంపిడిఓ రవీందర్, ఎంపిఓ రజని, మండల వ్యవసాయ అధికారి కావటి రామారావు, వార్డుసభ్యులు శ్రీనివాస్, కార్యదర్శి కుమారస్వామి, నాయకులు గుగులోత్ శ్రీనివాస్, అధికారులు, ధరఖాస్తుదారులు, తదితరులున్నారు.

## అనాథ శరణాలయంలో జన్మదిన వేడుకలు



మహబూబాబాద్ నెహ్రూసెంటర్,జనవరి2,(ప్రభాతవార్త)
మహబూబాబాద్ లోని ఆశాభవన్ అనాథ ఆశ్రమంలో మంగళవారం పట్టణానికి చెందిన సుధీర్-శ్వేత దంపతులు జన్మదిన వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. పిల్లల మధ్య కేక్ కట్‌చేసి సంబరాలు చేసుకున్నారు. అనంతరం అనాథ పిల్లలకు భోజనాలు ఏర్పాటు చేశారు. బహుమతులు అందజేశారు. ప్రతి సంవత్సరం తమ కుటుంబంలో ఏ చిన్న శుభకార్యమైనా అనాథశరణాలయంలో జరుపుకోవడం ఆనవాయితీగా ఉందని అన్నారు. ప్రతి ఒక్కరు సేవా కార్యక్రమాల్లో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆశ్రమనిర్వాహకులు విజయ్‌కుమార్, శశిధరాచారి, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

## కొనసాగుతున్న ప్రజాపాలన దరఖాస్తుల స్వీకరణ

కురవి,జనవరి2,(ప్రభాతవార్త)
రాష్ట్రప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ప్రజాపాలన కార్యక్రమం నాల్గొవ రోజు విజయవంతంగా కొనసాగుతుంది. ఇందులో భాగంగా మంగళవారం కురవి మండలకేంద్రంలో ప్రజా పాలన కార్యక్రమాన్ని నిర్వహించి ప్రజల నుండి ధరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా తహశీల్దారు మాట్లాడుతూ ప్రజలు ఎలాంటి ఆందోళన చెందవద్దని ఈ నెల 6వరకు ధరఖాస్తులను స్వీకరిస్తామన్నారు. అభయహస్తం ధరఖాస్తుల్లో ఎలాంటి తప్పిదాలు చేయరాదని సూచించారు. మధ్య దళారుల ద్వారా జీరాక్స్ ధరఖాస్తులను తీసుకోవద్దని ప్రభుత్వం అందిస్తున్న ధరఖాస్తులను తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు రాజేందర్‌కుమార్, నాయకులు ఎర్ర నాగేశ్వర్‌రావు, మేక దామోదర్‌రెడ్డి, బుక్క నాగరాజు, కామిండ్ల వీరన్న, మిర్యాల లక్ష్మయ్య, తరాల వీరన్న, కృష్ణ, ఆనందం, వీరయ్య, వీరన్న తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

మరిపెడ,జనవరి2,(ప్రభాతవార్త)
ప్రజాపాలన కార్యక్రమంలో అభయహస్తంలో అమలు చేస్తున్న ఆరు గ్యారెంటి సంక్షేమ పథకాలను అర్హులందరు సద్వినియోగం చేసుకోవాలని ఎంపిడివో ధన్‌సింగ్ అన్నారు. మంగళవారం అబ్బాయిపాలెం గ్రామంలో ధరఖాస్తులను స్వీకరించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న ఆరు గ్యారెంటిలు మహాలక్ష్మి, రైతుభరోసా, ఇందిరమ్మ ఇల్లు, గృహజ్యోతి, చేయూత వంటి పథకాలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా స్థిరపడాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా నాయకులు యుగంధర్‌రెడ్డి, సర్పంచ్ జానకమణి ఇద్దయ్య, మండల వ్యవసాయ అధికారి బోడ వీరాసింగ్, ఆర్.ఐ నంద తదితరులు పాల్గొన్నారు.

## సాంకేతిక పరిజ్ఞానంతో భూసమస్యలు మాయం



పెద్దవంగర,జనవరి2,(ప్రభాతవార్త)
సాంకేతిక పరిజ్ఞానంతో టెక్నాలజిని రైతులు ఉపయోగించుకొని భూ సమస్యలను పరిష్కరించుకోవాలని పెద్దవంగర ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు గుల్లపల్లి సదానందం అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని డిజిపిఎస్ మిషన్ సహాయంతో భూమి సరిహద్దులు త్వరగా పరిష్కారం అవుతాయని అన్నారు. పెద్దవంగరకు చెందిన ప్రభుత్వ లైసెన్స్ సర్వేయర్ కందుల బుచ్చన్న ఏర్పాటు చేసిన న్యూఇయర్ క్యాలెండర్ ఆవిష్కరణలో పాల్గొని ఆవిష్కరించారు. భూ కొలతలలో అంచలంచెలుగా ఎదిగి మండలానికి పేరు తీసుకరావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రెస్‌క్లబ్ సభ్యులు బాలాజీ, వేణు, యాకన్న, రామ్మూర్తి, శ్రీశైలం, రాజు, భాస్కర్, రాజశేఖర్, వెంకటేశ్వర్లు, విష్ణుమూర్తి, గోపాల్, సోమన్న పాల్గొన్నారు.

-----




## కాంగ్రెస్‌పార్టీ ఫ్లెక్సీల ధ్వంసం

మరిపెడ,జనవరి2,(ప్రభాతవార్త)



మండలంలోని బుర్హన్‌పురంలో ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి, ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ జాటోతు రామచంద్రు నాయక్‌లతో కూడిన ఫ్లెక్సిలను సోమవారం అర్ధరాత్రి గుర్తుతెలియని వ్యక్తులు ధ్వంసం చేశారు. కాంగ్రెస్ నాయకులు కోట వెంకటరెడ్డి, పెద్దబోయిన ఐలమల్లు పోలీస్ స్టేషన్‌లో వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని పిర్యాదు చేశారు.

# ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి : ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

తొర్రూరు,జనవరి 02,(ప్రభాతవార్త)

ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి చిత్తశుద్ధితో ప్రభుత్వం కృషి చేస్తుందని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి తెలిపారు. మంగళవారం డివిజన్ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎస్టీయూ నూతన సంవత్సర క్యాలెండర్లను కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్చార్జ్ హనుమాండ్ల ఝాన్సీ రెడ్డితో కలిసి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి ఆవిష్కరించారు. ఎస్టీయూ జిల్లా అధ్యక్షుడు కె.సుధాకరాచారి, ప్రధాన కార్యదర్శి యూకూబ్ రెడ్డిలతో కలిసి ఎమ్మెల్యే మాట్లాడారు. ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి ఎస్టీయూ చేసిన పోరాటం వెలకట్టలేనిదన్నారు. గత ప్రభుత్వం ఉపాధ్యాయ సమస్యలను విస్మరించిందని తెలిపారు. వారి పోరాటాల ఫలితంగానే ఉపాధ్యాయ బదిలీలలో పారదర్శకత పెరిగిందన్నారు. పీఆర్సీ, ఐఆర్ విషయాలలో ఉపాధ్యాయులకు మేలు జరిగేలా తన వంతు కృషి చేస్తానని తెలిపారు.



ఉపాధ్యాయుల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించేందుకు కృషి చేస్తానని,పాత పెన్షన్ విధానం కొనసాగింపునకు తన వంతు తోడ్పాటు అందిస్తానని తెలిపారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడటంలో ఉద్యోగులు,ఉపాధ్యాయుల పాత్ర ఎనలేనిదని తెలిపారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడిందని, సామాన్యులకు సుపరిపాలన అందించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్టీయూ జిల్లా అసోసియేట్ అధ్యక్షుడు చంద్రప్రకాష్,ఆర్థిక కార్యదర్శి సిహెచ్ ప్రభాకర్ రావు,ఉపాధ్యక్షులు డి.చంద్రమౌళి, నాయకులు సిహెచ్ రమేష్,పి.వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# సిఎండిగా బలరామ్ నాయక్ నియామకం హర్షనీయం

నెల్లికుదురు, జనవరి 2, (ప్రభాతవార్త)

సింగరేణి సిఎండిగా గిరిజన ముద్దుబిడ్డ బలరామ్‌నాయక్ నియామకం హర్షనీయమని మండల కాంగ్రెస్ వర్కింగ్ అధ్యక్షులు కుమ్మరికుంట్ల మొహేందర్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని విశ్రాంతి భవనంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...మాజీ కేంద్రమంత్రి బలరాంనాయక్ సహకారంతో నేడు సిఎండిగా నియామకం చేయడం పట్ల ముఖ్యమంత్రికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో కిసాన్‌సెల్ మండల అధ్యక్షులు నలుగు పూర్ణచందర్,మండల కార్యదర్శి ఎచ్ మల్లేష్,ఉపాధ్యక్షులు జగ్గీవన్,గ్రామ ఉపాధ్యక్షులు ఆకుల కొమురెల్లి,మండల నాయకులు ఆకుల సర్వయ్య,మామిడాల లోకేష్, రత్నపురం వెంకన్న,గుగులోతు బిక్షం తదితరులు పాల్గొన్నారు.



# మాలమహానాడు సమావేశాన్ని విజయవంతం చేయాలి

తొర్రూరు,జనవరి 02,(ప్రభాతవార్త)



ఈ నెల 6న హైదరాబాద్‌లో తెలంగాణ రాష్ట్ర మాలమహానాడు విస్తృత స్థాయి సమావేశం నిర్వహించడం జరుగుతుందని రాష్ట్ర పోలిట్ బ్యూరో చైర్మన్ అశోద భాస్కర్ అన్నారు.తొర్రూరు డివిజన్ కార్యాలయంలో డివిజన్ అధ్యక్షులు గోడిశాల నవీన్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన అశోద భాస్కర్ మాట్లాడుతూ విస్తృత స్థాయి సమావేశానికి మాలమహానాడు రాష్ట్ర,జిల్లా,మండల నాయకులు హాజరై విజవంతం చేయాలని కోరారు.ఈ సమావేశంలో సంఘం భవిష్యత్తు కార్యాచర ప్రణాళిక రూపొందిస్తామని దళితుల ఐక్యత కోసం మరింత ముందుకు పోతామని తెలపారు.రాష్ట్ర విస్తృత సమావేశం తరువాత జిల్లా మండల కమిటీలు ఏర్పాటు చేస్తామని సంఘాన్ని మరింత బలోపేతం చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి చిట్టిమల్ల మహేష్,జిల్లా ప్రచార కార్యదర్శి చెదల యాకంతం,డివిజన్ నాయకులు ఎనమాల రాకేష్,మండల నాయకులు అనపర్తి నాగేష్,గార అనిల్,ధర్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పథకాలు ప్రజలకు అందేలా కృషి చేయాలి

తొర్రూరు,జనవరి 02,(ప్రభాతవార్త)

ప్రభుత్వ పథకాల ప్రజలకు అందేలా కృషి చేయాలని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి అన్నారు.మంగళవారం డివిజన్ కేంద్రంలోని 14వ వార్డులో ప్రజా పాలన అభయహస్తం గ్యారెంటీల దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమాన్ని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి హనుమాండ్ల ఝాన్సీ రెడ్డితో కలిసి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి స్థానికుల నుంచి దరఖాస్తులు స్వీకరించారు.అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజా పాలన కార్యక్రమం ఆధార్ ఆగా అర్హులైన వారిని ఆయా సంక్షేమ పథకాల లబ్ధికి ఎంపిక చేస్తామని తెలిపారు. ఉద్యోగులు విసుక్కోకుండా దరఖాస్తుదారులతో మర్యాదగా మాట్లాడి మంచి కార్యక్రమం చేపట్టామనే అభిప్రాయం ప్రజల్లో తీసుకురావాలన్నారు.జనవరి 6 వరకు జరిగే ప్రజా పాలన విజయవంతం చేయాలని అన్నారు.కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీలను ప్రతీ కుటుంబానికి అందేలా దరఖాస్తు ఫారాలను ప్రభుత్వమే అందిస్తుందని చెప్పారు.సీఎం



రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలో ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగానే ప్రజాపాలన సాగుతుందని అన్నారు .అధికారులు ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా దరఖాస్తులు తీసుకోవడానికి ప్రజల వద్దకే వస్తారన్నారు.పదేళ్ల గడీల పాలన అంతమై రాష్ట్రంలో ప్రజా పాలన ఆరంభమైందన్నారు. ప్రతీ వార్డు,గ్రామంలో 100 మందికి కౌంటర్ ఏర్పాటు చేశామని,ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకుంటామని తెలిపారు. 6 పథకాలకు అర్హులైన వారే దరఖాస్తు చేసుకోవాలని,అర్హతలు లేని వారు దరఖాస్తు చేసుకొని సమయం వృధా చేసుకోవద్దన్నారు. ఏదైనా పని కోసం అధికారులు డబ్బులు అడిగితే తన దృష్టికి తీసుకురావాలని, లంచాలు తీసుకున్నట్లు తేలితే వారిపై చర్యలు ఉంటాయన్నారు. పెండింగ్‌లో ఉన్న పనులను పూర్తి చేస్తామన్నారు. కాంగ్రెస్ ప్రకటించిన పథకాల్లో రెండు అమలు చేశామని త్వరలో మిగత హామీలను అమలు చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మంగళపల్లి రామచంద్రయ్య, మున్సిపల్ కమిషనర్ సరస్వతి,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సుంచు సంతోష్,పట్టణ అధ్యక్షుడు సోమ రాజశేఖర్,వైస్ ఎంపీపీ శ్యాంసుందర్ రెడ్డి, కౌన్సిలర్లు తూనం రోజా ప్రభుదాస్, భూసాని రాము,నర్సుాటి గజానంద్, దొంగరి రేవతి,గుగులోత్ శంకర్,శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## తొర్రూరు వార్త

# గీత కార్మికుల సంక్షేమానికి కృషి చేస్తాను : ఎమ్మెల్యే

తొర్రూరు,జనవరి 02,(ప్రభాతవార్త)



బడుగుల ఆశాజ్యోతి పరిపాలన దీక్షాదక్షుడు గోల్కొండ కోటను పరిపాలించిన మహా వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న స్ఫూర్తితో పరిపాలనలో ముందుకు సాగుతామని పాలకుర్తి ఎమ్మెల్యే ఝాన్సీ యశస్విని రెడ్డి అన్నారు.తొర్రూరులో సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహం దగ్గర శ్రీ కంఠమహేశ్వర గౌడ సహకార పరపతి సంఘం ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణలో వారు ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గంలోని సబ్బండ వర్గాల ప్రజలు ఆదరించి మమ్ముల్ని భారీ మెజార్టీతో గెలిపించినందుకు ధన్యవాదాలు తెలుపుతూ వారికి ఇచ్చినటువంటి హామీలను ఒక్కొక్కటిగా తప్పకుండా నెరవేరుస్తామని అదేవిధంగా గౌడ గీత కార్మికుల సంక్షేమానికి మరయు గౌడుల యొక్క అభ్యున్నతికి పాటుపడతామని మీరు కోరినట్టుగా కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి కృషి చేస్తానని అన్నారు.ఇక్కడే ప్రజలకు అందుబాటులో ఉంటానని ఏ సమస్య ఉన్నా వేరుగా కలువాలని అన్నారు.ఈ కార్యక్రమంలో కంఠమహేశ్వర సంఘ అధ్యక్షులు నిమ్మల శేఖర్ గౌడ్ గీతా కార్మిక సంఘం అధ్యక్షులు జలగం స్వామి గౌడ్ సొసైటీ గౌరవాధ్యక్షులు చీకటి రమేష్ గౌడ్ పరపతి సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు రావుల యాదగిరి గౌడ్ ప్రధాన కార్యదర్శి బొమ్మగాని ఓం ప్రకాష్ గౌడ్ కోశాధికారి జలగం రామ్మూర్తి గౌడ్,గోపా జిల్లా అధ్యక్షుడు కుర్ర శ్రీనివాస్ గౌడ్,డివిజన్ అధ్యక్షులు తాళ్లపల్లి రమేష్ గౌడ్ గోపా మండల అధ్యక్షులు రాయిపెల్లి యాకయ్య గౌడ్ ఐజెయు జాతీయ కౌన్సిల్ సభ్యులు దూలం శ్రీనివాస్ గౌడ్,సారకొల్ల గౌడ్,బొమ్మగాని నరసయ్య గౌడ్,ఎస్ఎస్పిజిఎ అధ్యక్షులు కోటగిరి కుమార్ గౌడ్,సభ్యులు బొలగాని ఉప్పలయ్య గౌడ్,బొమ్మగాని యాకయ్య గౌడ్,జలగం ఐలయ్య గౌడ్,నిమ్మల రవి గౌడ్,నిమ్మల యాకన్న గౌడ్,జలగం శంకర్ గౌడ్,మోడెం సోమనర్సయ్య గౌడ్,రావుల రాములు గౌడ్,నిమ్మల వెంకన్న,కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు సోమ రాజశేఖర్ మండల అధ్యక్షులు సుంచు సంతోష్,సీనియర్ నాయకులు నిరంజన్ రెడ్డి,పెదగాని సోమయ్య,తదితరులు పాల్గొన్నారు.

# 100రోజుల్లో 6గ్యారెంటీలను అమలు చేస్తుంది : ఎమ్మెల్యే మురళీనాయక్

ఇనుగుర్తి,జనవరి 2, (ప్రభాతవార్త)

కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాప్రభుత్వమని,అధికారంలోకి వచ్చిన 100రోజుల్లో 6గ్యారెంటీలను అమలు చేస్తుందని స్థానిక ఎమ్మెల్యే మురళినాయక్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో నిర్వహించిన ప్రజా పాలన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసి మాట్లాడుతూ....కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన 48గంటల్లోనే 2గ్యారెంటీలను అమలు చేసిందని,మిగితా 4గ్యారెంటీలను 100రోజుల్లోనే పూర్తి చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు.ప్రభుత్వ భూములను ఖబ్జాచేసిన వారిపై చర్యలు తీసుకుంటామన్నారు.తాము ఎల్లవేళల ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజాసమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తామన్నారు.మీ సమస్యలను నా దృష్టికి తీసుకరండి పరిష్కారానికి కృషిచేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ దార్ల రాంమూర్తి,అడిషినల్ కలెక్టర్ డేవిడ్,ఎంపిడిఓ రవీందర్‌రావు,నోడల్ అధికారి సూర్యనారాయణ,తహశీల్దార్ సూర్యనారాయణ,ప్రత్యేక అధికారి రామకృష్ణ,పిఏసిఎస్ చైర్మెన్ దీకొండ వెంకన్న,డైరెక్టర్ మహేందర్,ఉప సర్పంచ్ దేవేందర్,ఎంపిటిసి తమ్మడపల్లి రజిని కుమార్,పింగిళి రజిత శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ ప్రభుత్వ పాపాలే ప్రజలకు శాపాలుగా మారాయి

**మెగా డిఎస్సీ ద్వారా 20వేల ఉద్యోగాల భర్తీకి చర్యలు**

**సిపిఎస్, 317 జిఓ రద్దు చేసి ఉద్యోగులను ఆదుకుంటాం**

**ప్రజాపాలన గ్రామసభలో ఎమ్మెల్యే మురళీనాయక్**

*గూడూరు, జనవరి 2, ప్రభాతవార్త*

గత బిఆర్ఎస్ ప్రభుత్వం తమ అరాచక పాలనతో మూట గట్టుకున్న పాపాలే నేడు ప్రజలకు శాపాలుగా పరిణమించాయని మానుకోట ఎమ్మెల్యే డాక్టర్ మురళీనాయక్ ఘాటైన వ్యాఖ్యలు చేసారు. ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా మంగళవారం గూడూరు మండల కేంద్రంలో నిర్వహించిన గ్రామసభలో పాల్గొని ఆయన మాట్లాడారు. మండలంలో నాల్గవరోజు ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా గూడూరు గ్రామపంచాయతి కార్యాలయంలో అభయహస్తం ధరఖాస్తుల స్వీకరణను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన గ్రామసభలో ఎమ్మెల్యే మాట్లాడుతూ అధికారంలోకి రాకముందు కాంగ్రెస్ పార్టీ ప్రజలకిచ్చిన అన్ని హామీలను నెరవేరుస్తుందన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వ అరాచక పాలనకు విసిగిపోయి కాంగ్రెస్ పాలనను కోరుకున్నారని, గత ప్రభుత్వం రేషన్‌కార్డులు జారీ చేయకుండా చూపిన నిర్లక్ష్యం కారణంగా నేడు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారంటీ పథకాల సత్వర అమలుకు అది అడ్డంకిగా మారిందని, అందుకే ముందుగా తెల్లరేషన్ కార్డులు లేనివారందరికీ నెల రోజుల్లో వాటిని అందజేసి ఆ తర్వాత పథకాల అమలుకు ప్రభుత్వం శ్రీకారం చుడుతుందన్నారు. ఆరోగ్యశ్రీ కింద కార్పోరేట్ ఆసుపత్రులకు చెల్లించాల్సిన బిల్లులు చెల్లించకుండా పెండింగ్ పెట్టడంతో చికిత్సకై వెళ్లిన ప్రజలకు ఆసుపత్రుల్లో బెడ్లు కూడా ఇవ్వలేదన్నారు. ఇప్పుడు ఆరోగ్యశ్రీ విషయంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బంది ఉండబోదని, ఈ పథకం కింద ప్రభుత్వం ఇచ్చే మొత్తాన్ని రూ.10 లక్షలకు పెంచిందన్నారు. నిరుద్యోగులకు రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తామన్న హామీకి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని, త్వరలో మెగా డిఎస్సీ ద్వారా 20 వేల ఉద్యోగాలను భర్తీ చేసే దిశగా చర్యలు తీసుకోవడం జరుగుతున్నదన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వంలో విసిగివేసారిన ఉద్యోగులందరు కాంగ్రెస్‌కు అండగా నిలిచి గెలిపించారని, అందుకు పోస్టల్ బ్యాలట్ల ఫలితాలే నిదర్శనమన్నారు. ఉద్యోగుల 85 శాతం ఓట్లు కాంగ్రెస్‌కే వేసారని, వారిని ఇబ్బందికి గురి చేస్తున్న సిపిఎస్ విధానాన్ని, 317 జిఓను తమ ప్రభుత్వం రద్దు చేసే దిశగా ఆలోచిస్తున్నదన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఉన్నారన్న అక్కసుతోనే వారిని ఏదో విధంగా సాధించేందుకు 317 జిఓను జారీ చేసి ఉద్యోగుల కుటుంబాలను ఇబ్బందులకు గురిచేసారని ఎమ్మెల్యే ఆరోపించారు. తమ ప్రభుత్వం అటు ప్రజలు, ఇటు ఉద్యోగుల సంక్షేమానికి కట్టుబడి ఉందని, రాజకీయాలకతీతంగా అర్హులైన వారందరికీ సంక్షేమ పథకాలు అందించేలా చర్యలు తీసుకుంటుందన్నారు. అనంతరం ప్రజలు అందించిన కొన్ని ధరఖాస్తులను తీసుకొన్న ఎమ్మెల్యే ధరఖాస్తుల స్వీకరణ కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేను గ్రామపంచాయతి పాలకవర్గ సభ్యులు, పంచాయతి కార్యదర్శులు, వైద్యఆరోగ్య సిబ్బంది, అంగన్వాడీ టీచర్లు, ఐకెపి విఓఎలు శాలువాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ గ్రామసభలో సర్పంచ్ నూనావత్ రమేష్‌నాయక్, ఎంపిటిసి సభ్యులు కత్తి స్వామి, నూకల రాధిక, జెడ్పీ కోఆప్షన్ సభ్యుడు ఎండి కాసిం, సిఐఒ రమాదేవి, నియోజకవర్గ ప్రత్యేకాధికారి సూర్యనారాయణ, మండల ప్రత్యేకాధికారి సత్యవతి, తహసిల్దార్ అశోక్‌కుమార్, ఎంపిడిఒ రోజారాణి పాల్గొన్నారు.




# నాల్గవరోజు జోరుగా ధరఖాస్తులు

**గూడూరులో 1400 మంది**

గూడూరు, జనవరి 2, ప్రభాతవార్త

ప్రజాపాలన నాల్గవరోజైన మంగళవారం మండలంలోని ఆరు గ్రామాల్లో నిర్వహించిన గ్రామసభల్లో ధరఖాస్తుల వెల్లువ కొనసాగింది. గూడూరు మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన గ్రామసభలో ప్రజలు భారీగా ఆరు గ్యారంటీ పథకాల కొరకు ధరఖాస్తులు చేసుకున్నారు. ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా మంగళవారం మండలంలోని గూడూరు, మట్రిమిట్ట, అయోధ్యాపురం, మదనాపురం, రాజనపల్లి, మచ్చర్ల గ్రామాలలో గ్రామసభలు నిర్వహించగా 2996 ధరఖాస్తులు అందినట్లు ఎంపిడిఒ రోజారాణి తెలిపారు. ఇందులో 594 సాధారణ ధరఖాస్తులు ఉండగా మిగిలినవి ఆరు పథకాల లబ్ది కొరకు సమర్పించినవని తెలిపారు. కాగా మండలంలో నాలుగు రోజుల పాటు 24 గ్రామాల్లో నిర్వహించిన గ్రామసభల ద్వారా 6670 ఆరు పథకాలకు, 1728 ఇతర సమస్యల పరిష్కారం కొరకు ధరఖాస్తులు అందాయని ఎంపిడిఒ తెలిపారు. నాల్గవరోజు ఒక్క గూడూరులోనే 1400 ధరఖాస్తులు అందినట్లు తెలిపారు. గ్రామసభ నిర్వహణకు గ్రామపంచాయతి కార్యాలయ ప్రాంగణంలో భారీ ఏర్పాట్లు చేయడంతో పాటు ధరఖాస్తుల స్వీకరణకు 18 కౌంటర్లు ఏర్పాటు చేసి ప్రజలకు ఇబ్బందులు కలగకుండా అధికారులు తగిన ఏర్పాట్లు చేసారు. గ్రామసభల్లో తహసిల్దార్ అశోక్‌కుమార్, ఎంపిడిఒ రోజారాణి, ఎఓ రాకేష్, ఎంపిఓ చంద్రమోహన్, డిటి కోమల, ఎఎస్ఒ సుమలత, విద్యుత్ ఏఇలు ప్రణీత్, అమ్ములు, ఐటిడిఎ ఏఇ సుమన్, ఎపిఎం రవీందర్ తదితరులు ధరఖాస్తుల స్వీకరణను పర్యవేక్షించారు. చంద్రమోహన్, విద్యుత్ ఏఇలు ప్రణీత్, ధరఖాస్తుల స్వీకరణను పర్యవేక్షించారు.

# అన్ని పంటలు రోడ్ల మీదకే

*గూడూరు, జనవరి 2, ప్రభాతవార్త*

ఈ మధ్యన జాతీయ రహదారులతో సహా అన్ని బిటి రోడ్లు రైతులకు ప్లాట్‌ఫాంలుగా మారిపోయాయి. ఏ పంట పండించినా వాటిని ఆర బెట్టడానికి రైతులు రోడ్లనే ఆశ్రయిస్తున్నారు. మొన్నటి వరకు రోడ్లన్నీ ధాన్యంతో నింపిన రైతులు ఇప్పుడు మిర్చి ఆరబోస్తున్నారు. ఆరబెట్టడుతో పాటు ఒక అడుగు ముందుకేసి ఏకంగా రోడ్లపైనే కాంటాలు పెట్టడం, యంత్రాలతో నూర్పిడి చేయడం కూడా చేస్తున్నారు. మక్కల సీజన్‌లో కంకులనే నేరుగా రోడ్లమీదికి చేరుస్తున్న రైతులు వాటిని అక్కడే యంత్రాలతో గింజలు తీసి వాటిని అక్కడే ఆరబెట్టి అక్కడే కాంటాలు వేయడం అలవాటైపోయింది. ఇక ధాన్యం పరిస్థితి కూడా అంతే అయింది. వరి కోతలు కాగానే నూర్పిడి చేసిన ధాన్యాన్ని తెచ్చి రోడ్లమీద ఆరబెడుతున్న రైతులు కొంతమంది వాటిని మార్కెట్‌కు, కొనుగోలు కేంద్రాలకు తరలిస్తుండగా



మరికొంతమంది రైతుల ధాన్యాన్ని వ్యాపారులు ఆ రోడ్లపైనే కాంటాలు పెట్టి గోదాములకు తరలిస్తున్నారు. ఇప్పుడు మిర్చి పంట చేతికి వస్తుండడంతో రోడ్లపై ఆరబెడుతున్న రైతులు అక్కడే బస్తాలు నింపుతున్నారు. తమ ఉత్పత్తులను కాపాడుకోవడానికి, అమ్ముకోవడానికి రైతులు పడుతున్న ఈ ఇబ్బందులు సానుభూతిగా పరిశీలించాల్సినవే అయినప్పటికీ ఈ వ్యవహారం వాహనదారులకు ప్రాణాలతో చెలగాటంగా మారుతున్నది. రోడ్లపై ఆరబెడుతున్న పంటల కారణంగా కొందరు ప్రమాదాలకు గురై తీవ్రంగా గాయపడుతుండగా కొందరు ఏకంగా ప్రాణాలే కోల్పోతున్నారు. తాజాగా బ్రాహ్మణపల్లి వద్ద జరిగిన సంఘటనే దీనికి ఉదాహరణగా చెప్పవచ్చు. రోడ్లపై ప్రయాణించే వాహనదారులకు ఇబ్బందులు కలగకుండా రైతులు కూడా కనీస జాగ్రత్తలు పాటించాల్సిన అవసరం ఉంది. పంటలు ఆరబెడుతున్న రైతులు వాటిపై కప్పే టార్పాలిన్లు గాలికి లేవకుండా ఉపయోగిస్తున్న రాళ్లు, ఆరబెట్టిన పంటలకు గుర్తుగా వాటి చుట్టు పెడుతున్న రాళ్ల కారణంగా ప్రమాదాలు చోటు చేసుకుంటున్నట్లు వాహనదారులు చెపుతున్నారు. అదేవిధంగా రహదారులపై ధాన్యం, మక్కలు ఆరబెడుతున్నపుడు, కాంటాలు వేస్తున్నపుడు రోడ్డును ఒక వక్క పూర్తిగా ఆక్రమిస్తుండడం వల్ల రోడ్లు ఇరుకుగా మారి వాహనాల రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్న పరిస్థితి ఉంటున్నది. రోడ్డు ప్రమాదాలను దృష్టిలో ఉంచుకొని రైతులు తగు జాగ్రత్తలు పాటించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.




## గ్రామసభలతో తరగతుల నిర్వహణకు అంతరాయం

*గూడూరు, జనవరి 2, ప్రభాతవార్త*



ప్రజాపాలన గ్రామసభలను కొన్ని గ్రామాల్లో పాఠశాలల ప్రాంగణాల్లో ఏర్పాటు చేస్తుండడంతో తరగతుల నిర్వహణకు అంతరాయం ఏర్పడుతోంది. మండలంలో మొత్తం 39 గ్రామపంచాయతీలు ఉండగా గత నెల 28 నుండి ఈనెల 5వరకు ప్రజాపాలన గ్రామసభలు నిర్వహిస్తున్నారు. ఇందులో కొన్ని గ్రామాల్లో రైతు వేదికల భవనాలు, గ్రామపంచాయతి కార్యాలయాల ప్రాంగణాల్లో నిర్వహిస్తుండగా కొన్ని గ్రామాల్లో పాఠశాల ప్రాంగణాలను ఎంచుకుంటున్నారు. దీని వల్ల పని దినాల్లో పాఠశాలల్లో తరగతుల నిర్వహణకు అంతరాయం ఏర్పడుతున్నట్లు తెలుస్తున్నది. కాగా మంగళవారం మట్రిమిట్ట గ్రామంలో నిర్వహించాల్సిన గ్రామసభను అధికారులు రూపొందించిన షెడ్యూల్ ప్రకారం గ్రామపంచాయతి కార్యాలయం వద్ద నిర్వహించాల్సి ఉండగా దానికి బదులుగా పాఠశాల ప్రాంగణంలో నిర్వహించారు. జనం రద్దీ కారణంగా ఆరోజు పాఠశాలలో తరగతుల నిర్వహణకు అంతరాయమేర్పడింది. కాగా పాఠశాల ప్రాంగణంలో ప్రజాపాలన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తమకు ముందస్తు సమాచారం లేదని పాఠశాల హెచ్‌ఎంతో పాటు ఉపాధ్యాయులు తెలిపారు. ఇదిలా ఉండగా ప్రజాపాలన గ్రామసభలు పనిదినాల రోజు పాఠశాల ప్రాంగణాల్లో నిర్వహించేందుకు తమకెలాంటి మార్గదర్శకాలు లేవని జిల్లా అకడమిక్ మానిటరింగ్ అధికారి ఆజాద్ చంద్రశేఖర్ తెలిపారు. ఇప్పటికైనా అధికారులు తరగతుల నిర్వహణను దృష్టిలో ఉంచుకొని ప్రజాపాలన గ్రామసభల నిర్వహణకు పాఠశాల ప్రాంగణాలను మినహాయించాలని ప్రజలు కోరుతున్నారు.

## ఆలయాల్లో ఎమ్మెల్యే పూజలు

*గూడూరు, జనవరి 2, ప్రభాతవార్త*

మానుకోట ఎమ్మెల్యే డాక్టర్ మురళీనాయక్ గూడూరులోని శివాలయం, లక్ష్మీనారాయణస్వామి దేవాలయాలను సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎమ్మెల్యేగా బాధ్యతలు చేపట్టిన తర్వాత తొలిసారి మంగళవారం మండల కేంద్రానికి విచ్చేసిన ఎమ్మెల్యే ముందుగా శివాలయానికి వెళ్లి శివపార్వతులను దర్శించుకొని శివలింగానికి పూజలు, అభిషేకాలు నిర్వహించారు. ఎమ్మెల్యేకు తొలుత స్థానిక పార్టీ నాయకులు ఘనస్వాగతం పలకగా ఆలయంలోకి అర్చకులు పూర్ణ కుంభ స్వాగతంతో ఆహ్వానించారు. పూజల అనంతరం ధ్వజస్తంభం వద్ద నూటొక్క టెంకాయలు కొట్టారు. ఆ తర్వాత సమీపంలోని లక్ష్మీనారాయణస్వామి ఆలయానికి కూడా వెళ్లిన ఎమ్మెల్యే స్వామి వారిని దర్శించుకున్నారు. కొబ్బరికాయలు కొట్టి మొక్కుకున్నారు. ఈ సందర్భంగా శివాలయ ప్రాంగణంలో పలువురు ఎమ్మెల్యేను శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు చిట్టె వెంకటేశ్వర్లు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కత్తి స్వామి, మండల వర్కింగ్ ప్రసిడెంట్ బీరం శ్రీపాల్‌రెడ్డి, వాంకుడోతు కొమ్మాలు, శివరాత్రి సంపత్, ప్రదీప్‌రెడ్డి, రమణారెడ్డి, చంటి స్వామి, శివకృష్ణ, వీరస్వామి, నరేష్‌రెడ్డి, శంకర్ ఆలయ కమిటీ ప్రతినిధులు ఏపూరు రవీందర్‌రెడ్డి, గాదె సాగర్ తదితరులు పాల్గొన్నారు.



# జిల్లా అభివృద్ధికి అధికారులు సమిష్టిగా కృషి చేయాలి

మొదటి పేజీ తరువాయి :

డిఆర్డీవో శ్రీనివాస్ కుమార్, పరకాల ఆర్డీవో శ్రీనివాస్, హనుమకొండ తహసీల్దార్ విజయ్ కుమార్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా.సాంబశివరావు, రవాణా శాఖ డిప్యూటీ కమీషనర్ పురుషోత్తం, ఎంవిఐ కంచి వేణు, ట్రెజరీ డీడీ రాజు, మెప్మా పీడీ భద్రునాయక్, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ మాధవీలత, బీసీ సంక్షేమ శాఖ అధికారి రాంరెడ్డి, పరిశ్రమల శాఖ జిల్లా మేనేజర్ హరిప్రసాద్, సీపీవో సత్యనారాయణరెడ్డి, డిసివో నాగేశ్వర్‌రావు తదితరులు పాల్గొన్నారు.



# ప్రజాపాలనను అర్హులైన వారంతా సద్వినియోగం చేసుకోవాలి

## వరంగల్ జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య
## నగరంలోని 24, 25 డివిజన్ కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్

ప్రభాతవార్త ప్రతినిధి, వరంగల్



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ప్రజాపాలన కార్యక్రమాన్ని అర్హులైన వారందరూ సద్వినియోగం చేసుకోవాలని వరంగల్ జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య పేర్కొన్నారు. మంగళవారం వరంగల్ నగరంలోని 24వ డివిజన్ ఎల్లంబజార్ కమ్యూనిటీ హాల్‌లో 25వ డివిజన్ చార్‌బౌలి వాటర్ ట్యాంక్ అభయ హస్తం స్వీకరణ కేంద్రాలను కలెక్టర్ సందర్శించి దరఖాస్తు ఫారాల స్వీకరణ తీరును పరిశీలించి సమర్థవంతంగా నిర్వహించుటకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా 44 బృందాల ద్వారా అభయ హస్తం 6 గ్యారంటీల దరఖాస్తులను గత డిసెంబర్ 28 నుంచి ఈ నెల 6వ తేదీ వరకు ఉదయం 8 నుంచి 12 గటల వరకు, మధ్యాహ్నం 2 నుంచి 6 గంటల వరకు స్వీకరిస్తున్నామని తెలిపారు. ఇప్పటి వరకు లక్షకు పైగా దరఖాస్తులు స్వీకరించడం జరిగిందన్నారు. జిల్లా వ్యాప్తంగా సూచించిన వివిధ ప్రాంతాల్లో కౌంటర్‌లను ఏర్పాటు చేసి దరఖాస్తులను స్వీకరించడం జరుగుతున్నదని, ఒక కుటుంబానికి సంబంధించి కామన్ దరఖాస్తు అందజేయాలని, దరఖాస్తు అందజేసే క్రమంలో యాజమాని ఆధార్ కార్డు, రేషన్ కార్డు నకలు పత్రాలు జత చేయాలని, రేషన్ కార్డు లేని వారు ఆధార్ జిరాక్స్ పత్రం ద్వారా కూడా దరఖాస్తు చేసుకోవచ్చునని, ప్రభుత్వం అందజేసిన దరఖాస్తు ద్వారా కాకుండా జిరాక్స్ తీసుకున్న దరఖాస్తుతో కూడా అప్లయ్ చేసుకోవచ్చుని, దరఖాస్తు స్వీకరణ కేంద్రాల్లో మహిళలు, పిడబ్ల్యుడి వృద్ధులకు ప్రత్యేక కౌంటర్‌లతో పాటు సాధారణ దరఖాస్తు స్వీకరణ కేంద్రాలు ఏర్పాటు చేశామని తెలిపారు. సందేహాలను నివృత్తి, దరఖాస్తులు పూరించుటకు సహకార నిమిత్తం హెల్ప్ డెస్క్‌లను కూడా ఏర్పాటు చేశామన్నారు. సంక్షేమ పథకాల ద్వారా అర్హులైన వారందరికీ లబ్ది చేకూర్చేందుకు వీలుగా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజాపాలన సభలలో ప్రజలు అందించే అన్ని రకాల దరఖాస్తులు స్వీకరించాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు తేజస్విని రామ, బస్వరాజు శిరీష, ఆర్డీఓ వాసు చంద్ర, డిప్యూటీ కమిషనర్ కృష్ణ రెడ్డి, నోడల్ అధికారులు నర్సింహారామూర్తి, బషీర్, సుమ్మ, వార్డు అధికారులు, హాబీబ్ సంబంధిత అధికారులు, నాయకలు మడిపెల్లి కృష్ణ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.



# అదుపుతప్పి కారు బోల్తా.. ఇద్దరుమృతి

మొదటి పేజీ తరువాయి :



మిల్లి ప్రాంతానికి విహారయాత్రకు టిఎస్ 03ఈటి0699 నెంబరు గల కారులో సోమవారం సాయంత్రం బయలు దేరారు. వారు మహబూ బాబాద్ జిల్లా ఏటిగడ్డతండా సమీపం లోకి రాగానే కారు అదుపుతప్పి పక్కనే ఉన్న చెట్టును ఢీకొట్టడంతో కారు ఫల్టీ కొట్టింది. దీంతో కారులో ప్రయా ణిస్తున్న ఐదుగురిలో రవితేజ, వెంగళదాసు సాయి రాంలు అక్కడికక్కడే మృతి చెందారు. మిగిలిన ముగ్గురు తీవ్ర గాయాల పాలై య్యారు. విషయం తెలుసు కున్న టౌన్ పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని హుటా హుటిన వారిని జిల్లా జనరల్ ఆసుపత్రికి తరలించారు. మృతిచెందిన వారిని ఆసుపత్రి మార్చురిలో ఉంచగా గాయాల పాలైన వారికి చికిత్స అంది స్తున్నారు. మృతుని బంధువులు జి.పూర్ణచందర్ ఇచ్చిన పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు టౌన్ సిఐ సతీష్ తెలిపారు.





# ప్రభుత్వ నిర్దేశ లక్ష్యాలను రైస్‌మిల్లర్లు చేరుకోవాలి

ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ:



కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్దేశించిన గడువులోగా రైస్ మిల్లర్లు బియ్యానికి సంబం ధించిన లక్ష్యాన్ని పూర్తి చేయా లని హనుమ కొండ జిల్లా అదనపు కలెక్టర్ మహేందర్‌జీ అన్నారు. మంగళ వారం హనుమ కొండ కలెక్టరే ట్‌లోని సమావేశపు హాలులో జిల్లా నుంచి ఫుడ్ కార్పొరేషన్ ఆఫ‌న ఇండియా వారికి అందే యాల్సి న బియ్యంపై పౌర సరఫరా శాఖ అధికారులు, జిల్లాలోని రైస్‌మిల్లర్లతో సమీక్ష సమా వేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ మహేందర్‌జీ పాల్గొని మాట్లాడుతూ ఖరీఫ్‌లో వచ్చిన ధాన్యం నుండి రావాల్సిన బియ్యం పలు మిల్లులు నుంచి ఇంకా పెండింగ్‌లో ఉందని అన్నారు. పెండింగ్‌లో ఉన్న రైస్ మిల్లులు యాజమాన్యం గడువులోగా ఇచ్చిన లక్ష్యాన్ని పూర్తి చేయా లని ఈ నెల 31వ తేదిలోగా ప్రభుత్వం ఇచ్చిన లక్ష్యాన్ని పూర్తి చేయాల న్నారు. ఈ కార్యక్రమంలో డీఎస్‌వో వసంత లక్ష్మి, డీఎం మహేందర్, సివిల్ సప్లై డ్యూటీలు, రైస్‌మిల్లర్లు పాల్గొన్నారు.

# సింగరేణి ఇంచార్జీ సీఎండీగా బలరాం

భూపాలపల్లి, జనవరి02, ప్రభాతవార్త



సింగరేణి సంస్థ ఇంచార్జీ సీఎండీగా ఎన్ బలరాంను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నియమించింది. సింగరేణి సంస్థ ఛైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్‌గా కొనసాగిన నడిమెట్ల శ్రీధర్ పదవికాలం ముగియటంతో ఆయనను జీఏడీ డిపార్ట్‌మెంట్‌లో రిపోర్టు చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి ఆదేశాలు జారీ చేశారు. 2015 జనవరి 1 నుండి సింగరేణి సీఎండీగా సుదీర్ఘకాలంగా శ్రీధర్ కొన సాగారు. బిఆర్ఎస్ అధికారంలో కొనసాగిన సమయంలో ఎన్ శ్రీధర్‌పై అనేక అవినీతి ఆరోపణలు వచ్చాయి. ఆయనను ఆ పదవి నుండి తొలగించాలని పలు సంఘాలు, రాజకీయ పార్టీలు సైతం డిమాండ్ చేశాయి. కాని అప్పటి బిఆర్ఎస్ ప్రభుత్వం విధుల నుండి తొలగించకుండా కొనసాగించింది. ఆయన పదవి కాలం ముగిసినందున ఆయన స్థానంలో డైరెక్టర్‌గా కొనసాగుతున్న ఎన్ బలరాంకు అదనపు బాధ్యతలు అప్పగించారు. కాగా మంగళవారం ఆయన పదవి బాధ్యతలు చేపట్టారు.

# జిల్లా ప్రిన్సిపల్‌జడ్జికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన కలెక్టర్ శశాంక

మహబూబాబాద్ నెట్టూరుసెంటర్,జనవరి2,ప్రభాతవార్త



మహబూ బాబాద్ జిల్లా ప్రిన్సి పల్ జడ్జి చంద్రశేఖం ప్రసాద్‌ను నూతన సంవత్సరం సంద ర్భంగా జిల్లా కలెక్టర్ శశాంక మంగళవారం కలసి మొక్కను అందజేసి నూతన సంవ త్సర శుభాకాంక్షలు తెలి పారు.

# కలెక్టరేట్‌లో కంట్రోల్ రూం ఏర్పాటు

మహబూబాబాద్,జనవరి2,ప్రభాతవార్త



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ప్రజా పాలనకు సంబందించిన కంట్రోల్ రూంను జిల్లా కలెక్టరేట్‌లో మంగళవారం ఏర్పాటు చేసినట్లు జిల్లా కలెక్టర్ శశాంక తెలిపారు. అభయ హస్తం గ్యారెంటీ పథకాల కొరకు ప్రజలు కలెక్టరేట్‌లోని కంట్రోల్‌రూంను నెంబర్ 7995074803ని సంప్రదించాలన్నారు. ఉదయం 9గంటల నుండి సాయంత్రం 5గంటల వరకు కంట్రోల్‌రూం అందుబాటులో ఉంటుందని ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు.

# ప్రజలు ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించాలి

మొదటి పేజీ తరువాయి :

నూతన సంవత్సరంలో ప్రజలు ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించాలని ములుగు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. జిల్లా కలెక్టర్ చాంబర్‌లో ఆంగ్ల సంవత్సరాది నూతన సంవత్సరం 2024 పురస్కరించుకొని మంగళవారం జిల్లా అధికారులు, ఉద్యోగ సంఘాలు, జిల్లా పాలనాధికారికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ములుగు జిల్లాలో ప్లాస్టిక్ వినియోగం నిషేధించడంతో పాటు సింగిల్ యూస్ ప్లాస్టిక్ వాడకాన్ని ఇండ్లలో, కార్యాలయాల్లో, మార్కెట్ లో తగ్గించాలని అన్నారు. జిల్లా స్థాయి అధికారులు ఎవరు కూడా ప్లాస్టిక్‌ను వాడవద్దని, ప్లాస్టిక్‌కు దూరంగా ఉండేలా ప్రతి ఒక్కరు ప్రతిన బూనాలని ఆమె కోరారు. ఫిబ్రవరి మాసంలో జరిగే మేడారం జాతరలో భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలుగకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. కాగా ఈ సమావేశంలో ఐటిడిఏ పీఓ అంకిత్, అదనపు కలెక్టర్ లు పి. శ్రీజ, డి. వేణు గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

